RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 27.10.2024 | సంపుటి : 11 సంచిక : 106 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ — Simultaneously Published from Hyderabad & Karimnagar — ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






## మెట్రో విస్తరణకు కేబినెట్ పచ్చజెండా

హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది ముఖ్యంగా మెట్రోవిస్తరణకు పచ్చజెండా ఊపింది. మూసీ పునరుజ్జీవ చర్యలు, హైడ్రా, 317 జీవో, ఉద్యోగుల డీఏలు, ధాన్యం కొనుగోళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ తదితర అంశాలపై కేబినెట్ భేటీలో చర్చించారు. అలాగే పలు ముఖ్య అంశాల పై కూడా మంత్రివర్గం చర్చించి నిర్ణయాలు తీసుకుంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలు ఇస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ దగ్గర 7వేల పై చిలుకు కోట్ల అప్పు కోసం కేబినెట్ అనుమతిపై చర్చించారు. కేంద్ర సంస్థల దగ్గర రూ.30వేల కోట్లు రుణాలు తీసుకోవడం కోసం..రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రోడ్లు తనఖా పెట్టడంపై,ఉస్మానియా నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూ బదలాయింపుపైచర్చింరారు.ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్ చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. ములుగులో సమ్మక్క సారలమ్మ గిరిజన వర్సిటీకి 211 ఎకరాలు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

- రెవెన్యూ డివిజన్‌గా ఏటూరునాగారం
- ఉద్యోగుల 2 డీఏలకు ఆమోదం
- రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలు
- రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ దగ్గర రూ.7వేల కోట్ల అప్పు కోసం అనుమతిపై చర్చ
- సమ్మక్క సారలమ్మ గిరిజనవర్సిటీకి 211 ఎకరాలు
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు
- వివిధ అంశాలపై చర్చించిన మంత్రివర్గం



నిర్మాణానికి ముందుకు వచ్చిన మెగా కంపెనీ

రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థ

### స్కిల్స్ యూనివర్సిటీ ప్రక్రియలో

## మరో ముందడుగు

హైదరాబాద్(జనంసాక్షి): యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం మరో ముందడుగు పడింది. స్కిల్స్ యూనివర్సిటీ భవన నిర్మాణానికి ప్రముఖ నిర్మాణ సమెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ముందుకొచ్చింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ నిధుల నుంచి రూ.200 కోట్లను మేఘా కంపెనీ కేటాయించింది. యూనివర్సిటీ క్యాంపస్‌లో అవసరమైన భవనాలన్నింటినీ నిర్మించే బాధ్యతలను మేఘా కంపెనీ స్వీకరించింది. నిర్మాణంలో ప్రపంచ స్థాయిలో అధునాతన నమూనాలతో అన్ని మౌలిక వసతులతో స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణం చేపట్టేందుకు మేఘా కంపెనీ ముందుకొచ్చింది. ఈ విషయమై శనివారం సచివాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మేఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి కంపెనీ ప్రతినిధుల బృందం చర్చలు జరిపారు. సీఎంతో పాటు చర్చల్లో డిప్యూటీ డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు,

మిగతా 2లో..

### కాళేశ్వరం దోషులను

## వదిలేదిలేదు

కమీషన్ల కోసమే ప్రాజెక్టు నిర్మాణం • అన్నికేసులపైనా విచారణ సాగుతున్నాయి

కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుంది • కేబినెట్ విస్తరణ సీఎం,అధిష్ఠానం చూసుకుంటుంది

త్వరలోనే పార్టీ పునర్వ్యవస్థీకరణ చేపడతాం • ఢిల్లీ పర్యటనలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్



న్యూఢిల్లీ(జనంసాక్షి):కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ,

మిగతా 2లో..

### తెల్ల బంగారం

## తెల్లబోతోంది

- కొర్రీలతో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపేసింది
- దళారుల చేతిలో పత్తి రైతులు చిత్తవుతున్నారు
- బోనస్ పక్కనబెడితే.. మద్దతుకు దిక్కులేదు: కేటీఆర్



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో తెల్లబంగారం తెల్లబోతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పత్తి కొనుగోళ్ల తీరుపై ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బోనస్ దేవుడెరుగు.. మద్దతు ధరకే దిక్కు లేదని ఎద్దేవా చేశారు. దళారుల చేతిలో పత్తి రైతులు చిత్తవుతున్నారని పేర్కొన్నారు. కొర్రీలతో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపేసిందని చెప్పారు. రైతు ఆగమవుతుంటే ప్రభుత్వం పత్తా లేదన్నారు. పత్తి కొనుగోళ్ల అంశంలో ప్రభుత్వ చొరవ లేదని, రైతుడిక్లరేషన్‌బోగస్.అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

## కదంతొక్కిన ఖాకీలు

ఒకే పద్ధతిలో డ్యూటీలు, స్వేచ్ఛ ఉండాలని డిమాండ్

వెట్టి చాకిరీ నుంచి విముక్తి కలించాలని కానిస్టేబుళ్ల నిరసన

మరో దారిలేక పోరుతప్పదన్న పోలీసులు

- వరంగల్, నల్లగొండ జిల్లాల్లో ఆందోళన
- ఇబ్రహీంపట్నం, మంచిర్యాలలో కుటుంబాల ధర్నా



వరంగల్ బ్యూరో (జనంసాక్షి): ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు నిరసనలకు దిగారు. నిన్నామొన్నటిదాకా వారి కుటుంబ సభ్యులు మాత్రమే నిరసనలు చేపట్టగా.. శనివారం రోజున యూనిఫాం వేసుకుని పోలీసులే రోడ్డెక్కారు. తాము వెట్టి చాకిరీ చేయలేమని, ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ అమలు చేయాలంటూ వరంగల్ నగరంలోని మామునూర్ నాల్గవ డీజిఎస్పి బెటాలియన్ పోలీసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బెటాలియన్ ఆవరణలో గేటు వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. బెటాలియన్ లో మొత్తం 1200 మంది పోలీసులు ఉండగా 220 మంది ఆర్ఎస్ఐ, హెచ్‌సి, పిసిలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అమలవుతున్న తీరుగా తెలంగాణలో కూడా ఒకే పద్ధతిలో డ్యూటీలు, స్వేచ్ఛ ఉండాలని అన్నారు. తాము నెలల తరబడి డ్యూటీ

మిగతా 2లో..



### ఇది క్రమశిక్షణా

## ఉల్లంఘనే

కఠిన చర్యలు తప్పవు :డిజిపి జితేందర్

తెలంగాణ పోలీస్ బెటాలియన్లలో పనిచేసే కానిస్టేబుల్స్ చేస్తున్న ఆందోళనల పైన పోలీస్ శాఖ గుర్రుగా ఉంది. విధులను బహిష్కరించటం, రోడ్ల పైకి వచ్చి ఖాకీలే ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనగా పోలీస్ శాఖ భావిస్తోంది. ఈ పరిణామాన్ని ఏమాత్రం లైట్ తీసుకోకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు

మిగతా 2లో..

### బీజేపీ నన్ను జైల్లోనే

## చంపేందుకు కుట్రపన్నింది

కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ(జనంసాక్షి):ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఈరోజు ఢిల్లీలోని జహంగీర్‌పురిలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నిన్న నేను ఢిల్లీలోని వికాస్‌పురికి వెళ్లానని, అక్కడ బీజేపీ..గూండాలను పంపి నన్ను చంపేందుకు ప్రయత్నించింది. నాపై దాడి చేశారు. మీకు ధైర్యం ఉంటే ఎన్నికల్లో పోటీ చేయండి. నన్ను జైలుకు పంపి నా పని అక్కడే ఖతం చేయాలని చూశారు. గత 75 ఏళ్లలో ఏ పార్టీ, ఏ నాయకుడు చేయని పనిని నేను గత పదేళ్లలో నేను చేశాను. నిజాయితీతో పని చేస్తున్నాను. 2014లో 7-8 గంటలపాటు కరెంటు కోతలు ఉండేవి. కానీ ఇప్పుడు కరెంటు కోత లేదు.

మిగతా 10లో..



### ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం

## ప్రత్యేక యాప్

దీని ద్వారా అర్హులను ఎంపిక చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని.. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివా లయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను మంత్రి సూచించారు. ఆయన సూచనల మేరకు మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తాం. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో

మిగతా 2లో..



## టెహ్రాన్‌లో టెన్షన్..టెన్షన్..

సైనిక స్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడిన ఐడీఎఫ్ దళాలు

దాడుల్లో ఇద్దరు సైనికులు మృతి • పరిమితస్థాయిలోనే నష్టం: ఇరాన్

టెహ్రాన్(జనంసాక్షి):పశ్చిమాసియాలోమరోసారి యుద్ధమేఘాలు అలుముకున్నాయి. తమ దేశంపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్‌పై విరుచుకుపడింది.ఇరాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు చేసింది. ఈ ఘటనలో ఇరాన్‌కు చెందిన ఇద్దరు సైనికులు మృతి చెందినట్లు ఆ దేశ అధికారిక మీడియా తాజాగా వెల్లడించింది. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. టెహ్రాన్‌లోని దాదాపు 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. దాదాపు 100 యుద్ధ విమానాలను ప్రయోగించి బాంబులు జారవిడిచింది. ఇరాన్‌కు చెందిన డ్రోన్ ఫ్యాక్టరీలు, బాలిస్టిక్ క్షిపణి తయారీ, ప్రయోగ కేంద్రాలపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో దక్షిణ టెహ్రాన్‌లోని ఓ డ్రోన్

మిగతా 2లో..

### దాడులను ఖండించిన

## సౌదీ అరేబియా

రియాద్(జనంసాక్షి):పతీకార దాడులను సౌదీ అరేబియా ఖండించింది. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు మరింత తీవ్రతరం కావడంపై ఆందోళన వ్యక్తంచేసింది. ఈమేరకు ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 'ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయడాన్ని సౌదీ అరేబియా ఖండిస్తుంది. మధ్యప్రాచ్యంలో భద్రత, దేశాలు, ప్రజల స్థిరత్వాన్ని బెదిరిస్తూ ఆ ప్రాంతాల్లో ఘర్షణలు తీవ్రతరం కావడాన్ని ఆమోదించం' అని సౌదీ అరేబియా విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది.ఇరాన్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ చేసిన ప్రతీకార దాడులపై బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్ స్పందించారు. 'ఇరాన్ దురాక్రమణకు వ్యతిరేకంగా తనను తాను రక్షించుకొనే హక్కు ఇజ్రాయెల్‌కు ఉంది. ప్రాంతీయ తీవ్రతను నివారించాలి, అన్ని వర్గాలు సంయమనం పాటించాలి. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులపై ఇరాన్ స్పందించకూడదు' అని స్టార్మర్ పేర్కొన్నారు. అక్టోబరు 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది.

మిగతా 2లో..

### తనిఖీలు లేకుండానే మేడిగడ్డకి

## సబ్‌స్టాన్షియల్ పత్రం



కమిషన్ ముందు సిఈ సుధాకర్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం కమిషన్ ముందు చీఫ్ ఇంజినీర్ (సీఈ) సుధాకర్‌రెడ్డి శనివారం విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల టెండర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఆయన్ను విచారించింది. డీపీఆర్ తయారీ పనులను నామినేషన్ పద్ధతిన వ్యాపోస్‌కు అప్పగించినట్లు సుధాకర్‌రెడ్డి కమిషన్‌కు తెలిపారు. తనిఖీలు లేకుండానే మేడిగడ్డ బ్యారేజీకి సబ్‌స్టాన్షియల్ పత్రం ఇచ్చినట్లు అంగీకరించారు. డీపీఆర్ ప్రకారం కాఫర్ డ్యామ్‌కు డబ్బులు ఇచ్చినట్లు సుధాకర్‌రెడ్డి తెలిపారు.మేడిగడ్డ బ్యారేజీ

మిగతా 2లో..

## క్రిప్టోలతో ముప్పే..

ఆర్థిక స్థిరత్వంపై పెనుప్రభావం

ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

న్యూఢిల్లీ(జనంసాక్షి):క్రిప్టో కరెన్సీపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తంచేశారు. క్రిప్టోలతో ఆర్థిక స్థిరత్వానికి పెనుముప్పు ఉందన్నారు. 'పీటర్సన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇంటర్నేషనల్ ఎకనామిక్స్' థింక్ ట్యాంక్‌కు హాజరైన ఆయన క్రిప్టోల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు.క్రిప్టోలతో ద్రవ్య లభ్యత, ఆర్థిక స్థిరత్వానికి భారీ ప్రమాదం పొంచిఉందని దాస్ అన్నారు. దీనికారణంగా ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సరఫరాపై కేంద్ర బ్యాంక్ నియంత్రణ కోల్పోయే అవకాశం ఉందన్నారు. క్రిప్టోలు ఆర్థిక

మిగతా 2లో..

### అమయ్ కుమార్‌పై

## ఫిర్యాదుల వెల్లువ

2లో

ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్న బాధితులు




## పోరాటాలు నాకు కొత్తకాదు

ప్రియాంకగాంధీ వాద్రా



న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి అరంగేట్రం చేసిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ వయనాడ్ ఉప ఎన్నిక పోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే ఈ లోకసభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈనేపథ్యంలో తాజాగా వయనాడ్ నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి ఓ భావోద్వేగభరిత పోస్ట్ చేశారు. ఎన్నికల్లో పోటీ కొత్తేమో గానీ.. ప్రజల తరఫున పోరాటం తనకు కొత్తేమీ కాదని అన్నారు. "కొన్ని నెలల క్రితం నేను, మా సోదరుడు రాహుల్‌తో కలిసి మండక్కై, చూరాల్‌మల వెళ్లాను. కొండచరియలు విరిగిపడటంతో ప్రకృతి సృష్టించిన బీభత్సం కారణంగా మీరు ఎదుర్కొన్న నష్టాన్ని, సర్వం కోల్పోయిన

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 27.10.2024

## క్రిప్టోలతో ముప్పే..

వ్యవస్థపై ఆధిపత్యాన్ని చెలాయించకూడదని తాను అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు. అందుకే క్రిప్టోను ప్రమాదకరంగా భావిస్తున్నట్లు ఆయన వివరించారు. క్రిప్టోతో కలిగే భారీ నష్టాలను దృష్టిలోఉంచుకొని ఈ సమస్యపై అంతర్జాతీయ అవగాహన ఉండాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లకు ఇది ప్రధాన ఆందోళన అని దాస్ తెలిపారు.క్రిప్టో కరెన్సీల గురించి ప్రశ్నల్ని లేవనెత్తిన మొదటి దేశం భారత్ అని దాస్ పేర్కొన్నారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో క్రిప్టోపై ఎలా వ్యవహరించాలనే అంశంపై అంతర్జాతీయ అవగాహనను పెంపొందించేందుకు ఒప్పందం జరిగిందని గుర్తుకుతెచ్చారు. క్రిప్టోపై ఆందోళన వ్యక్తంచేసిన మొదటి సెంట్రల్ బ్యాంకుల్లో తమ బ్యాంకు కూడా ఒకటన్నారు. "ఆర్థికవ్యవస్థలో క్రిప్టో ఆధిపత్యం చెలాయిస్తే సెంట్రల్ బ్యాంక్ ద్రవ్య వ్యవస్థపై నియంత్రణ కోల్పోతుంది. ఇది ద్రవ్య వ్యవస్థలో అస్థిరతకు దారితీస్తుంది. అంతేకాదు ఆర్థికరంగంపై ప్రభావం చూపుతుంది" అని ఆయన అన్నారు. అందుకే ఈవిషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

## దాడులను ఖండించిన సౌదీ అరేబియా

వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలినవాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. దీనికి ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ స్పష్టంచేసిన విషయం తెలిసిందే. టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళనను రేకెత్తించాయి. ఈనేపథ్యంలోనే ఇరాన్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేయడం గమనార్హం.

## బీజేపీ నన్ను జైల్లోనే చంపేందుకు కుట్రపన్నింది

22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉంది. ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు లేదు. ఉచిత రేవూరి పంపిణీ చేస్తున్నారని బీజేపీ వాళ్లు నన్ను దుర్భాషలాడుతున్నారు. బీజేపీ తప్పుడు కేసులో నన్ను జైలుకు పంపింది. మళ్లీ నన్ను సీఎం చేయండి." అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై శుక్రవారం దాడికి ప్రయత్నించారు. కేజ్రీవాల్ పాదయాత్ర చేస్తున్న సమయంలో వికాస్‌పురిలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'కొందరు బీజేపీ గూండాలు తమపై దాడికి ప్రయత్నించారు' అని ఆప్ చెబుతోంది. 'బీజేపీ గూండాలు కేజ్రీవాల్ దగ్గరికి వచ్చారని, పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని' ఆప్ ఆరోపించింది. ఈ ఘటనను పార్టీ సీరియస్‌గా తీసుకుని పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ ప్రభుత్వ మంత్రి సౌరభ్ భరద్వాజ్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. ఈడీ, సీబీఐ, జైలుతో కేజ్రీవాల్‌ను అణిచివేయాలని ప్రయత్నించగా.. ఫలించలేదని.. దీంతో బీజేపీ ప్రజలు అరవింద్ కేజ్రీవాల్ జీపై దాడికి యత్నించిందని ఆరోపించారు. కేజ్రీవాల్‌కి ఏదైనా జరిగితే దానికి నేరుగా బీజేపీయే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

### అమెరికాలో అక్రమంగా భారతీయుల తిష్ట

## ప్రత్యేక విమానంలో వెనక్కి పంపిన యూఎస్

**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్‌ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులోభాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్‌ఎస్ పేర్కొంది. అక్టోబరు 22న ప్రత్యేక విమానంలో వీరిని భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది.

# కదంతొక్కిన ఖాకీలు



పటీక్ పేరుతో చేసే వెట్టిచాకిరి నశించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్డుపై పోలీస్ బెటాలియన్ కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను మార్చాలని డిమాండ్ చేశారు. మా భర్తలకు డ్యూటీలు వేసి మాకు, మా సంసారాన్ని కుటుంబాన్ని దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట 13వ బెటాలియన్‌లో పనిచేస్తున్న స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబాలు తమ చిన్న పిల్లలతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి పైన రాస్తారోకో చేసి ఫ్లెక్సీలతో తమకు న్యాయం చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళాలతో పాటు కొంతమంది స్పెషల్ పోలీసులు సైతం ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. మంచిర్యాల ఏసిపి ప్రకాష్, సిఐ ప్రమోద్ కుమార్ నచ్చజెప్పి నిరసనను విరమింప చేసి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ఓవర్ బ్రిడ్జిపైన ఆందోళన కార్యక్రమంతో ఇరువైపులా కిలోమీటర్ పొడవునా వాహనాలు నిలిచిపోయాయి.

మీద పోయి తమ కుటుంబాలకు దూరంగా ఉండటం వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.నెలలో నాలుగు రోజులు మాత్రమే సెలవులు ఇవ్వడం వల్ల తమకు ఎలాంటి ప్రయోజన కలగడం లేదని అన్నారు.ఏ జిల్లా బెటాలియన్ పోలీసులు ఆ జిల్లా సిపి, ఎస్పీలకు అటాచ్ చేస్తూ ఆ జిల్లాలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ బాధలను అర్థం చేసుకొని తమకు న్యాయం చేయాలని టిజిఎస్పి పోలీసులు కోరారు. అనంతరం ధర్నా విరమించి డ్యూటీలోకి వెళ్ళిపోయారు.అదేవిధంగా బెటాలియన్ వ్యవస్థలో

## పోరాటాలు నాకు కొత్తకాదు

మీ ఆవేదనను కళ్లారా చూశా. పిల్లలను కోల్పోయిన తల్లులు, కుటుంబాన్ని కోల్పోయి అనాథలుగా మారిన చిన్నారులను చూశా. ఆ చీకటి రోజుల నుంచి బయటపడి నవశక్తితో మీరు ముందుకు కదిలిన తీరు స్ఫూర్తిదాయకం. నిస్సహాయ స్థితిలోనూ తోటి వారి కోసం మీరు పడిన ఆరాటం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆ విషాద సమయంలో మీరు చూపించిన అచంచలమైన ధైర్య సాహసాలే.. ఈరోజు నాలో స్ఫూర్తిని నింపాయి. మీ తరపున పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నా" "నా సోదరుడికి మీరు ఎంతో ప్రేమను, అభిమానాన్ని పంచారు. అదే ప్రేమను నాపైనా కురిపిస్తారని ఆశిస్తున్నా. చట్టసభలో మీ గళాన్ని వినిపించే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నా. చిన్నారుల భావి భవిష్యత్తు, మహిళల శ్రేయస్సు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని మాటిస్తున్నా. ప్రజాప్రతినిధిగా పోటీ చేసే ఈ ప్రయాణం నాకు కొత్త కావొచ్చు. కానీ, ప్రజల తరపున గళం వినిపించేందుకు చేసే పోరాటం మాత్రం కొత్త కాదు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా" అని ప్రియాంకా గాంధీ రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో మీరంతా నాకు మార్గదర్శకంగా నిలుస్తారని ఆశిస్తున్నా" అని ప్రియాంకా గాంధీ రాసుకొచ్చారుఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్‌గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీరాజాపై 3.6 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకాగాంధీ కాంగ్రెస్ తరఫున పోటీకి దిగారు. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## తనిఖీలు లేకుండానే మేడిగడ్డకి సబ్‌స్టాన్షియల్ పత్రం

డిజైన్ ఖరారు వేళ ఎల్‌అండ్‌టీ సంస్థని సంప్రదించినట్లు వివరించారు. విచారణ సందర్భంగా అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి ఎవరని కమిషన్ ప్రశ్నించింది. దీనికి సుధాకర్‌రెడ్డి.. హరీశ్‌రావు అని సమాధానమిచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఎలాంటి ఆదాయం లేదని సుధాకర్‌రెడ్డి చెప్పారు. వరద వేగాన్ని అంచనా వేయకపోవడం వల్లే బ్లాకులు దెబ్బతిన్నాయని కమిషన్‌కు వివరించారు.

## అమయ్ కుమార్‌పై ఫిర్యాదులు వెల్లువ

**హైదరాబాద్(జనంసాక్షి):** సీనియర్ ఐఏస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. వట్టినాగులపల్లిలోని శంకర్‌హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు.ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్లాట్లను ఎకరాల్లోకి మార్చి అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేశారని, రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించారని వాపోయారు. 40 ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్నా.. పోలీసు బలగాలతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు."సర్వే నెంబరు 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి ఉంది. శంకర్‌హిల్స్‌లో సుమారు 3,300 మంది ప్లాట్ ఓనర్స్ ఉన్నారు. నిందితులు దాదాపు రూ.30వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారు. మాకు జరిగిన అన్యాయంపై ఈడీకి ఫిర్యాదు చేశాం. ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పెద్దల పాత్రపై దర్యాప్తు జరపాలి" అని బాధితులు ఈడీ అధికారులను కోరారు.

## ఇది క్రమశిక్షణా ఉల్లంఘనే : డిజిపి

శాఖలో పనిచేస్తూ జన జీవనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తున్న పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైనట్లు సమాచారం. పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్‌కు సెలవుల విషయంలో పాత పద్ధతిని అనుసరిస్తామని ఇప్పటికే చెప్పినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేస్తున్నారని పోలీస్ శాఖ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై తీవ్రమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా నిరసనలకు దిగిన కొంతమందిని పోలీస్ శాఖ ఇప్పటికే గుర్తించింది. కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వం అంటే గిట్టని కొన్ని రాజకీయ శక్తుల హస్తముందని పోలీస్ శాఖ అనుమానిస్తోంది. ఈ క్రమంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ తీవ్రంగా స్పందించారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ బెటాలియన్ పోలీసుల ఆందోళనలపై పోలీసు శాఖ సీరియస్ అయింది. విధులు బహిష్కరించి రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడం క్రమశిక్షణ ఉల్లంఘనగా భావిస్తున్నట్లు డీజీపీ జితేందర్ తెలిపారు. దీనిని ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించబోమని, ఆందోళన చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యామని చెప్పారు. సెలవుల విషయంలో పాత పద్ధతినే అనుసరిస్తామని చెప్తున్నా మళ్లీ ఆందోళనలు చేపట్టడం సరికాదన్నారు. బెటాలియన్ పోలీసుల వెనుక కొంతమంది ప్రభుత్వ వ్యతిరేక శక్తుల హస్తముందని అనుమానాలు కూడా వస్తున్నాయన్నారు. తెలంగాణలో ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ఈ సందర్భంగా డిజిపి పేర్కొన్నారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల కోసం ప్రత్యేక యాప్

పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించా. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలని ఆదేశించారు.

# టెహ్రాన్‌లో టెన్షన్..టెన్షన్..

ఫ్యాక్టరీ పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఎఫ్ దాడుల కారణంగా తమకు నష్టం స్వల్ప స్థాయిలోనే ఉందని ఇరాన్ వెల్లడించింది.కాగా.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ ప్రతీకార దాడులను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఖండించింది. ఈ ఘర్షణల కారణంగా ప్రాంతీయ భద్రత, స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రంగా కాకుండా సంయమనం పాటించాల్సిన అసవరం ఉందని సూచించింది. అయితే, తమ ప్రకటనలో ఇజ్రాయెల్ పేరును యూఈఏ పేర్కొనకపోవడం గమనార్హం. మరోవైపు, సౌదీ అరేబియా కూడా ఇదే విధంగా స్పందించింది.అక్టోబరు 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. దీనికి ప్రతీకార చర్య తప్పదని ఇజ్రాయెల్ ఇప్పటికే స్పష్టం చేసింది. తాజాగా ఆ దిశగా దాడులకు దిగింది. అదే సమయంలో ఇరాన్ మరోసారి దాడులు చేస్తే.. భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఐడీఎఫ్ తీవ్ర హెచ్చరికలు చేసింది.

**ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు.. స్పందించిన ఇరాన్**

ఇరాన్ దాడులకు ప్రతీకారంగా ఆ దేశ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దీనిపై తాజాగా ఇరాన్ స్పందించింది.తమ దేశ సైన్యానికి చెందిన మూడు సైనిక స్థావరాలను ఐడీఎఫ్ లక్ష్యంగా చేసుకుందని, ఈ దాడుల్లో పరిమిత స్థాయిలో మాత్రమే నష్టం వాటిల్లిందని వెల్లడించింది.ప్రభుత్వ మీడియాలో ఇరాన్ మిలిటరీ ఈమేరకు ప్రకటన చేసింది. తమ వైమానిక దళం ప్రతిస్పందన వల్లే నష్టం పరిమితమైందని తెలిపింది. అయితే ఘటనాస్థలాలకు సంబంధించిన దృశ్యాలను మాత్రం ప్రచారం చేయలేదు. ఇదిలా ఉంటే.. ఇజ్రాయెల్ చర్యలపై స్పందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అందులో ఎలాంటి సందేహం లేదని ఇరాన్ హెచ్చరించినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా సంస్థ ఒకటి వెల్లడించింది.ఇదిలాఉంటే.. ఇరాన్ సైనిక స్థావరాలతో పాటు క్షిపణి తయారీకేంద్రాలపై ఐడీఎఫ్ దాడులు చేసింది. "ఈ క్షిపణులతో మా పౌరులకు తక్షణం ముప్పు పొంచిఉంది. అందుకే వాటిని ధ్వంసం చేశాం" అని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ప్రస్తుతానికి ఇరాన్‌పై తమ దాడులు ముగిసినట్లు వెల్లడించింది. "ఇరాన్ దాని మద్దతుదారులు అక్టోబరు 7 నుంచి ఇజ్రాయెల్‌పై కనికరం లేకుండా దాడులు చేస్తున్నాయి. ప్రపంచంలోని అన్ని సార్వభౌమ దేశాల మాదిరిగానే ఇజ్రాయెల్‌కు ప్రతిస్పందించే హక్కు, బాధ్యత ఉంది. మా దేశాన్ని, ప్రజలను రక్షించుకునేందుకు ఏదైనా చేస్తాం" అని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ పేర్కొన్నారు. అదే సమయంలో ఇరాన్ మరోసారి దాడులు చేస్తే.. భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సైన్యం తీవ్ర హెచ్చరికలు చేసింది.

## ఇరాన్‌లో దాడులు మోత ఇజ్రాయెల్‌లో సైరన్లు..

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ దేశంపై ఇరాన్ జరిపిన క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ శనివారం టెహ్రాన్‌పై విరుచుకుపడిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో ఇరాన్, ఆ దేశ మద్దతున్న గ్రూప్‌లైన హమాస్, హెజ్‌బొల్లా నుంచి క్షిపణులు, డ్రోన్లు దూసుకురావొచ్చని నెతన్యాహు సేనలు అంచనా వేస్తున్నాయి. దాంతో లెబనాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో రాకెట్ సైరన్లు మోగుతున్నాయి. అలాగే లెబనాన్ వైపు నుంచి దూసుకొచ్చిన నాలుగు డ్రోన్లను అడ్డుకున్నామని ఐడీఎఫ్ తెలిపింది.మరోపక్క ఇజ్రాయెల్‌పై స్పందించే విషయంలో తాము తొందరపడమని, అలాగే సంకోచించమని ఇరాన్ ఎంపీ అహ్మద్ అజ్జమ్ వెల్లడించారు. "మమ్మల్ని మేం రక్షించుకునే హక్కు ఉంది. దానికి తగ్గట్టే మేం స్పందిస్తాం" అని వెల్లడించారు. ఇదిలా ఉంటే.. ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఇద్దరు సైనికులు చనిపోయారని ఇరాన్ వెల్లడించింది.టెహ్రాన్‌లోని దాదాపు 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. దాదాపు 100 యుద్ధ విమానాలను ప్రయోగించి బాంబులు జారవిడిచింది. ఇరాన్‌కు చెందిన డ్రోన్ ఫ్యాక్టరీలు, బాలిస్టిక్ క్షిపణి తయారీ, ప్రయోగ కేంద్రాలపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో దక్షిణ టెహ్రాన్‌లోని ఓ డ్రోన్ ఫ్యాక్టరీ పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఎఫ్ దాడుల కారణంగా తమకు నష్టం స్వల్ప స్థాయిలోనే ఉందని ఇరాన్ వెల్లడించింది. ఇక ఈ దాడుల్ని సౌదీ అరేబియా, యూఏఈ, పాక్ వంటి దేశాలు ఖండించాయి.

**'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేసిన ఇజ్రాయెల్ వైమానిక దాడి**

హెజ్‌బొల్లా చీఫ్ నస్రల్లాను ఇజ్రాయెల్ అంతం చేయడంతో కోపంతో రగిలిపోయిన ఇరాన్ ఇటీవల ఆ దేశంపై క్షిపణి దాడులు చేసింది.దానికి ప్రతీకారంగా తాజాగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా విరుచుకుపడింది. అయితే, ఈ దాడులు



1981నాటి 'ఆపరేషన్ ఒపేరా'ను గుర్తు చేస్తున్నాయి.అప్పట్లో అంత సాంకేతికత లేనప్పటికీ ఇరాన్‌లోని లక్ష్యాలను ఇజ్రాయెల్ సైన్యం అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. సుమారు 2000 కి.మీ దూరంలోని న్యూక్లియర్ రియాక్టర్‌ను శత్రుదేశాల కళ్లుగప్పి ధ్వంసం చేసింది. 1981, జూన్ 7 సాయంత్రం 4 గంటలకు 'ఆపరేషన్ ఒపేరా' ప్రారంభమైంది. ఎట్జియాన్ విమానాశ్రయం నుంచి 14 ఫైటర్‌జట్‌లు టేకాఫ్ అయ్యాయి. సాయంత్రం 5.30 ప్రాంతంలో ఇరాక్‌లోని ఒసిరాక్ న్యూక్లియర్ రియాక్టన్‌ను ధ్వంసం చేశాయి. ఎదురుదాడిని తప్పించుకొని చాకచక్యంగా తిరిగి వచ్చేశాయి. అప్పట్లో ఇజ్రాయెల్ ఎఫ్-16ఏ యుద్ధవిమానాలను వినియోగించింది. వీటికి ఎస్కార్ట్‌గా ఎఫ్-15ఏ జెట్‌లు ఉండేవి. వీటిలో కొన్ని మార్పులు చేసి ఎఫ్-15, ఎఫ్-16 జెట్లను ఇజ్రాయెల్ ఇప్పటికీ వినియోగిస్తోంది.తాజా దాడిలోనూ ఇజ్రాయెల్ ఎఫ్-35 జెట్‌లను వినియోగించినట్లు తెలుస్తోంది. శత్రుదేశం రాడార్లకు దొరక్కుండా. ఆ మార్గంలో ఉన్న ఇతర దేశాలను దాటుకొని ఇజ్రాయెల్ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ వెల్లడించింది. ఇజ్రాయెల్ ఏ క్షణమైనా దాడి చేస్తుందని ఇరాన్‌కు ముందే తెలుసు. సాంకేతికంగా ఇరుదేశాలూ పటిష్ఠ స్థితిలోనే ఉన్నాయి.

# స్కిల్స్ యూనివర్సిటీ ప్రక్రియలో మరో ముందడుగు




ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణంలో భాగస్వామ్యం పంచుకునేందుకు మెఘా కంపెనీ నిర్వాహకులు చర్చలు జరిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో స్కిల్స్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణం చేపడుతామని మేఘా కంపెనీ ప్రకటించింది. యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మేఘా కంపెనీ చేసుకుంది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. హైదరాబాద్ శివార్లలో కందుకూరు మండలం మీర్ ఖాన్ పేట సమీపంలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. అధునాతన బోధన సదుపాయాలతో పాటు విద్యార్థులకు అన్ని వసతులుండేలా క్యాంపస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సీఎస్ఆర్ నిధులతో ఈ క్యాంపస్ నిర్మాణానికి మెఘా కంపెనీ ముందుకు వచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.అకాడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ బిల్డింగ్ నిర్మిస్తామని మెఘా కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో నిపుణులతో తయారు చేయించిన డిజైన్‌లపై చర్చించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి యూనివర్సిటీ భవన నిర్మాణ పనులు ప్రారంభించ డానికి ఏర్పాట్లు చేసుకోవాలని సీఎం రేవంత్‌రడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# కాళేశ్వరం దోషులను వదిలేదిలేదు

ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించు కున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్సి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై



చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాంమని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం.హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్దాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు.పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# మంచిర్యాలలో పోలీసు కుటుంబాల రాస్తారోకో


- ఏక పోలీస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్

**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ ఉద్యోగం అంటేనే 24 గంటల డ్యూటీ అని క్యాంపుల పేరుతో నెలల తరబడి పోలీస్ స్టేషన్ లో పనిచేయిస్తున్నారని అత్యవసర సమయంలో సైతం సెలవు ఇవ్వడం లేదని ఏక పోలీస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ స్పెషల్ పోలీస్ ల కుటుంబాలు రోడ్డెక్కి రాస్తారోకో చేసి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేట 13 వ బెటాలియన్ లో పనిచేస్తున్న స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబాలు తమ చిన్న పిల్లలతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి పైన రాస్తారోకో చేసి ఫ్లెక్సీలతో తమకు న్యాయం చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లో పిటిక్ పనులు పరిసరాల పరిశుభ్రత పేరుతో చెట్లు కొట్టడాలు రెండు వందల ఎకరాల్లో రకరకాల పనులు చేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .పండుగలు ఇతర అకేషన్లలో డ్యూటీలు చేస్తూనే నెలల తరబడి క్యాంపులో ఉంటున్నారని కనీసం మూడు నెలలు కూడా ఒక కాడ స్థిరంగా ఉండనివ్వరని ప్రతి నాలుగు నెలల లోపు మరోచోటికి వెళ్లాలని ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు . నెలకు నాలుగు రోజులు కూడా పూర్తిస్థాయిలో ఇంటి వద్ద ఉండనివ్వరని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. మా భర్తలకు కూడ సివిల్ పోలీసుల లాగా ఐదు సంవత్సరాలు ఒకే కాడ పని చేయుటకు అవకాశం ఇవ్వాలని కోరారు. మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలలో ఏక పోలీసు విధానాన్ని అమలు చేస్తున్నారని, కమిటీలతో కాలక్షేపం చేయకుండా సత్వరమే మాకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఏక పోలీస్ విధానాన్ని అమలు చేసి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళాలతో పాటు కొంతమంది స్పెషల్ పోలీసులు సైతం ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆందోళన చేస్తున్న మహిళలకు మంచిర్యాల ఏసిపి ప్రకాష్, సిఐ ప్రమోద్ కుమార్ నచ్చజెప్పి నిరసనను విరమింప చేసి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. ఓవర్ బ్రిడ్జి పైన ఆందోళన కార్యక్రమంతో ఇరువైపులా కిలోమీటర్ పొడవునా వాహనాలు నిలిచిపోయాయి.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో
# ఎంఐఎం పోటీ!

### అసదుద్దీన్ ఓవైసీ గ్రీన్ సిగ్నల్

- పార్టీశ్రేణులను సన్నద్ధం చేయాలని గులాం అహ్మద్‌కు ఆదేశం
- నేడు కోరుట్ల..రేపు పెద్దపల్లి పట్టణ ఎంఐఎం కమిటీ ఎన్నికలు
- హాజరు కానున్న సభ్యత్వ నమోదుకు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మండల పరిషత్, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ, బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను ఆదేశించారు. ఎంఐఎం పార్టీ కేంద్ర కార్యాలయం దారుస్సలాంలో శనివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ని, గులాం అహ్మద్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పోటీ చేయడానికి తమ అధినేత గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. హైదరాబాద్ మాదిరిగా కరీంనగర్ పట్టణంలో రాత్రి 12 గంటల వరకు వ్యాపార వాణిజ్య సముదాయాలను తెరిచి ఉండేలా చొరవ తీసుకోవాలని తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి విన్నవించినట్లు గులాం అహ్మద్ తెలిపారు. తమ అధినేత ఆదేశాల మేరకు ఆదివారం మధ్యాహ్నం కోరుట్ల పట్టణ కమిటీ ఎంఐఎం పార్టీ ఎన్నికలు జరుగుతాయని, సోమవారం పెద్దపల్లి పట్టణ కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదుకు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్ రానున్నారని ఆయన పర్యవేక్షణలో ఈఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు.

## ఆర్థిక పారితోషికాలు చెల్లింపులో
# జాప్యమెందుకు?

- సింగరేణి విశ్రాంత కార్మికుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)



సింగరేణి లో పదవి విరమణ చేసిన కార్మికులకు, ఉద్యోగులకు సత్వరమే చెల్లించాల్సిన ఆర్థిక పారితోషికాలను ఎందుకు చెల్లించడం లేదని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, గత నెల రోజుల నుంచి సింగరేణి కార్మికులకు, అధికారులకు లాభాల వాటా, దీపావళి బోనస్ యాజమాన్యం చెల్లిస్తుందని, కానీ విశ్రాంత కార్మికులకు, ఉద్యోగులకు మాత్రం వారికిచ్చే నగదు పారితోషికం ఇవ్వడానికి నెలల కొద్దీ జాప్యం చేస్తూ, ప్రతి సంవత్సరం ఇదే తంతు కొనసాగుతుందని ఆయన ఆరోపించారు. సింగరేణి లో సాంకేతికంగా అభివృద్ధి చెంది, ప్రతి విభాగం కంప్యూటరికరించిన తరువాత తోటి సహా ఉద్యోగులకు చెల్లించిన తేదీల్లో విశ్రాంత ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని, విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్,ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ నగదు పదవి విరమణ పొందిన రోజే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్

- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మరాను
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 26, (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే కేసీఆర్ అని,కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, నియోజకవర్గ అభివృద్ధి కోస మే పార్టీ మరాని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్టీ మారిన వారందరూ రాజకీయ వ్యభిచారులని కేటీఆర్ మాట్లాడడం సరైంది కాదని గతంలో కెసిఆర్ కూడా పార్టీలు మారారని గుర్తుంచు కోవాలని అన్నారు.కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేనిచో ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పద ని అన్నారు. పార్టీ ఫిరాయించిన వారిని కెటిఆర్ రాజ కీయ వ్యభిచారి అనడం సిగ్గుచేటని అన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం వచ్చిన తర్వాత ఎందరో పార్టీ మారారని తెలిపారు. ఇప్పటికా పార్టీ ఫిరాయింపులపై కోర్టు తీర్పులకు కట్టుబడి ఉంటామన్నారు. కెటిఆర్ అహంకార,బలుపువ్యాఖ్యలు సహించేది లేదని హెచ్చ రించారు. కెటిఆర్ నీతిమంతుడు, నిజాయితీపరుడైతే 2014 ముందు నీ ఆస్తులు ఎంత, ఇప్పుడు ఆస్తులు ఎంతో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశా రు. గురివింద గింజ కింద నలుపు ఎరుగది అన్నట్లు కెటిఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. 2014 లో పార్టీమారిన తలసాని శ్రీనివాస్ యాదవ్ కు, 2018 లో కాంగ్రెస్ నుండి గెలిచిన సబిత ఇంద్రారెడ్డికి మంత్రి పదవులు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయిం పులకు తెర లేపిందే బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నీ అయ్య కెసిఆర్ పార్టీలు మారిండు కెసిఆర్ రాజకీయ వ్యభిచారేనా అని అన్నారు. కెటిఆర్ ఒళ్లు దగ్గర పెట్టు కుని మాట్లాడాలని కడియం హెచ్చరించారు. మీరు చర్చ సంసారం మేంచేస్తే వ్యభిచారమా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేంద ర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, గద్దమీది సురేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పొట్లపల్లి శ్రీధర్ రావు, భూర్ల శంకర్, పోగుల సారంగపాణి, కోతి రాము లు గౌడ్, రాపోలు మధుసూదన్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, నీల గట్టయ్య, బాల రాజు, తెల్లాకుల రామకృష్ణ, ఆరెల్లి అశోక్ గౌడ్, తోట సత్యం, స్వామి నాయక్,గుర్రం పాతి కుమార్, గుర్రం రాజు, నీల సోమన్న, కొర్ర వెంకటేష్, నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి



- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల అక్టోబర్ 26 (జనం సాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 15వ డివిజన్ , మొగిలిచర్ల రైతు వేదిక భవనంలో జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 15 వ డివిజన్ లో గల అభివృద్ధి పనుల పురోగతి, సమస్యల పరిష్కారంపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ,మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడ హాజరయ్యారు. అనంతరం రెడ్డిపాలెం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రజలు అధికారులతో ప్రజలు ఎదుర్కొంటూ సమస్యలను అడిగి తెలుసుకుని వారి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ పరిధి లోని శానిటేషన్, నీటి సరఫరా, వివిధ ప్రభుత్వ పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వైద్య సేవలు, గుడుంబా, గంజాయి నిర్మూలన, తదితర సమస్యల పురోగతి గురించి ఎమ్మెల్యే సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సహకారం లేనిది అధికారులు ఏమి చేయలేరని సమస్యల పరిష్కారానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా సామాజిక బాధ్యత తో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో లోగా ప్రాధాన్యత క్రమంలో చేసి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- గిరిజన యువకుడు శ్రీనివాస్ ది ప్రభుత్వ హత్యే
- పోలీస్ స్టేషన్లోనే ఆత్మహత్య చేసుకోవడం దురదుష్టకరం
- మృతుని కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి.
- ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, మధుసూదనా చారీ డిమాండ్



**పాలకుర్తి, అక్టోబరు 26(జనంసాక్షి) :** రాష్ట్రంలో రోజురోజుకు శాంతిభద్రతలు దిగజారీ పోతున్నాయని గిరిజనులు, దళితులు అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కరువైందని, ఎమ్మెల్సీలు సత్యవతి రాథోడ్, సిరికొండ మధుసూదనాచారి లు ధ్వజమెత్తారు, శనివారం మండల కేంద్రంలో శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడిన శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు సత్యవతి రాదోడ్, మధుసూదనా చారి హాజరయ్యారు. అంతకు ముందు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, మధుసూనా చారీలు కొండాపురం పరిధిలోని. మేకల తండాకు వెళ్లి శ్రీను చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు, ఈ సందర్భంగా దయాకర్రావు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే అధికార పార్టీకి చెందిన నాయకుల ఒత్తిడి వల్లనే తనకు న్యాయం జరుగలేదని అని స్వయంగా చనిపోయే ముందు శ్రీనివాస్ చెప్పిన ఇప్పటికి ప్రభుత్వం నుంచి ఎటు వంటి ప్రకటన రాకపోవడం దురదుష్టకరం అన్నారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో హెూంశాఖ మంత్రి లేడని, అది ముఖ్యమంత్రి వద్దనే ఉందన్నారు. దీంతో పిచ్చోడి చేతిలో రాయిలా శాంతి భద్రతలు ఉన్నాయన్నారు, గిరిజన యువకుడు శ్రీనివాస్ విషయంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే పోలీస్ స్టేషన్ సాక్షిగా పెట్రోల్ పోసుకున్నాడని అన్నారు, ఈ విషయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు స్థానం లేదని, అనునిత్యం నేరాలు, మోరాలు జరుగుతున్నాయని యువకుడి ఆత్మహత్య ప్రభుత్వ వైఫల్యమేనని తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుంటే వారిని అణిచివేస్తున్నారని అన్నారు. మరో ఎమ్మెల్సీ మధుసూదనా చారి మాట్లాడుతూ శ్రీనివాస్ ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని, మృతుడి కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఆయన కుటుంబంలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు, శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సీఐ, ఎస్ఐ, అదేవిధంగా పోలీసులను ప్రేరేపించిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను హత్య చేస్తున్న కనీసం పోలీసులు కేసులు పెట్టడం లేదన్నారు. పోలీసులు వారి విధులకు లోబడి వ్యవహరించాలని ప్రస్తుతం పోలీస్ శాఖలో ఆ పరిస్థితి కనిపించడం లేదన్నారు. కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలకు పెద్దపీఠ వేశారని ఎక్కడ ఎలాంటి అన్యాయం జరిగినా బాదితుల పక్షాన ప్రభుత్వం నిలిచేదని తెలిపారు. పోలీస్ శాఖకు పూర్తి అధికారాలు కల్పించి స్వతంత్రంగా విధులు నిర్వహించేలా కేసీఆర్ స్వేచ్ఛ వాతావరణం కల్పించాడని గుర్తు చేశాడు. రేవంత్రెడ్డి హెూంశాఖను తన గుప్పిట్లో పెట్టుకొని పోలీసులను పావులుగా వాడుకుంటున్నాడని ధ్వజమెత్తారు. అనంతరం పోలీస్ స్టేషన్లో దయాకర్రావు, సత్యవతి రాదోద్, మధుసూదనా చారీలు డీసీపీకి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి తాడికొండ రాజయ్య, గాంధీనాయక్, యాకూబ్, దేవేందర్, మహేందర్, నియోజకవర్గం నుంచి గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పథకాలు క్షేత్రస్థాయికి చేరవేయాలి

- సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదే
- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డి.కె.అరుణ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు డి.కె.అరుణ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో, కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లోటు పాట్లు ఉంటే సరి చేసుకుని పరిష్కారం పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగపడేలా సమావేశంలో సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు మేలు చేసే ఉద్దేశంతో ఆయా పథకాలు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, పథకాల అమలు తీరు దిశ సమావేశంలో సమీక్షించి ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర పథకాలు లోపాలు లేకుండా పటిష్టంగా అమలుకు అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని, పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి దిశ సమావేశం నిర్వహించ వలసి ఉంటుందని, తదుపరి సమావేశం జనవరి లో ఉంటుందని తెలిపారు. వచ్చే సమావేశంలో ఆయా పథకాలు సాధించిన ప్రగతి సమీక్ష చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ఏ పథకం కొత్తగా ప్రారంభించినా, అమలు చేసినా అధికారులు స్థానిక ఎమ్మెల్యే, ఎంపి లకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పరంగా వచ్చే ఎలాంటి పథకాలకు శంకుస్థాపన చేస్తున్నా, విధిగా సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చే స్కీం లు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, కాబట్టి ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కోసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు సమాచారం ఉండేలా చూసుకోవాలని ఆయన సూచించారు. ముద్రా లోన్లు ఎందుకు సరిగ్గా ఇవ్వడం లేదని అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ముద్రా స్కీం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పూర్తిగా పక్కదారి పడుతున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ స్కీం పేద, మధ్యతరగతి మహిళలకు, వీధి వ్యాపారుల కు ఎలాంటి ఆధారం లేని వారికోసమే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి మరి బ్యాంకులు ఎందుకు ఈ స్కీం ను విస్మరిస్తున్నారని అన్నారు. మహబూబ్ నగర్ లో ఎంతమందికి ముద్ర లోన్లు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ, రేషన్ షాపులు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇరిగేషన్, ఫారెస్ట్, కోఆపరేటివ్, బ్యాంకు, ఉద్యాన శాఖ, పరిశ్రమలు, చేనేత శాఖ, జిల్లాగ్రామీణాభివృద్ధి, మున్సిపాలిటీలలో అమృత్ స్కీం, గిరిజన సంక్షేమం, రహదారులు, భవనాలు, జాతీయ రహదారులు, బి.ఎస్.ఎన్.ఎల్, పంచాయతీ రాజ్ , మహిళా, శిశు సంక్షేమం, విద్యుత్ తదితర శాఖల పై రివ్యూ చేశారు. బ్యాంకర్ లు ముద్ర రుణాలు ఉదారంగా అందచేయాలని, బ్యాంక్ లు తమ టార్గెట్ లను పూర్తి చేయాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. బ్యాంకర్ లు చైతన్య సదస్సులు నిర్వహించాలని, ఆన్ లైన్ లో దరఖాస్తు ఏ విధంగా చేసుకోవాలనే తదితర విషయాలపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. బి ఎస్.ఎన్.ఎల్ నెట్ వర్క్ సరిగా లేదని, బి.ఎస్.ఎన్.ఎల్ నుండి ఇతర నెట్ వర్క్ కు ప్రజలు మారుతున్నారని, గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో నెట్ వర్క్ ను మెరుగు పరచాలని సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
27 అక్టోబర్ 2024

# ఎవరి బాగుకోసం 'జగావో' యాత్ర



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223




**ఉద్యోగాలు లేవు, ఆసుపత్రుల్లో డాక్టర్లు లేరు, యూనివర్సిటీలలో ఫాకల్టీ కొరత ఉన్నది. ధరలు ఆకాశాన్ని అంటాయి. రైతులకు ఎమ్మెస్పి లేదు. రుణ మాఫీ లేదు. రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. మహిళలకు రక్షణ లేదు. రోడ్లు బాగాలేవు. ఇలా దేశంలో చాలా సమస్యలు ఉన్నాయి.**

జనంసాక్షి

అధికారంలోకి రావడానికి వందల హామీలు ఇచ్చారు, అమలు లేదు. ఈ సమస్యల న్నింటిని ఉంచుకుని, వాటి పరిష్కారానికి యాత్రలు జరపాలి. కాని బీహార్ లో మంత్రి గిరిరాజ్ సింగ్ హిందూ జగావ్ యాత్ర జరుపుతున్నారు. యువ సమూహాలను ప్రోగు చేసి వారిలో మతం, కులం అంటూ, అసలు విషయాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు. యువత మెదడ్లలో లో విషపు మాటలను నింపే పనికి పూనుకున్నాడు.

**జైలుకు యువకులు :** కేసులలో యువకులను ఒకవైపు జైలుకు పంపే పరిస్థితి ఉన్నది. గో రక్షణ పేరిట ఇప్పటికే చాలా చోట్ల తప్పుడు ఆరోపణల వల్ల హత్యలు, ఘర్షణలు జరుగుతున్నాయి. ఇటీవల హర్యాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు, పశ్చిమ బెంగాల్ కు చెందిన వలస కార్మికుడు సాబీర్ మల్లిక్ ఇంటిలో గోవు మాంసం వండి తింటున్నాడని, ఇంటి మీద దాడి చేసి ఉరికించి మరీ కొట్టి చంపారు. ఈ కేసులో ఫరీదాబాద్ ల్యాబ్ రిపోర్ట్ తాజాగా వచ్చింది, సాబీర్ ఇంటిలో వండింది గో మాంసం కాదని స్పష్టం అయ్యింది. ఈ కేసులో పోలీస్ లు రవీందర్, కవల్జిత్, తదితర 10 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. ఇందులో ముగ్గురు మైనారిటీ తీరని వారు కూడ ఉన్నారు. సాబీర్ ఇంటిలో వీరు జొరబడి ఇంటిలో సామాగ్రినంత బయట పడేసారు. సాబీర్ భార్య మర్జినా ఖాతున్ తాము వండింది గోమాంసం కాదని తన భర్తను కొడుతున్న వారి పాదాలకు తన ముక్కును రుద్దుతూ, కాళ్ళు మొక్కుతూ వదిలేయాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసినా, వదులకుండా చంపేశారు. ఈ అంతటి ఆవేశపూరిత సంఘటనకు, ఆ యువకులు హత్య కేసులో జైలుకు వెళ్ళ డానికి కారకులు ఎవరు? గిరిరాజ్ సింగ్ లాంటి, హర్యాణ సీఎం నాయబ్ సైని లాంటి వారి విశపూరిత ప్రేరిత ఉపన్యాసాలు కాదా? మనుషులను చంపే లైసెన్స్ ఇచ్చినట్లు మూకల వ్యవహారం ను ఏమంటాము, గత ఏడాది గోవు తస్కరించారనే ఆరోపణలు చేస్తూ ఇలాగే ఇద్దరు ముస్లిం యువకులను ఒక కారులో పెట్టి డోర్ లాక్ చేసి సజీవంగా దహనం చేసేసారు. వారు జైలుకు వెళ్లారు. బులంద్ షహర్ లో ఇలాగే 2018 లో మూకలు సుబోద్ కుమార్ అనే పోలీస్ అధికారిని కొట్టి చంపారు.

ఇదే ఏడాది హపూర్ లో ఒక గో హత్య ఆరోపణలో ఒకరి చంపేసిన వారు జైలు శిక్ష అనుభవిస్తున్నారు. మొన్నటికి మొన్న ముస్లిం అనుకుని హిందూ బ్రాహ్మణ యువకుడిని కాల్చి చంపారు. వాళ్ళు జైలుకు వెళ్లారు. వీరందరికి ఒక తోటి మనిషిని చంపేసే అంతటి ధైర్యం, బలం, అహంకారం ఎక్కడిది? పోలీస్, చట్టం ఒకటి ఉంటుందని, కేవలం మతోన్మాద నాయకులు చెప్పిన మాటలకు, ఉపన్యాసలకు రెచ్చిపోయి ఇలాంటి కేసుల్లో ఇరుక్కు పోయిన పిల్లల తల్లి తండ్రుల, కుటుంబ సభ్యుల పరిస్థితి ఏమిటి? జైలు నుంచి బయటకు వచ్చిన తదుపరి ఆ యువకుల పరిస్థితి ఏమిటి?

**పేదరికం ఉన్న చోట యాత్ర దేనికి?**

2.75 కోట్ల జనం పేదరికంలో ఉన్న, కనీసం నెలకు 6 వేల ఆదాయం కూడ లేని బీహార్ లో గిరిరాజ్ సింగ్ చేపట్టిన హిందూ జగావో యాత్ర ఎవరి కోసం? యువత భవిష్యత్తును పూర్తిగా హరించి వేసే యాత్రలలో మరో సామాజిక వర్గం మీద తిట్ల పురాణం పాటలు, డాన్స్ లు, కావాలని ఇతర సామాజికవర్గాల ప్రార్ధన మందిరాల ముందు నుంచి ప్రక్క నుంచి యాత్ర లను తీసుకుని రావడం, ఆ చోట కొద్ది సేపు నిలిపి రెచ్చగొట్టే మాటలు, పాటలు, ఇలా ఎందుకు? ఏమి సాధించాలని? ఏం సాధిస్తారు. నేతలు రేప్ మర్డర్ కేసులలో శిక్షలు అనుభవిస్తున్న రామ్ రహీం అలియాస్ గుర్మిత్ మాదిరి వీళ్లకు కూడ పేరోల్, పరోల్ ఇప్పిస్తారని భ్రమ పడొద్దు. అనుమానాలతో ప్రాణాలు తీసి జైలు పాలు కావద్దు.

**నేతల పిల్లలు సేఫ్ :**

ఎప్పుడైనా, ఎక్కడైనా బీజేపీ అగ్ర నేతల పిల్లలు మీలాంటి కేసుల్లో ఇరుక్కున్నారా? జైలుకు వెళ్ళారా? ఫారన్ చదువులు, బీసీసీఐ చీఫ్ పదవులు వాళ్లకు మీకు జైళ్లు. బీజేపీ నేతల పిల్లలు వారు, దశబ్దాలుగా వారు సేఫ్. అవసరం అయితే పార్టీ టిక్కెట్లు తీసుకుని, ఎమ్మెల్యే, ఎంపిలు, మంత్రులు అయిపోతారు. అందుకే విద్వేషాలు రెచ్చగొట్టి యువత జీవితాలతో ఆటలాడుకునే నేతల మాటలు నమ్మొ ద్దు. జీవితాలు నాశనం చేసు కుని కుటుంబాలకు దుఃఖం మిగుల్చ వద్దు. అభిభి వఖ్ హై సంభల్ జావో. జాగో నౌ జవాన్ జాగో!మీలో నిద్రపో తున్న నిజాలను జాగృతం చేయండి. నేల మీది నిజం ను గ్రహించండి. ఆవాజ్ దో హమ్ పెహ్లే ఇన్సాన్ హై.







## గోనె సంచిలో శవం

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో నాసహచరులైన మక్బుల్, హనీఫ్‌ల (ప్రస్తుత చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్) చొరవతో, రామన్నగూడెం గ్రామ శివారులోని వున్న అట్టల ఫ్యాక్టరీ ఆవరణలో ఇటీవల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిధిగా నన్ను ఆహ్వానించారు. చేవెళ్ల, శంకర్పల్లి మండలాకు చెందిన ముఖ్యులు వచ్చారు. రామన్నగూడెం గ్రామ సర్పంచ్ శంకర్ యాదవ్, ఉపసర్పంచ్ గోపాల్ కూడా తమ అనుచరులతో కలసి వచ్చారు. వచ్చిన వారు తమ అనుభవాలను, అప్పట్లో పార్టీ నాయకత్వాన సాగిన పోరాటాలు, కార్యక్రమాలను గుర్తు చేసుకుని మాట్లాడారు. అనేక గ్రామాలలో సామాన్యులకు జరిగిన మేలును కూడా వివరించారు. కచ్చిరెడ్డిగూడెం గ్రామంలో పార్టీ పోరాటాల వల్లనే ప్రజలకు భూమి దక్కిందని, ఇప్పుడు దాని విలువ బాగా పెరిగిందని గ్రామస్తుడు మోదీన్ వివరించాడు. తమకు ఇప్పటికీ అదే జీవనాధార మని కృతజ్ఞతలు తెలిపాడు . చేవెళ్లలో ఇండ్లు మరియు నివేశనా స్థలాలను ప్రజలు ఎలా సాధించు కున్నారో ప్రభులింగం వివరించాడు. ఎర్రజెండా వుద్యమం ఆ ప్రాంత గ్రామస్థులకు అంచలంచెలుగా కొండంత అండగా ఎదిగిన తీరును చక్కగా విసదీకరించి చెప్పాడు. శ్రీ శుభాన్ రెడ్డి మాట్లాడుతూ ఎలుగొండగూడెం గ్రామంలో సారవంతమైన 98 ఎకరాల నల్లరేగడి భూమిని ఆక్రమించుకుని, పట్టాలు సాధించుకున్న ఘనత మనకే దక్కు తుందని వివరించి చెప్పాడు. సర్పంచ్ శంకర్ యాదవ్ మాట్లాడుతూ ఈ ప్రాంత గ్రామాల్లో ప్రస్తుత వున్న సాంఘిక స్వేచ్ఛా, స్వాతంత్ర వాతావరణానికి అప్పట్లో శ్రీనివాసులు నాయుడు నాయకత్వన పార్టీ చేసిన పోరాటాలు, కార్యక్రమాలే ప్రధాన కారణం అంటూ అనేక ఉదాహరణలు పేర్కొన్నాడు. ఇలా అందరూ తమ జ్ఞాపకాలను వివరించగా, అల్లవాడ గ్రామస్తుడు కాంతారెడ్డి పొరుగు గ్రామం గుండాలలో జరిగిన ఒక ఉదంతాన్ని గుర్తు చేసాడు. సంచలనం రేపిన ఘటన అది.



చంద్రయ్య గుండాల గ్రామస్తుడు. ఆ ఊరు చేవెళ్ల – షాబాద్ దారిలో రోడ్డుకు దూరంగా వుంది. సిపిఐ యువ కార్యకర్త , పేద దళితుడైన చంద్రయ్య చురుకైన వికలాంగుడు. చుట్టు పక్కల గ్రామాల్లో కూడా అతన్ని గుర్తు పడతారు. అప్పట్లో పార్టీ ప్రత్యేకంగా అతనికి మూడు చక్రాల సైకిల్ని ప్రభుత్వ సహాయంతో సమాకూర్చింది. తన బండికి ఎర్రజెండా కట్టుకుని తిరిగేవాడు . రానురాను అదో పెద్ద ప్రచార సాధనంగా మారింది. ఆవూరు సుధాకర్ రెడ్డి, ప్రభాకరరెడ్డి సోదరుల కనుసైగలతో నడిచేది. ఆ ప్రాంతంలో అత్యాచారాలు, దౌర్జన్యాలు, భూ అక్రమణ సమస్యలు వినిపించేవి. పంచాయతీ నిధులు, రేషన్ అవకతవకలు లాంటి అన్ని ప్రజా సమస్యనూ మండల స్థాయిలో పార్టీ ప్రశ్నించేది. గ్రామంలో చంద్రయ్య అనేక సార్లు ఎదురించి ప్రశ్నించేవాడు. రానురాను ఊళ్ళో జనం ఎర్ర జండా పార్టీకి దగ్గరయ్యారు. అంతవరకూ మరో రాజకీయ పార్టీ అక్కడ లేదు. సాధారణంగా ఎమ్మెల్యే ఏ పార్టీలో వుంటే ఊరంతా ఆ పార్టీకే జై జై అనేవారు. ఆరోజుల్లో చాలా గ్రామాల దారి కూడా అదే. అయితే అచానక్ గా ఒకరోజు చంద్రయ్య కనిపించ కుండా పోయాడు. మూడు నాలుగు రోజులు గడచినా అతని ఆచూకీ తెలి యలేదు. చంద్రయ్య తండ్రి పోలీస్ రిపోర్ట్ ఇచ్చాడు. విషయం గుండాల చుట్టుపక్కల గ్రామాలకూ కూడా తెలిసింది. బాగా టెన్షన్ పెరిగింది. ప్రజలు అనేక రకాలుగా అనుమానించి మాట్లాడు కుంటున్నారు. ఆలస్యంగా తెలుసుకున్న మేము గ్రామానికి పోయాం. అక్కడకు చేరుకొనక ముందే జెడ్పీ చైర్ పర్సన్ ఎంకె రత్నం అక్కడ వున్నాడు. పోలీస్ బందోబస్తు కూడా వుంది. జనం కూడా పనులన్నీ మానుకొని ఒకచోట చేరి వున్నారు.

ముందుగా మేము చంద్రయ్య ఇంటికి పోయి కుటుంబ సభ్యులను పరామర్శించాము. ఈ క్రమంలో, గ్రామస్తుడు ఒకరు మెల్లగా నావద్దకు వచ్చి ఉప్పందించి వెళ్లి పోయాడు. అతను ప్రజల నోట నానుతూన్న అనుమానాన్ని నా చెవిలో ఊదాడు. ఊరిలో పాడుబడిన పెద్ద దిగుడు బావి వుంది. మేము అక్కడకు పోగా, ప్రజలందరూ మాతో వచ్చారు. ఊరంతా అక్కడికి చేరింది. నీటిని తోడించాలని డిమాండ్ చేశాం. జెడ్పీ ఛైర్మెన్ మౌనంగా వున్నాడు. అది పూడిపోయిన బావి, నీళ్లు కూడా ఎక్కవ లేవని చెప్పి గ్రామ పెద్దలు నన్ను డిస్కరేజ్ చేసారు. అయినా వెనక్కు తగ్గకుండా అక్కడి నుండే పై అధికార్లతో మాట్లాడి ఒప్పించాము. మోటార్లు తెప్పించి నీటిని తోడారు. బావిలో నీరు పూర్తిగా అడుగంటక ముందే మోటార్లను నిలిపి వేశారు. అడుగున పాకుడు , చెత్త మినహా మరేమి లేదన్నారు. వాదన పెరిగింది.అందరి నోరూ మూయించేందుకు ప్రయత్నం సాగింది . ఆ సమయంలో మేము వారిపాలిట పంటి కింద రాయిలా మారాము. మేమక్కడ లేకపోతే ఏమి జరిగేదో ఊహించవచ్చు. రాజీ పడక, పట్టుబట్టి మొత్తం నీటిని బయటకు తోడేవరకూ విశ్రమించలేదు. జెడ్పీ చైర్మన్ దళితుడైనా మాకు మద్దతు పలుకలేదు. ఆఖరి ప్రయత్నంగా, తాడుకు ఇనుప కొక్కీలు బిగించి (పాతాళ భైరవి అంటారు ) అడుగున పాకుడు, చెత్తలో పట్టుదలతో గాలించగా గాలించగా బరువైన గోనె సంచి లాటిది ఇనుప కొక్కిలకు తగిలింది. చంద్రయ్యను చంపి, సంచిలోకి కుక్కి బావిలో పడేసారు. శవం అప్పటికే పాడైంది. కేసు అయ్యింది. కానీ సాక్షం చెప్పే ధైర్యం అక్కడ ఎవరికీ లేదు. కొంతకాలానికి కేసు ఆటకెక్కింది .

ఈ గుండాల గ్రామానికి పక్కనే వున్న అల్లవాడలో మరో సందర్భంలో డబుల్ మర్డర్స్ జరిగాయి. గ్రామ సిపిఐ కార్యదర్శి వెంకటయ్య, మరొకరిని బాణామతి చేస్తున్నారని నేరంమోపి చంపారు. ఆరోజు రాష్ట్ర పార్టీ నాయకులు కే. నారాయణ, టి. లక్ష్మినారాయణలు వచ్చారు. తర్వాత ఆ కేసులో హంతకులకు లైఫ్ పడి జైలుకు పోయారు. పార్టీకి అపుడు మండల నాయకులుగా ప్రభాకర్, ప్రభులింగం వున్నారు.

జనంసాక్షి

**పి శ్రీనివాసులు నాయుడు**
**సామాన్య ప్రజలతో కలసి పనిచేసిన కార్యకర్త**

# ప్రగతి వెలుగుల్లో తగ్గని పేదరికం

*78 సం"రాల స్వతంత్ర భారత్ లో కేంద్ర ప్రభుత్వం అవలంభించిన వ్యవసాయ' ఆర్థిక 'ప్రణాళిక' పారిశ్రామిక పెట్టుబడి 'ఉత్పత్తి' మార్కెటింగ్ సమాచార 'విదేశీవర్తకం' సాంకేతిక' పరిజ్ఞాన విధానాల వల్ల ధనికులు మరింత ధనవంతులై పేదవారు మరింత పేదరికంలోకి నెట్టి వేయబడి దేశంలో వివిధ వర్గాల ప్రజల ఆదాయాల్లో సంపదలో ఆర్థిక వ్యత్యాసాలు విపరీతంగా పెరిగాయి. ప్రపంచంలో 5 పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న ఇండియా 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థానానికి చేరుకుంటుందని ఎస్' అండ్' పీ గ్లోబల్ రేటింగ్ సంస్థ తాజాగా ప్రకటించడం గమనార్హం.*



జనంసాక్షి

**దంద్వ ఆర్థిక వ్యవస్థ**

3.6 లక్షల కోట్ల డాలర్ల స్థాయిలో వున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ పరిమాణం 2046 నాటికి 8 రెట్లకు పెరుగు తుందన్న నివేదికల అధ్యయనాలు వెల్లడించడం వినడానికి గొప్పలు చెప్పుకునే పరిస్థితిలో ఉన్నప్పటికీ మరోవైపు దేశంలో అట్టడుగు స్థాయిలో జీవిస్తున్న పేదల సంఖ్య ఆశించిన స్థాయిలో తగ్గని విచిత్ర స్థితి నెలకొనడం విచారకరం. దేశంలో ధంద్వ ఆర్థిక వ్యవస్థ అమల్లో వుంది. పేదలు ఉన్న జనాభా భారత్ ఐక్యరాజ్య సమితి ఇటీవల వెల్లడించిన తాజా నివేదిక ప్రకారం ప్రపంచ దేశాల్లో పేద ప్రజల జనాభా ఎక్కువగా భారతదేశంలోనే ఉన్నారని. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పేదలు ఉండగా అందులో 23.4 కోట్ల మంది భారతదేశంలోనే ఉన్నారనే విషయాన్ని తమ అధ్యయనంలో వెల్లడించింది. మన ప్రగతి వెలుగుల మాటున మగ్గిపోతున్న జీవితాలకు అద్దం పడుతుంది .ప్రజల ఆదాయాలు' జీవన ప్రమాణాల్లో మెరుగుదల అభివృద్ధికి సరైన కొల మాణాలు. జి' డి 'పిలో ఉన్నత స్థాయికి చేరుతున్న ఇండియా తలసరి ఆదాయం పరంగా 140 దేశాల కన్నా దిగువన ఉంది. ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం జనాభాలో ఒక శాతం చేతుల్లో40 శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది .ఆర్థిక ప్రగతి తో ప్రజ్వరిల్లుతున్న ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక అసమానతలు 'పేదరికం నిరుద్యోగం 'రూపుమా పడంలోప్రభుత్వం విఫలమైంది.

**తగ్గని దారిద్ర్యం**

సమాజంలో ఉన్నత వర్గాల సంపద ఆదాయం పెరుగుతూ ఉంటే దిగువ శ్రేణిలో వున్న వారి పరిస్థితి నానాటికి దిగజారిపోతుంది. ధనికులు మరీ ధనికులై పేదలు మరింత పేదరికంలోకి కుంగి పోతున్నారు. దారిద్ర్య రేఖ కింద జీవించే ప్రజల శాతం ఆశించిన మేరకు తగ్గలేదు.

**సంపద – కేంద్రీకరణ**

ఆర్థిక వ్యవస్థలో మొత్తం జాతీయ సంపద 71% జనాభాలో పై 10 శాతం కలిగి ఉన్నారు. ఇండియాలో 119మంది బిలియనీర్లు వున్నారు. వీరి సంపద పది ఏళ్లలో 10 రెట్లు పెరిగింది. మనదేశంలో రోజుకు 70 మంది కొత్తగా మిలియనీర్లు అవుతున్నారు. దేశంలో ఉత్పత్తి చేయబడిన73శాతం దేశంలో అత్యంత ధనవంతులైన1శాతంమందికి చేరింది. 670మిలియన్ పేదల సంపదలో కేవలం1 శాతం మాత్రమే పెరుగుదల సూచిస్తుంది. 5వ ఆర్థిక శక్తి భారత్ అమెరికా 'చైనా' జపాన్' జర్మనీ 'తర్వాత భారత్ జి'డి'పిలో దూసుకుపోతూ 5వ ఆర్థిక శక్తిగా ఎదుగు తున్నప్పటికి ప్రజల ఆదాయాలు 'సంపద' ఆర్థిక వ్యత్యాసాలు'ద్రవ్యోల్బణం' ప్రాంతీయ అసమానతలు పెరుగుతున్నాయి. హురూన్ ఇండియా వెల్లడి ఇటీవల హురూన్ ఇండియా సంస్థ దేశంలోని అత్యంత సంపన్నుల జాబితా విడుదల చేసింది. జూలై31 నాటికి దేశంలో కుబేరుల సంఖ్య 1539కి పెరిగింది. వీరి వద్ద పోగైన సంపద రూ" 159లక్షల కోట్లు . వీరి ఆస్తులు ఈ ఏడాది 46% వృద్ధి చెందాయి. దేశంలో 140 కోట్ల జనాభాలో ఆదాయ అసమానతలు' సంపద అసమానతలు 'ఆర్థిక వ్యత్యాసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఈ పరిస్థుతులు ఇలాగే కొనసాగితే సామాజిక అశాంతికి దారితీసే ప్రమాదం వుందని సామాజిక ఆర్థిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

**స్వదేశీ పాలన – ఆర్థిక అసమానతలు**

బ్రిటిష్ కాలం నాటి కంటే స్వదేశీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక 'ప్రణాళిక 'పారిశ్రామిక సేవల 'ఉత్పత్తి 'మార్కెటింగ్ ఉపాధి ' రవాణా ' సమాచార విధానాల వల్ల ఆర్థిక వ్యవస్థలో అసమానతలు పెరుగుతున్నాయి. వివిధ అభివృద్ధి నివేదికల ప్రకారం పరిశీలిస్తే దేశంలో1శాతం జనాభా చేతుల్లో40.01శాతం సంపద కేంద్రీకృతమై వుంది. వివిధ వర్గాల ఆదాయ' సంపద 'అసమానతలు పెరుగుతున్నాయి. వాస్తవిక ఆదాయం క్రమంగా పెరుగుతున్నపటికి ప్రజల ఆదాయాల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వం అనుసరించిన1991 ఆర్థిక సంస్కరణలే. 1991 కిముందు మన దేశ జి'డి'పి లో3శాతం వద్ద వృద్ధి ఆగిపోయింది. సంస్కరణల తర్వాత మన దేశ జి'డి'పి 6-8శాతం వృద్ధి రేటు పెరిగింది. ఈ కాలంలో అతి తక్కువ శాతం జనాభాలో గరిష్ఠ సంపద పెరిగింది. ఇదే కాలంలో ప్రభుత్వం ఆర్థిక అంతరాలు తగ్గించే చర్యలు తీసుకోలేదు. ఆర్థిక వ్యవస్థలో ఉపాధి రహిత ఉత్పత్తి ఉత్పాదకత 'నిరుద్యోగం పెరిగి ఆర్థిక ఆదాయ అసమానతలను తీవ్రతరం చేశాయి.

**దంద్వ ఆర్థిక విధానాలు**

దేశంలో జరిగిన గణనీయమైన ప్రగతి వల్ల సుమారు 25 కోట్ల మంది కఠిన పేదరికం నుండి విముక్తి పొందారని" నీతి అయోగ్" చర్చా పత్రం లో ప్రకటించడం జరిగింది. 5 శాతంకంటే తక్కువ మంది భారతీయులు పేదరికంలో ఉన్నారనినీతి ఆయోగ్ సి' ఇ 'ఓ పేర్కొన్నారు. ఒక వైపు 81కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వమే ఉచితంగా ఆహారధాన్యాలు పంపిణి చేస్తుంది. ప్రభుత్వానికి వచ్చే రాబడి లెక్కల మీధ ఆధారపడి పేదరికాన్ని లెక్కించడం సరైంది కాదు. నాణ్యమైన విధ్య వైద్యం 'ఆరోగ్యం తాగునీరు పౌష్టికాహారం మున్నగు అంశాలు సామాన్యులకు అందుబాటులో ఉన్నాయా? లేదా అంశాల్ని పరిశీలించాలి.

అందుబాటులో లేని ప్రజారోగ్యం ప్రభుత్వ ఆసుపత్రులు సిబ్బంది కొరత' మౌలిక వసతుల కొరత 'బెడ్స్ కొరత 'మందుల కొరతతో కునారిల్లుతున్నాయి. పేద వర్గాల ప్రజలకు కనీస వైద్య సేవలు అందుబాటులో లేక పోవడం వల్ల ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు ఆశ్రయించ వలసి వస్తుంది. ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేక అప్పుల పాలై ఆర్థిక భారాన్ని మోయలేక ఉన్న ఆస్తులను అమ్ముకొని పేదలు పేదరికంలోకి నెట్టి వేయబడుతున్నారు. లోపించిన సమతుల ఆహారం దేశంలో 15- 49 ఏళ్ల వయసులోనే స్త్రీలలో57 శాతం పురుషుల్లో 25 శాతం రక్త హీనతతో బాధపడుతున్నారని "జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే "పేర్కొంది. 5ఏళ్ల లోపు పిల్లలు పౌష్టికాహార లోపంతో ఆరోగ్యపరంగా ఎదుగుదల లోపించింది. ఐ'రా'స ఆహార వ్యవసాయ సంస్థ(ఎఫ్' ఎ 'వో')లిపరిశీలన ప్రకారం 74.1% భారతీయులు పోషకాహారాన్ని పొందలేని నిస్సహాయ పరిస్థితుల్లో బతుకులు వెల్లదీస్తున్నారని అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి. ఎఫ్ 'ఎ 'వో ఆహార భద్రత పోషణ 2023 నివేదిక ఈకతోర వాస్తవాన్ని వెల్లడించింది. ఆహార ద్రవ్యోల్బణం' చాలీ చాలని ఆదాయాలు ' పేదరికం కోరల్లో చిక్కుకున్న కుటుంబాల దీన స్థితిని అద్దం పడుతుంది. పోషకాహార లోపం బాల భారతాన్ని శక్తిహీనం చేస్తూందనే వాస్తవాన్ని బయటపెట్టింది. దేశ వ్యాప్తంగా 6 నుంచి 23వ నెలల వయసు లోని చిన్నారుల్లో 77% వైవిధ్య భరితమైన పోషకాహారానికి నోచుకొని పరిస్థితులు ఉన్నాయని పరిశోధనల్లో తేలింది.

**వ్యాధినిరోధక శక్తి – శిశుమరణాలు**

పోషకాహార లోపం వల్ల వ్యాధినిరోధక శక్తి తగ్గి 54 శాతం వ్యాధులు ప్రభులుతున్నాయని జాతీయ పోషకాహార సంస్థ నిపుణులు పేర్కొన్నారు. ఎయిమ్స్ ప్రచురించిన మెడికల్ జర్నల్లో దేశంలో 6 నుండి 23నెలల పిల్లల్లో మూడోవంతు మంది మరణాల ముప్పును ఎదుర్కుంటున్నారని పేర్కొంది. రాష్ట్రాలు పోషకాహారం కొరత రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర 'ఉత్తరప్రదేశ్' మధ్యదేశ్ గుజరాత్ 'రాజస్థాన్ తో పాటు మొత్తం8 రాష్ట్రాల్లో80శాతం మంది పిల్లలకు నిర్దేశిత పోషకాహారం లభించడం లేదు.తెలంగాణ' ఎ'పితో సహా 12 రాష్ట్రాల్లో పోషకాహారం లభించని పిల్లల సంఖ్య 70-80శాతం మధ్యలోఉంది. సమగ్ర శిశు అభివృద్ధి పథకం అమలౌతున్నప్పటికి పిల్లల్లో పోషకాహారం లోపం దేశ ప్రగతికి ప్రతిభంథకమన్న 15 వఆర్థిక సంఘం హెచ్చరిక పాలకులకు కనువిప్పు కావాలి.

**ఐ'రా'స సుస్తిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి**

మానవ వనరుల అభివృద్ధి ఆశించిన మేరకు ప్రగతి లేదు. ఐక్యరాజ్య సమితి జనసంక్షేమానికి 17 సుస్థిరాభి వృద్ధి లక్ష్యాలను నిర్దేశించింది చాలా లక్ష్యాల సాధనలో భారత్ వెనుకబడి వుంది. పెరుగుతున్న వినియోగ వ్యయానికి తగినట్లు ఆదాయాలు పెరుగడం లేదు. "ప్రదర్శన ప్రభావానికి" గురైన ప్రజలు ఎక్కువ ఖర్చులు చేస్తూ అప్పుల పాలవుతున్నారు. అనేక కుటుంబాలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాయి.ఐ'రా'స'పేర్కొన్న సుస్తిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలి.

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చేతి వృత్తులు ఆధునికీకరణ**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టికి ఆర్థిక స్వాలంభనకు ఆయువు పట్టైన చేతి వృత్తుల ఉత్పత్తులకు గిరాకీ తగ్గడం వల్ల చేతివృత్తులు కుదేలైనాయి. చేతి వృత్తులు ఆధునీకీకరణకు నోచుకోక పోవడం వల్ల వీటిపై ఆధారపడి జీవించే వారు ఇతర రంగాలకు వలస వెళ్ళుచున్నారు. ప్రభుత్వం చేతి వృతుల ఆధునికీకరణకు అధునాతన 'సాంకేతికతను అందించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే చేతివృత్తులపై ఆధారపడిన వారి జీవితాలలో ఆర్థిక వెలుగులు తేవడానికి సమగ్ర కార్యాచరణ వ్యూహాలను అమలు చేయాలి. యువత నైపుణ్యాభివృద్ధి జనాభాలో 60 శాతంవున్న యువతలో చదువుకు తగిన నైపుణ్యాలు లేవు. ఉపాధి పొందే స్థితిలో లేకపోవడం వల్ల నిరుద్యోగం వారి పాలిట శాపంగా పరిణమించింది. ప్రభుత్వం విద్యార్థి దశ నుండే విద్యార్థులకు ఎర్న్ వైల్ లెర్న్ విద్యావిధానాన్ని అమలు చెయ్యాలి. చదువుకునే రోజుల్లోనే విద్యార్థుల్లో పని పట్ల శ్రద్ధ ఆసక్తి పెంచి స్వశక్తితో స్వయం ఉపాధి అవకా శాలు కల్పించుకునే పరిస్థితులు సృష్టించి యువత ఉపాధిని సృష్టించే శక్తిగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించే వ్యవస్థను నిర్మాణం చెయ్యాలి.

జనంసాక్షి

**వనరుల అభిలషణీయ వినియోగం**

దేశంలో లభించే సహజ వనరుల అభిలషణీయ వినియోగానికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి. పర్యావరణ హిత 'పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడే పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలి. పేదరికం 'నిరుద్యోగం ' ఆర్థిక అసమానతలు 'లింగ వివక్ష' వేతన వివక్ష 'ప్రాంతీయ అసమానతల కట్టడి 'విధ్య' వైద్య 'పోషకాహార సౌకర్యాల కల్పనకు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి సకాలంలో వ్యయం చేసి నైపుణ్యాల వృద్ధి యువత మహిళా సాధికారిత సంక్షేమ కార్యక్రమాలకు గ్రామీణ ఉపాధి కల్పన పథకాల సమర్థ అమలు. ప్రజల జీవన ప్రమాణాలను తలసరి ఆదాయాల పెరుగుదల' ఆహార ద్రవ్యోల్బణ కట్టడి' సమగ్ర శిశు అభివృద్ధి పథకంలో జరుగుతున్న లోపాలనుఅరికట్టాలి.మెరుగైన మానవ వనరుల అభివృద్ధికి ప్రాధాన్యతలు ప్రజ్వరిల్లితేనే 2030 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా భారత్ ప్రగతి వెలుగుల్లో ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని ఆశిద్దాం.

### వ్యవసాయ రంగం-గిట్టుబాటు ధరలు

వ్యవసాయ రంగంలో పెట్టుబడికి తగిన గిట్టుబాటు లేక రైతులు వ్యవసాయ రంగం నుండి నిష్క్రమించి పట్టణాలకు వలస పోతున్నారు. కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక మధ్యవర్తుల దళారీల మోసాలకు బలై ఆర్థికంగా కుదేలై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు రాజ్యమేలుతున్నాయి. రైతులకుమార్కెట్లో గిట్టుబాటు ధరలు కల్పించాలి. రైతులు తాము చేసిన ఉత్పత్తులకుతామే ధరలు నిర్ణయించుకునే వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలు ప్రవేశపెట్టాలి.



**నేదునూరి కనకయ్య**
**రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక కరీంనగర్,**
**9440245771**





## భూ రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కరించాలి

### కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26 (జనం సాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొన్ని సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సర్వేనెంబర్ 58 నుండి 226 వరకు రిజిస్ట్రేషన్లు చేయకుండా సబ్ రిజిస్టర్ నిలిపివేయడాన్ని ఆయన ప్రశ్నించారు. అన్ని పత్రాలు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ ను చేయకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రెవిన్యూ మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దుర్గారావు, అప్పారావు, వెంకటరమణ, ఓబుల్ రెడ్డి, సత్యం, వర్షా రెడ్డి, రాజేష్, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## మునిపల్లి పిహెచ్‌సిని సందర్శించిన గ్లోబల్ అసోసియేషన్ బృంధం

**మునిపల్లి,అక్టోబర్ 26(జనం సాక్షి):**

మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్లోబల్ అసోసియేషన్ అఫ్ ఫిజిసియన్స్ ఇండియన్ ఆర్గనైజషన్ బృందం శనివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా గ్లోబల్ అసోసియేషన్ అఫ్ ఫిజిసియన్స్ ఇండియన్ ఆర్గనైజషన్ అధ్యక్షులు డాక్టర్ సుంకు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మునిపల్లి పిహెచ్ సికి అవసరమైన ల్యాబ్ పరికరాలను అందిస్తామన్నారు.ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వడానికి ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాల రెడ్డి,ఎఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్, పాండు నాగమణి, మహేష్, నరేష్, యాదయ్య, వీరన్న తదితరులున్నారు.

# ప్రైవేట్ క్లినిక్‌లపై దాడులు..!

- జిల్లాలో విచ్చలవిడిగా నకిలీ డాక్టర్ల వైద్యం
- నిద్ర మత్తులో వైద్య ఆరోగ్యశాఖ
- 20 మంది నకిలీ డాక్టర్లపై కేసులు
- క్లినిక్‌ను మూసుకొని పరారీ అయిన నకిలీ డాక్టర్లు







**వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్26 (జనం సాక్షి):**

వచ్చిరాని వైద్యంతో.. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ డాక్టర్లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బోర్డు బృందాలు ఆకస్మికంగా దాడులు నిర్వహించాయి. వారి దాడుల్లో భయంకరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఎలాంటి అర్హత సర్టిఫికెట్ లేకున్నా కొక్కొల్లుగా నకిలీ డాక్టర్లు మార్కెట్లో చలామణి అవుతున్నట్లు గుర్తించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నట్లు గుర్తించారు. ప్రైవేట్ ఆసుపత్రులు క్లినిక్లపై దాడులు జరుగుతున్నట్లు తెలుసుకున్న నకిలీ డాక్టర్లు క్లినిక్ మూసివేసి పరుగులు తీశారు. ఈ దాడులు ఎక్కడో జరగలేదు. స్పీకర్ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా పరిగి తాండూర్ వికారాబాద్ మొయినాబాద్ ప్రాంతాల్లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బోర్డ్ బృందాలు జట్లుగా విడిపోయి ఏకకాలంలో ప్రైవేట్ ఆసుపత్రులు క్లినిక్లపై సామూహికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 20 మంది నకిలీ డాక్టర్లను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. మరి కొంతమంది నకిలీ డాక్టర్లు ప్రైవేట్ ఆస్పత్రులను క్లినిక్లను మూసివేసి రోడ్లపై పరుగులు తీశారు. వారి క్లినిక్లను ఆసుపత్రులను సీజ్ చేశారు. ఈ ప్రాంతాల్లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బోర్డ్ బృందాలు దాడులు నిర్వహిస్తున్నట్లు ముందస్తు సమాచారం తెలుసుకున్న అనేకమంది నకిలీ డాక్టర్లు క్లినిక్లను ఆసుపత్రులను పరారీ అయ్యారు. మూసి ఉన్న క్లినిక్ ఆస్పత్రుల వివరాలను మెడికల్ కౌన్సిల్ బృందం సేకరించి తదుపరి చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేసింది. వారి దాడుల్లో భయంకరమైన నిజాలు వెలుగులోకి వచ్చాయి .ఎలాంటి అర్హత సర్టిఫికెట్లు లేకున్నా దర్జాగా ఆసుపత్రులు క్లినిక్లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు వైద్యం చేస్తున్నారు. ఆసుపత్రులు క్లినిక్ల నిర్వహణ కోసం ఎలాంటి అనుమతులు లేవు. కానీ నకిలీ డాక్టర్లు ఆసుపత్రులు క్లినిక్లలో బెర్తులు ఏర్పాటు చేయడం. సొంతగా ల్యాబ్ ఏర్పాటు చేసుకోవడం. ఫార్మసీ ఏర్పాటు చేసి దర్జాగా వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. ఈ క్లినిక్లు ఆసుపత్రులు నడుపుతున్న నకిలీ డాక్టర్లు కొందరు ఎంబిబిఎస్ పట్ట పొందినట్లు నకిలీ సర్టిఫికెట్లను సృష్టించి పేద ప్రజలకు వచ్చిరాని వైద్యం అందిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందాలు జరిపిన దాడుల్లో తేలింది. అనుమతులేని క్లినిక్లు ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో ఏర్పాట్లు చేసి వైద్యం అందిస్తున్నారు. నకిలీ డాక్టర్లు కనీస విద్యార్హత లేకుండా వైద్యం అందించడం గమనార్హం. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైద్య బృందం గుర్తించిన నకిలీ డాక్టర్లలో కనీస విద్యార్హత ఏడవ తరగతి వరకు కూడా చదువుకోని వారు డాక్టర్లుగా చలా మణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు గుర్తించారు. ఫార్మసీ బెర్తులు ల్యాబ్‌లతో చికిత్స పేరును వ్యాధిగ్రస్తుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేసినట్లు గుర్తించారు. వికారాబాద్ పరిగి తాండూర్ మొయినాబాద్ ప్రాంతాల్లో తెలంగాణ వైద్య మండలి నాలుగు బృంధాలుగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీంతో జిల్లావ్యాప్తంగా నకిలీ డాక్టర్లు అప్రమత్తమయ్యారు. మూడు ప్రాంతాల్లో దాడులు నిర్వహిస్తే 20 మంది నకిలీ డాక్టర్లు వెలుగులోకి వచ్చారు. జిల్లావ్యాప్తంగా దాడులు నిర్వహిస్తే ఇంకా ఎంతమంది నకిలీ డాక్టర్లు ఉన్నారో అనే సందేహాన్ని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బోర్డ్ అనుమానం వ్యక్తం చేసింది. నకిలీ వైద్యుల సెంటర్ లపై తనిఖీలు నిర్వహించి అర్హత లేకుండా వైద్యం చేస్తూ చట్ట విరుద్ధంగా ఆశాస్త్రియంగా ఆంటిబయోటిక్స్ స్టేరోయిడ్స్ వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ వైద్యులు ఆర్ఎంపి పీఎంపీ లను గుర్తించి తగు ఆధారాలు, ఉపయోగిస్తున్న మందులని సేకరించారు. ఈ 20మంది నకిలీ వైద్యుల పైన జాతీయ మెడికల్ కౌన్సిల్ చట్టం 34,54 ప్రకారం కేసు వేయనున్నట్లు వీరికి సంవత్సరం జైలు శిక్షతో పాటు 5 లక్షల వరకు జరిమానా వేసే అవకాశం ఉంది. వైస్ చైర్మన్ డా శ్రీనివాస్ తెలియ చేశారు. ఆర్ఎంపి పిఎంపిలు వైద్యులు కారని వారు అర్హతకి మించి ఆశాస్త్రియ వైద్యం చేస్తున్నారని ఇటువంటి నకిలీ వైద్యుల అందరిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సెంటర్‌లని క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం సీజ్ చేయాలనీ వికారాబాద్ జిల్లా వైద్యధికారికీ సిఫార్సు చేయనున్నట్లు చైర్మన్ డా మహేష్ కుమార్ తెలియచేసారు. జిల్లా వ్యాప్తం గా నకిలీ డాక్టర్లు విచ్చల విడిగా క్లినిక్ ఏర్పాటు చేసు కొని ల్యాబ్లు ఫార్మసీలు ఏర్పా టు చేసి వైద్య సేవలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ వికారాబాద్ జిల్లా అధికారులు నిద్రమత్తులో ఉన్నారు. ఇప్పటివరకు జిల్లాలో వారు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. నకిలీ డాక్టర్లు చేసిన వైద్యం వలన ఎవరైనా క్లినిక్‌లో మృతి చెందితే తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకుంటున్నారు. లేకపోతే నకిలీ డాక్టర్లు మధ్యవర్తుల ద్వారా మృతి చెందిన వాదిత కుటుంబాలతో ప్రాణం ఖరీదు కట్టి రాజి చేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరిగాయి. అయినా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల్లో మార్పు రాలేదు. నకిలీ డాక్టర్లు ఇచ్చే హై డోస్ ఇంజక్షన్ల వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు సకాలంలో మంచి ఆస్పత్రికి చేరితే అక్కడి డాక్టర్లు ఇచ్చిన చికిత్స వల్ల బతికి బట్ట కడుతున్నారు. ఇవి నిత్య కృతమయ్యాయి. ప్రతి క్లినిక్ నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ముడుపులు అందుతున్న కారణంగానే అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులు క్లినిక్లలో తనిఖీలు నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా డెంగీ మలేరియా టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు విజృంభించడంతో ఆర్ఎంఎ, పిఎంపి నకిలీ డాక్టర్ల పంట పండుతుంది. ఈ తనిఖీలలో టీజీఎంసీ అకాడమిక్ కమిటీ చైర్మన్ డా ఆనంద్, సభ్యుడు డా విష్ణు, డా ఇమ్రాన్ అలీ, కో అప్ట్ సభ్యులు డా ఫణి, డా అరుంధతి సాయి,డా విజయ్, డా రాజీవ్, వికారాబాద్ ఐఎంఎ జిల్లా అధ్యక్షులు డా సాధు సత్య ప్రసాద్ సెక్రటరీ డా శ్రీకాంత్, డా మధుసూదన్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్‌గా వీర్లపల్లి శంకర్

- రాజకీయాల్లో అజాత శత్రువుగా గుర్తింపు
- పనుల్లో పట్టు వదలని విక్రమార్కుడు
- శంకర్ నియామకం పట్ల సర్వత్ర హర్షం



**నందిగామ అక్టోబర్ 26( జనంసాక్షి)**

కృషి ,పట్టుదల, తెగింపు, తెగువ, అచంచలమైన ఆత్మవిశ్వాసం, అంతకుమించిన ధైర్యం, సహాయం చేసే దాన గుణం ఉన్న షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్‌గా నియమించడం పట్ల నందిగామ మండల ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంతటి కష్టసాధ్యమైన పనిని అప్పగించిన పట్టు వీడని విక్రమార్కుడిలా పనిచేసే తత్వం ఆయనకే సొంతం. అందుకే జనం నచ్చిన జననేతగా ఎదిగారు. చాలీచాలని నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆయన కుటుంబానికి పెద్ద దిక్కుగా మారి తల్లికి ఆసరాగ నిలిచి చెల్లెళ్లను చదివించి ఉన్నతులుగా తీర్చిదిద్ది పెళ్లిళ్లు చేసిన ఘనత ఆయనకే చెల్లింది. చిననాటి మిత్రులు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ గౌడ్, సట్టి వెంకటరెడ్డి సహకారం మరువలేదా మరువలేనిదని అంటారు. డబ్బు విలువ తెలిసిన ఆయన.విలాసాలకు, వినోదాలకు దూరంగా ఉంటారు. నందిగామ హైస్కూల్లో చదివిన ఆయన విద్యార్థి దశలోస్కూల్ ఫస్ట్, గణిత శాస్త్రంలో మేటి, ఎంతటి కష్టమైన లెక్క అయినా చేసేవారు. తన రాజకీయ గురువు రాందేవ్ రెడ్డి ద్వార రాజకీయ ఓనమాలు నేర్చుకున్నారు. షాద్నగర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన ఆయన హైదరాబాద్ సిటీ కాలేజీలో బిఎ డిగ్రీ పూర్తి చేసి రాజకీయాల్లో చురుకైన కార్యకర్తగా ఎదిగి వీర్లపల్లి సర్పంచ్‌గా గెలుపొందారు. మూడు పర్యాయాలు ఉమ్మడి మండలాలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. తాను సర్పంచ్‌గా ఉన్నా రోజుల్లో తన రాజకీయ గురువు ఎమ్మెల్సీ కీ.శే రాందేవ్ రెడ్డిని ఒప్పించి నిలువ నీడలేని నిరుపేదలకు భూములు ఇప్పించి ఇండ్లు కట్టించారు. కష్టాల్లో, నష్టాల్లో ఆపదలో, సాపదలో తన తలుపు తట్టిన వారికి నేనున్నా అంటూ కొండంత ధైర్యం ఇచ్చిన శంకర్ జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. తనకు అప్పగించిన పనిని నెరవేర్చే కార్యసాధకుడిగా జనంలో గుర్తింపు పొందారు. ఆ జనమే ఆయనను కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేగా గెలిపించింది. అభివృద్ధి..సంక్షేమం రెండు కళ్ళుగా భావించిన ఆయన ఎల్లవేళలా షాద్నగర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం మొదలెట్టారు. శిథిలావస్థలో ఉన్న ఆ కళాశాలను అన్ని హంగులతో పున:ర్మించడానికి పట్టుదలతోముందుకొచ్చారు. తెలంగాణా ఉద్యమనేత ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ,మాజీ ఎమ్మెల్యేలు భీష్మ కిష్టయ్య, బక్కని నర్సింలు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో పాటు బిజెపి, బిఆర్ఎస్ ,బిఎస్పి, సిపిఎం, సిపిఐ పార్టీల నేతలు,స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సమక్షంలో శంకుస్థాపన చేయడం చరిత్రలో సువర్ణ అధ్యాయం. తెలంగాణా సర్కార్లో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ గా విద్యావంతుడైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను సీఎం రేవంత్ రెడ్డి నియమించడం పట్ల నందిగామ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మియాపూర్ డివిజన్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా



### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, అద్భుతంగా తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు డివిజన్ పరిధి కృషి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణపు పనులను కాలనీ వాసులతో కలసి శనివారం జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కృషి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించినటువంటి సి.సి రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలసి పరిశీలించడం జరిగిందని, కృషి నగర్ కాలనీ అవృదికి కృషి చేస్తామని భరోసాని వ్యక్తం చేశారు. కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, సిసి రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను కోరారు. రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని ఆశ భావం వ్యక్తంచేశారు. కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాలనీవాసులకు ఆయన హామీని ఇచ్చారు. రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని కార్పొరేటర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు చిలుకూరి శ్రీనివాస్, వంశి క్రిష్ణారెడ్డి, పాపిరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ ఫామ్ సాగుపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్

**సిద్దిపేట బ్యూరో అక్టోబర్ 26 (జనంసాక్షి)**

సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపై శనివారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన మరియు ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారుల శిక్షణ మరియు సాగుపై అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు రైతుల గుర్తింపు, మొక్కలు నాటడం, ఎరువుల యాజమాన్యం, వ్యాధి తెగుళ్ల నివారణ, అంతర్ పంట సాగు మరియు పంటకోత పద్దతులు, ప్రభుత్వం ద్వారా వారికి కల్పిస్తున్న సబ్సిడీ మరియు డిఆర్డిఓ ద్వారా అందించే ప్రోత్సాహం గురించి సంపూర్ణ సమాచారాన్ని మొదటగా అధికారులు అవగతం చేసుకోవాలని, అనంతరం రైతు సాగు సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి దిశగా కృషి చేయాలన్నారు. ఆయిల్ పామ్‌తో పాటు అంతర్ పంట సాగు కూడా జరిగేలా చూడాలని వాటికి సంబంధించిన నివేధికను ప్రతి నెల పంపించాలని పేర్కొన్నారు ప్రగతిని సాదించడంలో అధికారులు ఎవరైన నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించినట్లయితె వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్యా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాధిక, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాస్త్రవేత్త సుబ్బారావు, వ్యవసాయ, ఉద్యాన, ఆయిల్ ఫెడ్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు సేవకే పోలీస్ శాఖ ఎప్పుడు సిద్ధం




**తూప్రాన్ అక్టోబర్ 26 (జనంసాక్షి):**

ప్రజల సేవకే పోలీసు శాఖ ఉంటుందని ఎప్పుడు ఎవరికి ఎలాంటి అవసరం వచ్చిన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదును బట్టి చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ కృష్ణ ఎస్సై శివానందంలు తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ నిర్వహించిన సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై చట్టంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎవరైనా బాధితులు పోలీస్ స్టేషన్లకు సహాయార్థమై వచ్చినప్పుడు వారి నుండి ఫిర్యాదు తీసుకుంటామని సమగ్ర విచారణ చేసిన తర్వాత కేసులు బట్టి కేసులు నమోదు చేసి నిందితులను కోర్టుకు పంపిస్తామని తెలిపారు. భార్య భర్త కోడలు ఇతర గొడవలపై ఫిర్యాదులను తీసుకొని సమగ్ర విచారణ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పంపించేస్తామని తెలిపారు విద్యార్థులను ఎవరైనా ఆకతాయిలు వేదించిన తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని వారి పేరును గోపియంగా ఉంచి వేధించిన వ్యక్తికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తామని అలా వినని కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే ఫైర్ వారికి సమాచారం ఇస్తామని మంటలు ఆర్పేందుకు తమ శాఖ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. కానిస్టేబుల్ నిర్వహణ ఈఎస్ఐ ఎస్ఐ సిఐడిఎస్పి నిర్వహించాలని విధులపై వారికి అవగాహన కల్పించారు. తుపాకీలు పనితీరుపై ఒక్కో వెపన్‌పై వివరణ ఇచ్చారు. పోలీస్ శాఖ 24 గంటలు ప్రజాసేవకే అంకితంపై ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి శాఖ పరంగా కృషి చేస్తామని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కంగ్టి అక్టోబర్ 26 (జనంసాక్షి)**

కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామం, జంగి(కే) గ్రామాలలో ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే మా ప్రభుత్వ ధ్యేయమని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఐకేపీ అధికారులు, మల్లా రెడ్డి మండల అధ్యక్షులు, మనోహర్, బలప్పా, పెద్ద మల్ల రెడ్డి, మనోహర్ మాజీ సర్పంచ్, కృష్ణా రెడ్డి, వీరేశం, అమీద్ డాక్టర్,ఆకుల రాములు, గుండె రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి పెద్ద కాపు,బాగా రెడ్డి, వెంకట్ రావు పాటిల్, సునీల్ పాటిల్, కాజా సాబ్, అషన్న, మశ్నప్ప, తుకారాం, చంద్రన్న పాల్గొన్నారు.

## మహిళా శక్తి కార్యక్రమాల లక్ష్యాన్ని అధిగమించాలి



### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమాల లక్ష్యాన్ని అధిగమించాలని జిల్లా కలెక్టర్ సిక్త పాట్నాయక్ సూచించారు.శనివారం కలెక్టర్ కార్యాలయం చాంబర్లో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి శాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.మహిళా శక్తి, ఇనిస్టిట్యూషన్ బిల్డింగ్, బ్యాంకు లింకేజ్, సోషల్ సెక్యూరిటీ, శ్రీనిధి, ఎంటర్ప్రైజెస్, తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుట్టు కేంద్రాలలో రెండవ దశ స్కూల్ డ్రెస్ 100% కుట్టడం పూర్తి చేయాలన్నారు. అలాగే వరి ధాన్యం కొనుగోలుపై చర్చించారు. జిల్లాలోని ముందుగా నిర్ణయించిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. మద్దూర్ నారాయణపేటలలో బ్యాంకు లింకేజీ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్ని గ్రూపులు ఉన్నాయని అడిగారు వచ్చేవారం వరకు ఎలాంటి పెండింగ్ పనులు లేకుండా అన్ని పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయని ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల ప్రశ్నించగా ఈ నెల 28 న జిల్లాలోని మక్తల్, ఊట్కూర్ లో రెండు క్యాంటీన్లను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిపిఎంలు తెలిపారు. నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ట్రైని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో డిఆర్డిఏ మొగులప్ప, అడిషనల్ డిఆర్డిఏ అంజయ్య, డిపిఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | ఆదివారం 27 అక్టోబర్ 2024

# మత్స్యకారులు ఆర్థికంగా బలపడాలి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్
- ఐదు లక్షల చేప పిల్లలు పంపిణీ చేసిన మంత్రి
- శనిగరం గెస్ట్ హౌజ్ పునరుద్ధారణకు కృషి చేస్తా



**కోహెడ అక్టోబర్ 26:(జనంసాక్షి):**
మత్స్యకారులు ఆర్థికంగా బలపడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని శనిగరం గ్రామంలో గల ప్రాజెక్టులో ముదిరాజ్ కులస్తులకు పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య తో కలిసి ముదిరాజ్ కులస్తులకు ఉచితంగా ఐదు లక్షల చేప పిల్లల ను చెరువు లోకి వదిలారు .అలాగే గతంలో చేప పిల్లలు పంపిణీ చేసిన వారికి వెంటనే బకాయిలను చెల్లిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. నీటి సౌకర్యం ఉన్నచోట చేప పిల్లలను ప్రతి ఒక్కరూ పెంచుకోవచ్చని ఆయన అన్నారు. రాజీవ్ రహదారి దగ్గరలో ప్రతిపాదనలు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే గెస్ట్ హౌస్ పునరుద్దరణకు కృషి చేస్తానని అన్నారు. పశు సంపద, మత్స్య సంపద, కోళ్ల పరిశ్రమల ద్వారా లబ్ధి పొందాలని మంత్రి సూచించారు. ఎవరైనా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులకు కూడా చేపలు పెంచేందుకు అవకాశం ఉందని దానిని రైతులు కూడా సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. యంగ్ ఇండియా ద్వారా కులవృత్తుల వారికి ప్రోత్సాహం కల్పిస్తుందని అందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు కూడా చేపలు పెంచేందుకు అవకాశం ఉందని వారు కూడా చేపలు పెంచుకునేందుకు సువర్ణవకాశమని అన్నారు. కాలువల ద్వారా ప్రతి గ్రామానికి నీటిని పంపిణీ చేస్తామని మంత్రి అన్నారు. అలాగే డబుల్ రోడ్డు వచ్చిన దగ్గర రోడ్డుకి ఇరువైపులా మొక్కలు నాటి చెట్లు పెంచాలని సూచించారు. ఇతర దేశాలలో పనిచేయాలనుకునేవారు త్వరలోనే డ్రైవింగ్, హాస్పిటల్ తదితర వాటిపై ఆసక్తి ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మణు చౌదరి, డీఎఫ్ఓ డైరెక్టర్ శంకర్ రాథోడ్, తహసిల్దార్ సురేఖ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య, ఉమ్మడి జిల్లా నాయకులు బస్వరాజు శంకర్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి, నాయకులు బండిపెల్లి నారాయణ గౌడ్, పాము శ్రీకాంత్, బందెల బాల కిషన్, మాజీ సర్పంచులు శెట్టి సుధాకర్, దుర్గా రెడ్డి, గోరిట్యాల లక్ష్మణ్, దొమ్మాట జగన్ రెడ్డి, రవీందర్, సోషల్ మీడియా కన్వీనర్ రఫీ, యువత నాయకులు దూలం శ్రీనివాస్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు చింతకింది శంకర్, ఉపాధ్యక్షులు గూడ స్వామి, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులు ముదిరాజ్ సంఘ నాయకులు,సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సతీష్ కుటుంబాన్ని ఆదుకుంటాం..!

## కుటుంబ సభ్యులకు సిఎం రేవంత్ భరోసా



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
కాంగ్రెస్ నాయకుడు సతీష్ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం నారాయణపేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు స్వర్గీయ సతీష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సతీష్ తల్లిదండ్రులు, భార్యా పిల్లలతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా మద్దూర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు సతీష్ ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా మద్దూరుకు చేరుకొని సతీష్ స్వగృహంలో నిర్వహించిన దశ దినకర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. సతీష్ కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ భార్య సంగీత తన ఇద్దరు కుమారులు వీరేష్, ఆదిత్య ల ఉన్నత చదువులకు సాయం చేయాలని సీఎం ను కోరగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారు. జాతీయస్థాయిలో వాలీబాల్ పోటీలలో ప్రతిభ చాటిన సతీష్ తమ్ముడు మణికంఠ తనకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశం ఇప్పించాలని రెజూమ్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేయగాపరిశీలించాలని కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి ని సీఎం ఆదేశించారు. అలాగే సతీష్ సోదరి వీరమణి బిడిఎస్ పూర్తి చేసిన తన కొడుకుకు ఉద్యోగ అవకాశం కల్పించాలని సీఎం కు విన్నవించారు. సతీష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని



సీఎం భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమానరుల, జోగులాంబ గద్వాల జోన్ -7 డిఐజి ఎల్ఎస్. చౌహాన్ , జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, మద్దూరు జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపు ఉపసమహరించుకోకుంటే పోరాటాలకు సిద్ధం..!

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

**హుస్నాబాద్ అక్టోబర్ 26 (జనంసాక్షి):**



విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే, ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించి, పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని, అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ విద్యుత్ చార్జీలను పెంచడం శోచనీయమని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. 200 యూనిట్లు దాటితే ప్రస్తుతం ఉన్న రూ.10 ఫిక్స్డ్ చార్జీలను, రూ.50కి పెంచాలని డిస్కమ్లు ప్రతిపాదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇదేనా పేదలకు ఇచ్చే గృహలక్ష్మిపై రేవంత్ రెడ్డి సర్కారుకు ఉన్న చిత్తశుద్ధి అని ఎద్దేవా చేశారు. ఆచరణకు అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కొరతను సృష్టించడమే కాకుండా, కరెంటు కోతలకు తోడు విద్యుత్ ఛార్జీలను పెంచడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదని రాష్ట్రాన్ని పరుగులు పెట్టించే రథచక్రం అని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి, మిషన్ భగీరథ కు రూ.1200 కోట్లను సబ్సిడీ ఇచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. విద్యుత్ చార్జీల పెంపును ప్రజలు చైతన్యవంతులై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండ కట్టాలని తీవ్రంగా వ్యతిరేకించాలని, తిరగబడి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.

# మెదక్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి):**
మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి శాఖల వారీగా మౌలిక వసతుల కల్పనపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపరిచేందుకు శాఖల వారీగా ప్రతిపాదనలు తయారు చేయడంపై ఇరిగేషన్, ఆర్ అండ్ బి, దేవాదాయ, వైద్య, మున్సిపాలిటీ, టూరిజం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని మెదక్ జిల్లా శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా అభివృద్ధిపై శాఖల వారీగా ప్రతిపాదనలు తయారుచేసి అందించిన పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని సూచించారని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధిపై



ప్రతిపాదన సిద్ధం చేసే దిశగా చర్చిస్తున్నట్లు చెప్పారు.మెదక్ ఎంట్రన్స్ లో వెల్కమ్ బోర్డు సరికొత్త ఆలోచనలతో మెదక్ అంటే మెతుకు సీమ బియ్యం గింజ బ్యాక్ గ్రౌండ్ వచ్చే విధంగా చూపరులను ఆకట్టుకునే విధంగా తయారు చేయించాలన్నారు, యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ సెంటర్లో కుక్కల,కోతులజంతు జనన నియంత్రణ చర్యలు చేపట్టడం, వైద్య కళాశాల ప్రాంగణంలో హాస్పటల్, స్టాఫ్ క్వార్టర్స్ సిబ్బంది వసతి గృహాలు, ఎస్టిమేట్స్ సిద్ధం చేయడం, టూరిజం అభివృద్ధి ఏడుపాయల వనదుర్గ దేవాలయానికి సంబంధించి రోడ్డు వైడింగ్, హెూటల్ కం టూరిజం గెస్ట్ హౌస్, మెయిన్ రోడ్ నుంచి టెంపుల్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు, మెదక్ చర్చి, సంబంధించి వచ్చే డిసెంబర్ నాటికి చర్చి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని సెలబ్రేషన్స్ నిర్వహించడం జరుగుతుందని చర్చి పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ పరంగా మెదక్ చర్చి ప్రాంగణం లో సభ్యులతో సమన్వయంతో అభివృద్ధికి ఎస్టిమేట్స్ తయారు చేయాలన్నారు. మెదక్ బస్టాండ్ మోడ్రనైజేషన్, సరికొత్త ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మున్సిపాలిటీ పరిధిలో చిల్డ్రన్స్ పార్క్, ఇరిగేషన్ చెరువులు మినీ ట్యాంక్ బండ్స్, మెదక్ పోర్ట్ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి బ్రిడ్జెస్, యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసే దిశగా నివేదిక తయారు చేయాలన్నారు. మౌలిక సదుపాయాలు కల్పనతో జిల్లా అభివృద్ధి ఇతర జిల్లాలతో పోటీ తత్వంలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి పంచాయతీరాజ్, ఇరిగేషన్ ,దేవాదాయ వైద్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు



## జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 26 (జనంసాక్షి)**
రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్ అన్నారు. శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (గంజి)లో ఏర్పాటు చేసిన గద్వాల రైతు సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వారు పూజ కార్యక్రమం నిర్వహించి, ఆ తరువాత కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ స్టాల్స్‌లో విత్తనాలు, వ్యవసాయ,ఉద్యానవన పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు, ఎరువులు, పురుగుమందులు, వినూత్న పరికరాలు వంటి వ్యవసాయ, ఉద్యానవనానికి సంబంధించిన పలు వస్తువులు ప్రదర్శించబడ్డాయి. ప్రతీ స్టాల్‌ను పరిశీలించి అందులో ప్రదర్శించిన సాంకేతికత, ఆధునిక పద్ధతులపై వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో ప్రజలు సుమారు 80 శాతం మంది జీవనాధారం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఆధునిక పద్ధతుల మీద అవగాహన కల్పించేందుకు, పల్లె సృజన, గద్వాల ఎమ్మెల్యేతో కలిసి ఈ రైతు సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళ సహకార సంఘాల ద్వారా బిస్కెట్ మేకింగ్ యూనిట్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సదస్సు ద్వారా రైతులు తమను తాము మెరుగుపర్చుకోవచ్చని, పంటల పెరుగుదల, ఖర్చు తగ్గింపు, అధిక లాభాలు సాధించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్‌డిఓ రామ్ చందర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అయోమయంలో..పెబ్బేరు 'సంత స్థలం'



## ఎమ్మెల్యే హామీకి ఎదురు చూపు

**పెబ్బేరు అక్టోబర్ 26 (జనం సాక్షి)**
కట్టే విరగదు పాము చావదు చందంగా ప్రస్తుతం పెబ్బేరు సంత స్థలం పరిస్థితి నెలకొంది. జాతీయ రహదారిపై గల పెబ్బేరు సంత పేరుగాంచిన సంతగా సంతరించుకుంది. సంతకు పేరు ఉంది కానీ స్థలం మాది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ధూపదీప నైవేద్యాల కింద30.16 గుంటల భూములు ఇట్టి స్థలాన్ని గతంలో దేవాదాయ శాఖ పూజారులకు అప్పగించారు. నాటినుండి నేటి వరకు కోర్టు వ్యవహారం, జోక్యం ఉండటం వల్ల ప్రజా ప్రతినిధులు రాజకీయ పబ్బం గడిపారు. ఇటీవల పూజారులకు కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో కొత్త ట్విస్ట్ మొదలైంది. ఇదే ప్రాంతానికి చెందిన ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి నీలం గౌడ్ విలువ కలిగిన వివాద సంత స్థలంపై కన్నేశాడు. పూజారులకు అనుకూలంగా ఉన్న స్థలాన్ని అగ్రిమెంట్ చేసుకుని స్థలాన్ని కబ్జా చేసుకోవాలని గట్టి ప్రయత్నం చేశారు. మంది మార్బలంతో శుక్రవారం తెల్లవారుజామున రాయలసీమకు చెందిన కొంతమందిని రంగంలోకి దింపి పట్టణ ప్రజల అగ్రహానికి గురయ్యాడు. దీంతో పెబ్బేరు సంత పరిరక్షణ సమితి పోలీస్ స్టేషన్లో అతనిపై ఫిర్యాదు చేశారు. అంతకుముందు రియల్ ఎస్టేట్ వ్యాపారి, సంతస్థలంపై ముందస్తుగా జిల్లా కలెక్టర్, తాసిల్దార్, పోలీస్ స్టేషన్లో సమాచారాన్ని ఇవ్వడం జరిగిందని ప్రచారం వినిపిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో తుది నిర్ణయం ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి చేతిలోనే ఉందని పట్టణ ప్రజలు భావిస్తున్నారు. నేడు ఎమ్మెల్యేతో చర్చలు.. పెబ్బేరు సంత స్థలంపై అఖిలపక్ష పార్టీ నేతలు , పూజారులతో ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి చర్చలు జరుపుతున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపారు. వందలాదిమంది కుటుంబాలకు జీవన ధారంగా నిలిచిన పెబ్బేరు సంత ను కాపాడుకోవాలన్నదే ప్రధాన అంశం. దీనిపై ప్రతిపక్షాలు అధికార పక్షం పలువురు ఐక్యత ఉంటేనే సాధ్యమని తెలుస్తోంది.



# పత్తి రైతుకు ప్రభుత్వ మద్దతు

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతుగా ఉందని మద్దతు ధరకే కొనుగోలు చేస్తారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఉట్కూర్ మండల పరిధిలోని తిప్రాస్ పల్లి గ్రామ శివారులో నారాయణపేట, మక్తల్ రైతుల కోసం పత్తి కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి,నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డితో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సరిపడ గిట్టుబాటు ధరలతో పత్తిని కొనుగోలు చేయనున్నారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సిసిఐ నిర్వాహకులు ఎమ్మెల్యే శ్రీహరిని,మార్కెట్ చైర్మన్ శివారెడ్డినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక అధికారులు, రైతులు, పార్టీ మండల ముఖ్యనాయలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశుగణనకు సహకరించండి

## 21వ అఖిల భారత పశుగణన ప్రారంభించిన కలెక్టర్



సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 26 (జనం సాక్షి )
తెలంగాణలోని అన్ని జిల్లాలలో చేపడుతున్న పశు గణాన కార్యక్రమానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. శనివారం 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టరు, వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టరు చంద్రశేఖర్ సంగారెడ్డి కలెక్టర్ కార్యలయంలో లాంచనంగా ప్రారంభించారు. 1919 సంవత్సరములో ప్రారంభమయిన అఖిల భారత పశు గణన కార్యక్రమం ప్రతి 5 సంవత్సరములకొక సారి ప్రతి గ్రామములోని 16 రకముల జంతు జాతులను, కోళ్ళను లెక్కిస్తారు. పశువుల గణన ద్వారా పాల ఉత్పత్తి మాంసోత్పత్తి గ్రుడ్ల ఉత్పత్తి తెలుస్తుంది, తద్వారా సగటు వినియోగం, ఎగుమతులు దిగుమతులు తదితర వివరాలు, పశువులకు కావాల్సిన టీకాల, మందుల సరఫరా ఈ పశుగణన ద్వారా నిర్ధారించవచ్చు. మందుల ఉత్పత్తి, పరిశోదన ద్వారా బడ్జెట్ అంచనా ప్రభుత్వం తాయారు చేస్తుంది. సంగారెడ్డి జిల్లాలో పశు గణన కోసం 131మంది ఎనుమేరటర్లు, 33 మంది సూపెర్ వైజర్లను నియమించడం జరిగినది. ప్రతి మండలం , ప్రతి గ్రామములో పశుగణన కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వచ్చి పశుగణన సమాచారాన్ని మన పశు వైద్య బృందం సేకరిస్తారు. కావున ప్రతి ఒక్కరూ కూడా మా పశువైద్య బృందంనకు సహకరించి మీ దగ్గర వున్న సమాచారాన్ని ఇవ్వగలరని జిల్లా కలెక్టరు కోరారు. కార్యక్రములో జిల్లా పశుసంవర్ధక శాఖాదికారి డాక్టర్ ఎం. వసంతకుమారి, సంచాలకులు డాక్టర్ రవీంద్ర ప్రసాద్, డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ పవన్ కుమార్, వి ఏ ఎస్ డాక్టర్ శ్రీరాం చరణ్ దాస్, డాక్టర్ అనుష, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఆర్‌సిలో నిర్దిష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 26 (జనంసాక్షి)**



వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేని పిల్లల వైద్య నిమిత్తం ఏర్పాటు చేసిన ఎన్ఆర్‌సిలో నిర్దిష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేకుండా ఉండటానికి గల కారణాలు తెలుసుకొని చికిత్సతో పాటు అక్కడే పౌష్టికాహారం అందించి ఆరోగ్యం చేకూర్చేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసిన ఎన్ఆర్‌సి కేంద్రంలో పూర్తిస్థాయి ఫలితాలు సాధించాలని వైద్యులను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 200 వరకు స్యామ్, మ్యామ్ పిల్లలు ఉన్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా గుర్తించడం జరిగిందని వారిని ఎన్ఆర్‌సి కేంద్రానికి రప్పించి వయస్సుకు తగ్గ ఎత్తు బరువు లేకుండా ఉండటానికి గల కారణాలను అవసరమైన రక్త పరీక్షల ద్వారా తెలుసుకొని సరైన వైద్యంతో పాటు అక్కడే పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇక్కడ ఉన్న వైద్య సిబ్బందితో పాటు ఒక అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్, ఆశా వర్కర్ ను అందుబాటులో ఉంచే విధంగా చూడాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగారావు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, టిఎస్‌యం ఐడిసి కార్యనిర్వాహక ఇంజనీరు జైపాల్ రెడ్డి, డిఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
అనర్హులు లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా జాబితా రూపకల్పన జరగాలని ఆమె తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల నాయకులతో స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్షించారు. ఎలక్టోరల్ రోల్ ముసాయిదా ప్రచురణ ఈ నెల నవంబర్2025 వరకు ఉంటుందని, దీనికి సంబంధించి, ఈ నెల 09నుంచి నవంబర్ 10 వరకు, క్లెయిమ్‌లు, అభ్యంతరాల వ్యవధిలోపు ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సుదర్శన్ రెడ్డి, చిన్న రఘు, రాఘవ చౌదరి, బాల్ రాం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 26 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి నగర డివిజన్ పరిధిలోని ఏ పి హెచ్ బి కాలనీలో దాదాపు 49 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడు లేనివిధంగా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి తమ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎరువ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు జల్ద లక్ష్మీనాథ్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, యాదిరెడ్డి, కార్తీక్ గౌడ్, మోహన్లాల్, రహీం, లక్ష్మణ్ గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


# విద్యావేత్త నరేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ నజర్

- అధిష్టానం పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి పయనం
- పలువురు హైద్రాబాద్, ఢిల్లీ పెద్దలతో భేటీ అయ్యే అవకాశం
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ప్రచారంలో ముందు వరుసలో నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి) :**



కోడ్ కూయక ముందే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై వాడి వేడి పెరిగిపోతుంది. నోటిఫికేషన్ రాకముందే అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తికర చర్చ మొదలైంది. అదృష్టం ఉంటే కోరుకున్న రాజకీయ పార్టీ నుంచి టికెట్ రావచ్చు అనుకుంటారు కొందరు. కానీ అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇప్పటికే ప్రచారంలో ముందు వరుసలో దూసుకుపోతున్న ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి నరేందర్ రెడ్డిని సరైన వ్యక్తిగా భావించి ఢిల్లీ పెద్దల నుండి పిలుపు వచ్చినట్లు తెలిసింది. నరేందర్ రెడ్డి గత కొన్ని నెలలుగా ప్రచారంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారం చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారు. దీంతో పట్టభద్రుల మండలి పోరులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆశావహులలో ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై నజర్ వేసిన అధికార కాంగ్రెస్ పార్టీ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారిలో విద్యాసంస్థల అధినేతగా, సామాజికవేత్తగా, సంఘసంస్కర్తగా, ప్రజా బలం కలిగిన నాయకుడిగా వి నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడంతో పార్టీ అధిష్టానం నజర్ ఆయన పై పడింది. అంతేకాక నరేందర్ రెడ్డికి ఆయా జిల్లాల్లో పట్టభద్రుల నుంచి కూడా మద్దతు పెరుగుతుండటం, పట్టభద్రులను నమోదు చేయడంలో కూడా నరేందర్ రెడ్డి ముందు వరుసలో నిలవడం ఆయనకు కలిసి వచ్చిన అంశంగా భావిస్తున్నారు. పలువురు ఆశావహులు పోటీ పడుతుండటంతో ఈసారి డాక్టర్లు, విద్యావేత్తలు, న్యాయవాదులు, మేధావులు బరిలో ఉంటున్నట్లు ప్రకటించడంతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ అధిష్టానం ఎంతో ఛాలెంజ్‌గా తీసుకొని గెలుపు గుర్రాన్ని బరిలో నిలపాలని భావిస్తుంది. కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీగా విద్యావేత్త నరేందర్ రెడ్డి అయితే సరైన వ్యక్తి అని భావిస్తున్నట్లుగా తెలిసింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కాంగ్రెస్ నేత తాటిపర్తి జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియ నుండడంతో అధిష్టానం ఈసారి కొత్త వ్యక్తికి అవకాశం ఇచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇంకా ఆరు మాసాల సమయం ఉన్నప్ప టికీ ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించడము తో అక్టోబరులో గ్రాడ్యుయేట్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో ఇప్పటినుంచే ఆశావహులు సైతం ఎన్‌రోల్ పై పోకస్ పెట్టడంతో పాటు టిక్కెట్టు కోసం కూడా పోటీ పడుతున్నారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా సరైన వ్యక్తిగా భావించిన పార్టీ అధిష్టానం ఆల్ఫోర్స్ విద్యాధినేత వి.నరేందర్ రెడ్డి అయితేనే సరైన వ్యక్తిగా భావించి ఆయనకు శనివారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి పిలుపు రావడం ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు బయలు దేరి వెళ్లడం చర్చనీయాంశమయింది. నరేందర్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు ఉండడం, తన స్టూడెంట్స్ పట్టభద్రులు సుమారు 40 వేలకు పైగా ఉండి ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు సిద్ధంగా ఉండడం ఆయనకు కలిసి వచ్చే అంశం. అందరికంటే ముందుగా నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ ప్రచార కార్యాలయాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ లలో ప్రారంభించడంతో పాటు ప్రచారంలో దూసుకుపోవడం, ఏ పార్టీ వారు టికెట్ ఇచ్చిన ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా నైనా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడంతో అధిష్టానం అలాంటి వ్యక్తిని ముందే పార్టీ టికెట్ ఇచ్చి ప్రకటిస్తే 100% విజ యం సాధిస్తాడని నిర్ధారణకు వచ్చినట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ విద్యావేత్త నరేందర్ రెడ్డికి శని వారం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్‌రెడ్డి నుంచి పిలుపు రావడంతో ఆయన హుటాహుటిన హైదరాబాద్ కు వెళ్లడం ఆయన వర్గీయుల్లో టికెట్ నరేందర్ రెడ్డికి వస్తుందన్న చర్చ మొదలైంది. కచ్చితంగా నరేందర్ రెడ్డికి అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందన్న ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఒకవేళ ఆయనకు టికెట్ కనుక ఇచ్చినట్లయితే గెలుపు నల్లేరు మీద నడకేనని.. భారీ మెజారిటీతో గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన అభిమానులు, ఆయన పూర్వ విద్యార్థులు, పట్టభద్రులు పలు విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





# నూతన ఆవిష్కరణల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపాలి

**మొయినాబాద్, అక్టోబర్ 26(జనం సాక్షి):**
పవర్ ఆఫ్ పెర్సిస్టెన్స్ అనే ఆలోచనతో విద్యాజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అటానమస్ తన మొదటి టెడెక్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విభిన్న రంగాలకు చెందిన నిపుణులు, ఆవిష్కరణ కర్తలు పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు. సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి. లక్ష్మీనారాయణ, ది సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ డైరెక్టర్ నిఖిల్ దేశాయ్, పర్వతారోహకురాలు హస్వి మురికి, మిస్ ఇండియా ఆంధ్రప్రదేశ్ 2022 లిఖిత యలమంచి తదితరులు ప్రసంగించారు. వారి చర్చలు పరిశోధనాత్మక కఠినత, న్యాయం, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన నైపుణ్యం మరియు మూస పద్ధతులను విచ్ఛిన్నం చేయడానికి శిఖరాలను జయించడం, స్వతంత్రంగా నిర్వహించబడిన ఈవెంట్‌గా టెడెక్స్ విజిఐటి ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికగా పనిచేసింది. టెడెక్స్ విజిఐటి కమ్యూనిటీ, దాని వెలుపల శాశ్వత ప్రభావాన్ని చూపింది, ఇది ప్రేరణ, ఆవిష్కరణల మెరుపును రూపకల్పన చేసింది. ఈ అద్భుతమైన సంఘటన సంస్థ యొక్క చరిత్రలో ఒక మూలస్తంభంగా గుర్తుండిపోతుంది. ఆలోచనల యొక్క గొప్ప సాధన, పట్టుదల శక్తిని జరుపుకుంటుంది. ఈ ఆరంగేట్రం భవిష్యత్తు సమావేశాలకు ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పింది. సాయి కీర్తన కూరపాటి ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమం ఆకాష్ మల్లారెడ్డి సహ-నిర్వహణలో టెడెక్స్ విజిఐటి వ్యాప్తి చెందడానికి విలువైన ఆలోచనలను జరుపు కోవడం ద్వారా టెడ్ స్ఫూర్తికి ఉదాహరణగా నిలిచింది. విజిఐటి చైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిబాబా రెడ్డి, డీన్ డాక్టర్. ఎ. పద్మజ, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీలత, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటా చలం వారి అమూల్యమైన సహకారంతో ఈ కార్యక్రమం విజయ వంతం చేశారు.

కోఆర్డినేటర్ శ్రీనివాస్, అన్ని డిపార్ట్మెంట్ల హెచ్ఓడీలు, అంకితభావం కలిగిన అధ్యాపకులు పాల్గొన్నారు. సృజనాత్మకత మరియు మేధో వృద్ధిని పెంపొందించడంలో వారి సామూహిక నిబద్ధత ఈ అనుభవాన్ని మరచిపోలేనిదని విద్యార్థులు తెలిపారు.

# రణరంగంగా మారిన రోడ్లు





- ఒకే పోలీస్ ఒకే నినాదం మాది
- ఒకే చోట పోస్టింగ్ ఇవ్వాలి
- ఉన్నతాధికారుల ఇళ్లలో బానిస బతుకులతో జీవితాలా?
- ఇంకెన్నాళ్లు ఈ వెట్టిచాకిరీ?
- పిల్లలతో కలసి నిరసనలకు దిగిన పోలీస్ బేటాలియన్ కుటుంబ సభ్యులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 26(జనం సాక్షి):**
తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్‌లో మా భర్తలు పోలీసులా లేక ఆఫీసర్ ఇంట్లో కూలీలా? అంటూ ప్రశ్నిస్తున్నారు పోలీస్ బెటాలియన్ కుటుంబ సభ్యులు. బెటాలియన్ వ్యవస్థలో పటీక్ పేరుతో చేసే వెట్టిచాకిరి నశించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్డుపై పోలీస్ బెటాలియన్ కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ,,, బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను మార్చాలని డిమాండ్ చేశారు. ఒకే చోట ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇచ్చి,ఫ్యామిలీ కి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకే పోలీస్ ఒకే విధానం అమలు అయ్యేవరకు మా నిరసన, ధర్నాలు వీడేది లేదని హెచ్చరించారు. మా భర్తలకు డ్యూటీలు వేసి మాకు, మా సంసారాన్ని కుటుంబాన్ని దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా ఇండ్లల్లో అకస్మాత్తుగా ఏదైనా సమస్య ఉందని ఫోన్ చేస్తే సమయానికి రారు కానీ, వాళ్ల ఉన్నతాధికారులు ఫోన్ చేస్తే మాత్రం హుటాహుటిన ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న వెళ్లాల్సి వస్తుందని ఇదెక్కడి అన్యాయమని ప్రశ్నిస్తున్నారు. నెల రోజులకు నాలుగు రోజులు ఇంటికి రావడం వల్ల మా పిల్లలు తండ్రులను గుర్తించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడైనా ఇంటికి వస్తే చుట్టాలు వచ్చినట్లు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మహారాష్ట్ర తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల తరహాలో మన తెలంగాణ రాష్ట్రంలోనూ ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఇళ్లలో బానిస బతుకుల నుండి విముక్తి కల్పించాలని, హెూంశాఖ సిఎం చేతుల్లోనే ఉందని అన్నారు. మా బ్రతుకులు ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నాయంటూ ఫ్లకార్డులతో ప్రదర్శన చేశారు. హెూం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి విధివిధానాలు జీవనశైలి ఒకే విధంగా ఉండాలని కోరారు. మా భర్తలను లోపల కూలీ పనులు, చెత్త ఏరే పనులు, మట్టి పనులు చెపిస్తున్నారని మండిపడ్డారు. పోలీసు డ్యూటీకి మా భర్తలు చేస్తున్న పనికి సంబందం లేదని అంటూన్నారు. బెటాలియన్ వ్యవస్థలో పటిక్ పేరుతో చేసే వెట్టిచాకిరీ నశించాలని డిమాండ్ చేశారు.






# ఫుట్‌పాత్ అక్రమాలపై జిహెచ్ఎంసి కన్నెర్ర

**- జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో తొలగింపు**

**ఖైరతాబాద్, అక్టోబర్ 26 (జనం సాక్షి) :**
గత కొన్ని సంవత్సరాలుగా పాదాచారులతో పాటు వాహన దారులకు ట్రాఫిక్ సమస్యను సృష్టిస్తున్న ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలను నిర్వహిస్తున్న వారి పై జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి శనివారం తొలిగించారు. వివరాల్లోకి వెళితే బంజారహిల్స్ రోడ్ నెం.10లో రోడ్డును ఇరు వైపులా ఆక్రమించి వ్యాపారలను నిర్వహిస్తున్న వారిపై కోరడా జూలిపించారు. జిహెచ్ఎంసి సర్కిల్-18 ఏసిపి శ్రీనివాస్, సెక్షన్ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో తొలిగించారు. బంజారహి ల్స్ ట్రాఫిక్ పోలీసు అధికారులతో కలిసి తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్-18 ఏసిపి శ్రీనివాస్ మాట్లాడాతూ.. ఎన్నోసార్లు హెచ్చ రించిన వినక పోవడంతో అక్రమాలను తొలిగుం చమని తెలిపారు. పాదాచారులకు ఇబ్బంది కలిగించే విదంగా వ్యవరిస్తున్నారని చెప్పారు. ఫుట్ పాత్ వ్యాపరులతో రోడ్డు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు తొలిగించినట్టు తెలిపారు.



జిహెచ్ఎంసి సిబ్బంది కుమార్, ఆరిఫ్, ట్రాఫిక్ అధికారులు ఉన్నారు.

# వారసత్వ ఆస్తిలోహక్కులు పొందలేకపోతున్న కుమార్తెలు

**దేశ వ్యాప్తంగా సన్ ఫీస్ట్ నిర్వహించిన సర్వేలో వెల్లడి**

ఖైరతాబాద్, అక్టోబర్ 26 (జనం సాక్షి) :
భారత దేశంలో కుమారుల వలె కుమార్తెలకు కూడా కుటుంబ వారసత్వ ఆస్తిని పొందేందుకు సమాన హక్కులు ఉన్నప్పటికీ, వాస్తవానికి ఇది సత్య దూ రంగానే ఉంటుందని, కేవలం ఏడు శాతం కుమా ర్తెలు మాత్రమే ఆ వారసత్వ హక్కులు పొందుతు న్నారని సన్‌ఫీస్ట్ సర్వే వెల్లడించింది. ఈ మేరకు విల్ ఆఫ్ చేంజ్ ప్రచారం ద్వారా చేసే కార్య క్రమం లో భాగంగా సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ పరిశోధన నిర్వహించింది. ఐటిసి లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్స్, కేక్స్ క్లస్టర్ ఆఫీసర్ అలీ హారిస్షేరీ ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కేవలం 7 శాతం కుమార్తెలు మాత్రమే వీలునామా ద్వారా సమాన వారసత్వాన్ని పొందుతున్నారని తమ అధ్యయ నంలో తేలింది అన్నారు. బేటియన్ పరాయధన్ హెూతిహైన్(కుమార్తెలు చివరికి వేరొకరి బాధ్యత) అనే దీర్ఘకాల నమ్మకం ఇప్పటికీ భారతీయ కుటుం బాలలో చాలా ప్రబలంగా ఉందన్నారు. భారత దేశంలో చాలా మంది తల్లులు తమ వారసత్వ ఆస్తి దగ్గరకు వచ్చేసరికి తమ తల్లిదండ్రుల నుంచి అన్యాయమైన ప్రవర్తనను వారు ఎదుర్కొన్నార న్నారు. తమ కుమార్తెల కోసం వారు తమ స్వంత కుటుంబాలలో ఇప్పుడు నిజంగా మార్పును ప్రేరే పించగలరని, 'విల్ ఆఫ్ చేంజ్' ప్రచారం ద్వారా, కుమార్తెలకు సమాన వారసత్వ హక్కులను నిర్ధా రించడానికి, మార్పును తీసుకురావటానికి తల్లు లను ప్రేరేపించగలమని మేము ఆశిస్తున్నామని అన్నారు. కాలంతో పాటుగా భారతదేశంలో తల్లు లు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం, తమకు సంబంధించిన వివిధ సమస్యలపై బలంగా తమ వాణిని వినిపించాల్సిన ఆవశ్యకతను గుర్తిస్తున్నా రన్నారు. తల్లులను ప్రభావితం చేసే కారణాలపై పనిచేయడం ద్వారా ప్రసిద్ధి చెందిన బ్రాండ్, ఐటిసి సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్, దాని గత ప్రచారాల ద్వారా వారికి స్ఫూర్తినిస్తోందని, ఈ బ్రాండ్ యొక్క తాజా కార్యక్రమం 'విల్ ఆఫ్ చేంజ్' వారసత్వ విషయాలలో కుమార్తెలను పరిగణలోకి తీసుకోక పోవటం అనే లోతుగా పాతుకుపోయిన సామాజిక పక్షపాతంపై దృష్టి సారించిందని చెప్పారు.

# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి





- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి
- విద్యార్థులు డ్రగ్స్ పై అవగాహన కలిగివుండాలి
- విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- యాంటీ నార్కోటిక్ డిఎస్పీ హరీష్ చంద్రారెడ్డి

**చేవెళ్ల, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** విద్యార్థులు మాయదారి మత్తులో పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ నార్కోటిక్ డీఎస్పీ సి హరీష్ చంద్రా రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అధ్యర్యంలో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి జైపాల్ రెడ్డి అధ్యక్షతన యాంటి డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ నార్కోటిక్ డీఎస్పీ హరీష్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలన్నారు. మాయదారి మత్తులో పడి యువత జీవితం నాశనం చేసుకోవద్దు అని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని, సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్‌కి అలవాటు అయితే మాన్పించ డం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు.

విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసగా మారితే సమాజంలో తల్లిదండ్రులకు అవమానం చేసిన వారు అవుతారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐలు శ్రీనివాస్ రావు, గోపి, కళాశాల డైరెక్టర్ సి ఇంద్రసేనా రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కేశంపేట్, ( జనం సాక్షి ) :** అనారోగ్యం పాలై కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన తిరుపతయ్యకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల, నిర్ధవెళ్ళి గ్రామానికి చెందిన బద్క పూజకు మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిలను బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తుంద న్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. యాదయ్య యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, బండెల రాజేందర్ రెడ్డి, రమేష్, ముత్యాలు, రామకృష్ణ పాల్గొన్నారు.

# బీఎస్పీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేసిన నర్మద కిష్టప్ప



**కొడంగల్,అక్టోబర్26 :(జనం సాక్షి ):**
బహుజన్ సమాజ్ పార్టీ కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్మదా కిష్టప్ప బీఎస్పీ పార్టీకి సభ్యత్వా నికి రాజీనామా చేసి శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లు ఆడుతూ కేసీఆర్, కేటీఆర్,మాజీ ఎమ్మెల్యే అడుగు జాడలో పని చేయడానికి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

## కాలుష్యపు విషపు నీటి కష్టాలను తీర్చడానికే

# మహాసంగ్రామం



- మూసి పరివాహక ప్రాంత ప్రజల అవగాహన, కై చైతన్య యాత్ర
- రైతుల కడుపు కొట్టే ప్రయత్నాల లో ప్రతిపక్షాలు
- మోదీ గంగానది ప్రక్షాళన చేస్తే గొప్ప, మా ప్రభుత్వం మూసీ నది చేస్తే తప్ప
- ఇక్కడ రాజకీయం అక్కడేమో గొప్పలు, కేంద్ర మంత్రులు బిజెపి నాయకులు తీరు
- హైదరాబాద్ ,రంగారెడ్డి, నల్లగొండ ఉమ్మడి జిల్లాల ప్రజల మురికి నీళ్ల కష్టాలు తీర్చుదాం
- మీ అయ్యా ఏ రైతుకు చెప్పి కాలేశ్వరం ప్రాజెక్టు కట్టిండు కేటీఆర్
- సీయోల్ టూ మూసి నది కి , అవగాహన యాత్రలో ఎంపీ చామల,ఎమ్మెల్యేలు కుంభం , వేముల

**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 26 (జనంసాక్షి) :**
కాలుష్యపు విషపు నీటి కష్టాలను తీర్చడాని కె ,ముసి పరివాహక ప్రాంత ప్రజల అవగాహన ,చైతన్య యాత్రను చేపట్టినట్లు ,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం ప్రకటించారు.శనివారం భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పిల్లయిపల్లి నుంచి మహాసంగ్రామంలా రైతులు కుల, చేతి ,వృత్తిదారులు ప్రజలు ,మహిళలు ,కాంగ్రెస్ శ్రేణులతో పార్టీలకతీతంగా చైతన్య యాత్రలో పాల్గొన్నారు.దక్షిణ కోరియా రాజధాని సీయోల్ నగరం లోని, కొన్ని నదులను పునర్జీవం చేసిన విధానాన్ని, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే లు, అధికారుల తో అయిదు రోజుల పాటు పర్యటన ముగించుకొని ఎంపీ పిల్లాయిపల్లి మూసి రైతుల అవగాహన యాత్ర కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లాలోని ,భూదాన్ పోచంపల్లి (మ) పిల్లయిపల్లి నుంచి మక్తా అనంతరం వరకు మూసి ప్రక్షాళన చేయాలని సాగిన యాత్ర లో పార్టీలకు అతీతంగా కార్యకర్తలు నాయకుల తో కలిసి మూసి బ్రిడ్జి మీద అవగాహన పాల్గొనడం గమనార్హం. ఎంపీ మాట్లాడుతూ.కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కు డీపీర్ లు లేకుండా కట్టి ఆగం చేసి , రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు, అని ధ్వజమెత్తారు.మూసి నదిని పీపీపీ ప్రైవేట్ పబ్లిక్ ప్రాపర్టీ ద్వారా ప్రక్షాళన చేసి, నదికి ఇరువైపులా షాపింగ్ మాల్స్ కట్టాలి, అనే ఉదేశ్యం లో సీఎం రేవంత్ రెడ్డి కృషి అన్నారు. ప్రతిపక్షాలు మాత్రం ప్రజల కడుపు గొట్టే విదంగా, కార్యక్రమాలు చేస్తూ ,సోషల్ మీడియాలో ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నట్లు విమర్శించారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాల ప్రజల,మురికి నీటి కష్టాలను తీర్చాలనేది ప్రభుత్వం ఆరాటం అన్నారు. మూసి పక్కన నివసిస్తున్న ప్రజలు, చేతి వృత్తిదారులు , ఇతరులను మురికి కూపం లో నుంచి బయటకు తీసుకువచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల తో రక్షణ కల్పిస్తామని ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షాలు మురికి ప్రచారం చేస్తున్నట్లు, ప్రజలు తిప్పి కొట్టాలి అని పిలుపునిచ్చారు.పరివాహక రైతుల కడుపు కొట్టేందుకు, ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి అన్నారు. ఇక్కడేమో రాజకీయాలు ఢిల్లీలో గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లు, ఎంపీ ఈటల రాజేందర్ ల తీరు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గంగా నది ప్రక్షాళన చేస్తే గొప్ప,మా ప్రభుత్వం మూసి నది చేస్తే తప్ప అని ప్రశ్నించారు.మీ అయ్యా ఏ రైతుకు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించాడు, అని కె టి ఆర్ ను ప్రశ్నించారు.దక్షిణ కొరియా రాజధాని సీయోల్ నగరంలో ఉన్న నదులు వాటి ప్రక్షాళన చేసిన విధానం, వేస్ట్ చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి తదితర వనరుల పునర్వినియోగం పై అక్కడి రివర్ ఫ్రంట్ అధికారులతో చర్చలు సమావేశాలు జరిపినట్లు తెలిపారు. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా వ్యర్థాలను పునర్వినియోగం లోకి తెచ్చే అద్భుత సాంకేతిక పరిజ్ఞానం సీయోల్ లో వినియోగిస్తున్నారు అని సీయోల్ నగరం నడిబొడ్డు నుండి ప్రవహించే చెంగి చియాన్ నది తరహాలో హైదరాబాద్ మధ్యలో ప్రవహించే మూసీ నది లాగా ఒకప్పుడు మురికి మయంగా ఉండేది అన్నారు.ఆ నది కి పునర్జీవం తో నేడు అత్యంత సుందర నగరంగా సియోల్ మారిందని, ముసి నది ప్రక్షాళన తో హైదరాబాద్ నగరం కూడా మరో సియోల్ నగరంగా మారనుంది తెలిపారు.నాడు మూసి నదికి ఉన్న పరిస్థితి ఏమిటో మన తండ్రులు,తాతల కు తెలుసు, వెనుకటి రోజులలో ఈ మూసీ నది నీళ్లు త్రాగే వారు, అట్లాంటి నది నీళ్లను నేడు మూగజీవాలు కూడా తాగే పరిస్థితి లేదు, పరివాహక ప్రాంతంలో పండిన పంటను అమ్ముకునే పరిస్థితి లేదు, కొనే వాళ్ళు లేరు,తినే పరిస్థితి లేదు ఆవేదన చెందారు. మూసీ నదిలో ఉన్నటువంటి చేపలను కూడా అమ్ముకునే, తినే పరిస్థితి లేదు అన్నారు. పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామాలలో గొర్రెలకు, గేదెలు సూడి నిల్వక సంతాన ఉత్పత్తి తగ్గినటు వంటి దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయి అన్నారు. ఇటువంటి దుర్భరమైన పరిస్థితిలో ఉన్న మూసీ నదిని , ప్రక్షాళన చేసి నాటి పూర్వ కాల పరిస్థితులను తెచ్చుకుందాం అన్నారు.భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని రక్షణగా కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మూసి ప్రక్షాళన అన్ని రంగాల వర్గాల ప్రజలు మద్దతు తెలియజేయాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటు వంటి మూసి నది ప్రక్షాళనకు సంపూర్ణ మద్దతు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి,భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఫోర్నకు ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ,జిల్లా లోని ముఖ్య నాయకులు,భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,మాజీ ప్రజా ప్రతి నిధులు,రైతులు, మహిళ రైతులు, మూసీ నదిపై ఆధారపడి జీవనం సాగించే చేతువృత్తుల వారు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ కు కొత్త ఏసి నాన్ స్టాప్ బస్సులు

### మూడు గంటలు ఎల్బీ నగర్‌కు
### ప్రయాణికుల కోసం బస్సుల్లో సకల సౌకర్యాలు

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నుండి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల కోసం టి జి ఎస్ ఆర్ టి సి ఖమ్మం డిపో శుభవార్త చెప్పింది. ఈనెల 28 నుండి కొత్త రాజధాని ఏసీ నాన్ స్టాప్ బస్సులను ప్రారంభిస్తుంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్సుల్లో సకల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం 4 గంటల నుండి ఈ బస్సులు నడపాలని అధికారులు నిర్ణయించారు. వీటిలో అడ్వాన్స్ టికెట్ బుకింగ్ సౌకర్యం ఉంటుందని, వీటితోపాటు ప్రతి గంటకు అదనంగా ఒక ఏసీ బస్సులు నడిపిస్తున్నామని డిపో అధికారులు తెలియజేశారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఏసీ బస్సులోని ప్రత్యేకతలు :**
- కొత్త రాజధాని ఏసీ బస్సులు
- ఖమ్మం నుండి ఎల్బీనగర్ వరకు ప్రయాణ సమయం కేవలం మూడు గంటలు
- ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల్లో సెల్ఫోన్ ఛార్జింగ్ పాయింట్లు ఏర్పాటు
- ఖమ్మం నుండి దిల్ సుఖ్ నగర్ కు ఉదయం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7:00 వరకు ప్రతి గంటకు ఒక బస్సు ఖమ్మం బస్టాండ్ నుండి బయలుదేరుతుంది
- హైదరాబాదు నుండి ఖమ్మం కు నాన్ స్టాప్ ఏసీ బస్సులు ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4:30 గంటల నుండి ఏడున్నర గంటల వరకు ప్రతి గంటకు ఒక బస్సు బయలుదేరుతుంది.



## ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండటౌన్, అక్టోబర్ 26 (జనంసాక్షి):**
పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీస్ కార్యలయం లోని అమరవీరుల స్థూపం వద్ద నుండి ప్రారంభమై క్లాక్ టవర్, గుండెగోని మైసయ్య గౌడ్ విగ్రహం,ప్రకాశం బజార్, వయా డీఈఓ ఆఫీస్ నుంచి క్లాక్ టవర్ వరకు పోలీసు సిబ్బంది పట్టణ యువకులతో ఉత్సాహంగా సాగిన బారి బైక్ ర్యాలీ,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూఅమరవీరుల త్యాగాలు చేసుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నాము. వారి త్యాగాల గుర్తుగా అమరవీరుల వారోత్సవాలు జరుపుకుంటున్నామని,దీనిలో భాగంగా ఈ రోజు పట్టణ కేంద్రంలో ఎందరో అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే ర్యాలీ సందర్భంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ కొరకు హెల్మెట్ తప్పక ధరించాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల్లో అధికంగా తలకు గాయం కావడం వలన వాహనదారులు మరణించడం జరుగుతోందని,ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించి వాహనం నడపాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డి.ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు రాఘవరావు, రాజశేఖర్ రెడ్డి, డానియల్, సైదులు, నాగరాజు, కొండల్ రెడ్డి, ఆర్ ఐ లు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి.. ప్రాణాలను కాపాడండి..

- పోలిస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 40 యూనిట్స్ సేకరణ..
- ఒకరి రక్తదానం తో మరొక వ్యక్తి ప్రాణాలను కాపాడుతుంది..



**మణుగూరు, అక్టోబర్ 26 (జనంసాక్షి):**
రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వ్యక్తులకు ప్రాణదానం చేయడమే అని మణుగూరు సబ్ డివిజనల్ అధికారి వంగా రవీందర్ రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మణుగూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ వారి సహకారంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డిఎస్పి రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21 నుంచి వారం రోజులపాటు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. జిల్లా ప్రధాన కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని ఉద్దేశం పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు నిర్వహణ వాటి ఉపయోగాలు, ఆన్లైన్లో జరుగుతున్న విషయాల గురించి పోలీసు వ్యవస్థ ఎలా పనిచేయాలి వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసు వ్యవస్థ గురించి పాఠశాలలో కళాశాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో సీఐ, ఎస్.ఐ లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. పోలీసు సిబ్బంది, యువత స్వచ్ఛందంగా పాల్గొని సుమారు 40 యూనిట్స్ రక్తాన్ని దానం చేయడం అభినందనీయమన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలు కోసం వచ్చే పేద వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం పట్ల పోలీసు అధికారులను, సిబ్బందిని, యువతను స్థానిక ప్రజలను మీడియా మిత్రులను ఈ సందర్భంగా డి.ఎస్.పి అభినందించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సి ఐ సతీష్ కుమార్, అశ్వాపురం సిఐ, ఏడూళ్ళ బయ్యారం సీఐ, ఎస్ఐ లు మేద ప్రసాద్, తిరుపతి, రంజిత్ కుమార్, పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.



## పోటీ తత్వంతో ఉత్తీర్ణత శాతం పెంచాలి

- మేధస్సును మెరుగు కు ఉపాధ్యాయులు కృషి చేయాలి
- నాబార్డ్ ఆధ్వర్యంలోని నిర్మాణ పనులు పరిశీలన
- రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ
- కలెక్టర్ హనుమంతు కె జండేగా

**భువనగిరి కలెక్టరేట్ ,అక్టోబర్ 26 (జనంసాక్షి)**
పోటీ తత్వం పెంచి మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ హనుమంతుకి జెండేగా సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా, వారి సామర్థ్యాలను, మేధస్సును మెరుగుపరచడానికి కృషి చేయాలనీ అన్నారు.శనివారం రోజు అడ్డగూడూర్ లోని సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల చదువు తీరును పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను మరియు విద్యార్థుల హాజరు నమోదును పరిశిలించడం జరిగింది. పాఠశాలకు రాని పిల్లల యొక్క వివరాలు మరియు కారణాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పిల్లల భోజన శాలను పరిశీలించి ఈరోజు మెనును అడిగి తెలుసుకొని వండిన పదార్థాలను పరిశీలించడటం జరిగింది. విద్యార్థినులను కలిసి వారి యోగ క్షేమాలను మరియు ఎస్ ఏ -1పరిక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. 10 వ తరగతి మరియు ఇంటర్ విద్యార్థినులను బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు . ఉపాధ్యాయులు విద్యార్థులలో పోటీ తత్వం పెంచి మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. నాబార్డ్ ఆధ్వర్యంలో జరిగే నిర్మాణ పనులను తనిఖీ చేసి ఎప్పటికి పూర్తవుతుందని అడిగి తెలుసుకున్నారు. సెలవు దినాలలో పిల్లల భద్రత గూర్చి తగిన సలహాలను ఇచ్చారు. మరో వారం రోజుల్లో కళాశాలను తిరిగి సందర్శిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజలా, శేషగిరిరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పేదవారికి ప్రభుత్వ హాస్పిటళ్లలో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శనివారం సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ హాస్పిటల్ కి వస్తున్నారని, వారి నమ్మకాన్ని నిజం చేసేలా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ప్రభుత్వ హాస్పిటల్ లలో అందించాలని సూచించారు.మాతా శిశు సంరక్షణ కేంద్రం పరిశీలించి ప్రసవాలు రోజు వారీగా, నెల వారీగా ఎన్ని అవుతున్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మాత శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చే పెషేంట్స్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రసూతి కొరకు తీసుకొచ్చిన ఆశ కార్యకర్తలతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఎమర్జన్సీ చైల్డ్ కేర్ సెంటర్ ను పరిశీలించి తక్కువ బరువుతో పుడుతున్న చిన్నారులకు,పచ్చ కామెర్లు వచ్చిన, నెలలు రాకముందు పుట్టిన చిన్నారులకు అందిస్తున్న చికిత్సలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఊపిరితిత్తులలో నిమ్ముతో ఇబ్బంది పడుతున్న మరియన్నతో మాట్లాడి వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఓపీ, ఐపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరుకి సంబందించిన రిజిస్టర్లని పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి వైద్య సేవలు అందించాలని అన్నారు.రోగ నిర్ధారణ పరీక్షలు చేసే టి హబ్ సెంటర్ ని , సెంట్రల్ డ్రగ్ సెంటర్,ఫార్మసి స్టోర్ లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొని అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని లేని వాటిని ముందుగానే తెప్పించుకోవాలని ఆదేశించారు.మందులు లేవని చెప్పకూడదని, లేని వాటిని వెంటనే తెప్పించాలని అన్నారు. ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న నూతన బిల్డింగ్ ని పరిశీలించారు. కూలీలను ఎక్కువగా ఏర్పాటు చేసుకొని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చేలాగా కృషి చేయాలని కాంట్రాక్టర్ కి సూచించారు.ఈ కార్యక్రమం లో రెసిడెన్సి మెడికల్ ఆఫిసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రశాంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశుగణన పకడ్బందీగా నిర్వహించాలి..

- పశుగణన వాల్ పోస్టర్ ఆవిష్కరణ
- పశు జంతు గణన వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28 వరకు పశు పోషకులు సమాచారం అందించి సహకరించండి
- కలెక్టర్ హనుమంత్ కె జండేగా



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ,భువనగిరి కలెక్టరేట్ అక్టోబర్ 26 (జనంసాక్షి):**
జిల్లాలో 21 వ అఖిల భారత పశుగణను పకడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హనుమంతు కె జెండగే ఆదేశించారు.శనివారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ వి. కృష్ణ, మండలాల పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ బి శివరామకృష్ణ, డాక్టర్ ఔ సంతోష్, డాక్టర్ అనిల్ కుమార్ లతో కలిసి, పశు గణన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప శుగణన సర్వే నాలుగు నెలల పాటు ఉంటుందని వచ్చే ఏడాది ఫిబ్రవరి, 25 వరకూ కొన సాగుతుందనీ, శిక్షణ పొందిన 130 మంది ఎన్యూ మరేటర్లు జిల్లాలోని ఆరు మునిసిపాలతలు, (17) మండలాలలోని (421) గ్రామ పంచాయితాలు మరియు వాటి శివారు గ్రామాలు అన్నింటిలోనూ, ఇల్లులు తిరిగి ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, ఎందులు కుక్కలు, బాతులు, కోళ్ళు, గాడిదలు, గుర్రాలు మొదలైన వాటి సంఖ్య వివరాలు సేకరించి, మొబైల్ యాప్ ద్వారా అనేక్ లో పొందు పరుస్తారనీ చెప్పారు.కాబట్టి పశుపోషకులు వారి వద్దకు వచ్చిన ఎన్యూమరేటర్లకు సవంకరించి, ఏశువుల వివరాలను తెలుప వలసిందిగా జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ వంటనూనె ధరల పెరుగుదల!




న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (జనంసాక్షి) : గడచిన కొన్ని నెలలుగా దేశీయంగా వంటనూనెల ధరలు భారీగా పెరిగాయి. రష్యా-ఉక్రెయిన్ యద్ధం సమయంలో పెరిగిన రేట్ల మంట ఇప్పటికీ సామాన్యులను దహించివేస్తూనే ఉంది. దీని తర్వాత రేట్లు కొంత తగ్గినప్పటికీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూనెల దిగుమతిపై సుంకాన్ని పెంచటంతో మళ్లీ వంట నూనెల రేట్లు భారీగా పెరిగాయి. గత కొన్ని సంవత్సరాలుగా దీపావళి నాటికి ఎడిబుల్ ఆయిల్స్ ధరలు పెరిగిన ఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. ఈసారి కూడా పండుగలకు ముందు ఎడిబుల్ ఆయిల్ ధరలు పెరిగాయి. గత నెలలో పామాయిల్ ధర 37 శాతం పెరిగింది. దీంతో దేశంలోని స్నాక్స్ తయారు చేసేందుకు పామాయిల్ ఉపయోగించే రెస్టారెంట్లు, హెూటళ్లు, స్వీట్ల ధరలు కూడా భారీగా పెంచుతున్నాయి. గృహాల్లో సాధారణంగా ఉపయోగించే ఆవనూనె ధర ఇదే కాలంలో 29 శాతం పెరిగింది. సెప్టెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగి తొమ్మిది నెలల గరిష్ఠమైన 5.5 శాతానికి చేరుకుంది. దీంతో అమెరికా సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్లను 50 బేసిస్ పాయింట్ల మేర తగ్గించినప్పటికీ భారతీయ సెంట్రల్ బ్యాంక్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.

గత నెలలో ప్రభుత్వం ముడి సోయాబీన్, పామ్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాలను పెంచిన సంగతి తెలిసిందే. దీని కారణంగా రిటైల్ మార్కెట్లలో లీటరుకు నూనె ప్యాకెట్లపై రూ.20-25 మేర పెరుగుదలను చూశాయి. దేశంలో నెలరోజులకు పైగా సరిపడా ఆయిల్ నిల్వలు ఉన్నాయని, ధరలను వ్యాపారులు పెంచవద్దని కేంద్ర ప్రభుత్వం సూచించినప్పటికీ రిటైల్ మార్కెట్లలో ఆ ప్రభావం ఏమాత్రం అస్సలు కనిపించలేదు. ఈ క్రమంలో సెప్టెంబర్ 14 నుంచి ముడి పామ్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతానికి పెంచింది. ఇదే సమయంలో రిఫైన్డ్ ఎడిబుల్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని గతంలో ఉన్న 13.7 శాతం నుంచి 35.7 శాతానికి పెంచారు.

గత నెలలో అంతర్జాతీయంగా క్రూడ్ పామాయిల్ ధర 10.6 శాతం, సోయాబీన్ ఆయిల్ ధర 16.8 శాతం, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర 12.3 శాతం పెరిగాయి. భారత్ తన వంటనూనె అవసరాలను తీర్చుకోవటానికి భారీగా దిగుమతులపై ఆధారపడి ఉంది. ప్రస్తుతం 58 శాతం డిమాండ్ దిగుమతుల రూపంలోనే తీర్చబడుతోంది. వెజిటబుల్ ఆయిల్స్ రెండవ అతిపెద్ద వినియోగదారుగా ఇండియా ప్రపంచంలో కొనసాగుతోంది. దిగుమతి సుంకాలు తగ్గే అవకాశం లేనందున వినియోగదారులు రాబోయే కొద్ది నెలల వరకు ధరలు పెరగవచ్చని తెలుస్తోంది. ఈ నెలలో మార్కెట్లోకి వేరుశనగ, సోయా పంట వస్తున్నందున ధరలు తగ్గే అవకాశం ఉండొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. నూనె గింజల ఉత్పత్తిలో భారత్ స్వయం సమృద్ధి సాధించటం అవసరం.




## టీవీఎస్ నుంచి రైడర్ ఐగో మోటార్ సైకిల్



హైదరాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి) : ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ టీవీఎస్ మోటార్స్ తన టీవీఎస్ రైడర్ ఐగో మోటారు సైకిల్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.98,389 (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టీవీఎస్ రైడర్ మోటారు సైకిళ్ల విక్రయాలు పది లక్షల మార్కుకు చేరుకున్న నేపథ్యంలో టీవీఎస్ రైడర్ ఐగో మోటారు సైకిల్ తీసుకొచ్చింది. ఆరు మోటారు సైకిళ్ల టీవీఎస్ రైడర్ లైనప్‌లో నాలుగో స్థానంలో నిలుస్తుంది.

టీవీఎస్ రైడర్ ఐగో మోటారు సైకిల్ 124.8 సీసీ ఆయిల్ కూల్డ్, ట్రిపుల్ వాల్వ్, సింగిల్ సిలిండర్ ఇంజిన్ తో వస్తుంది. ఈ ఇంజిన్ దాదాపు 7500 ఆర్పీఎం వద్ద 11.2 బీహెచ్పీ విద్యుత్, 6000 ఆర్పీఎం వద్ద 11.7 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. అర్బన్ యూజర్ల కోసం డిజైన్ చేసిన టీవీఎస్ రైడర్ ఐగో 5-స్పీడ్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్ కలిగి ఉంటుంది. ఐగో అసిస్ట్ టెక్నాలజీతో టీవీఎస్ రైడర్ ఐగో మోటారు సైకిల్ వస్తుంది. టీవీఎస్ రైడర్ మోటారు సైకిల్ మాదిరిగానే రైడర్ ఐగో బైక్ లోనూ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్, కమ్యూటర్ స్టైల్ రైడింగ్ పొజిషన్ లో స్ప్లిట్ సీటు ఉంటుంది. అల్లాయ్ వీల్స్ మీద బ్రైట్ రెడ్ పెయింట్, నార్డో గ్రే కలర్ లో మోటారు సైకిల్ వస్తుంది.

టీవీఎస్ రైడర్ ఐగో మోటారు సైకిల్ టీవీఎస్ కనెక్ట్ యాప్ ద్వారా స్మార్ట్ ఎక్స్ కనెక్ట్‌తోపాటు రైడర్ ఐగో మోటారు సైకిల్ యాక్సెస్ చేయొచ్చు. టర్న్ బై టర్న్ నేవిగేషన్, కాల్ హ్యాండ్లింగ్, నోటిఫికేషన్ మేనేజ్ మెంట్‌కు మద్దతుగా రివర్స్ ఎల్సీడీ క్లస్టర్ ఉంటుంది. మొబైల్ యాప్ లో వాయిస్ అసిస్ట్ కూడా ఉంటుంది. యాప్ ద్వారా రైడ్ డిటెల్స్, బైక్ ఓవర్ వ్యూ, లైవ్ డాష్ బోర్డ్ తదితర వివరాలు ఉంటాయి. ఫైవ్ స్టెప్ అడ్జస్టబిలిటీతోపాటు గ్యాస్ చార్జిడ్ మోనో షాక్, టెలిస్కోపిక్ ఫ్రంట్ సస్పెన్షన్ ఉంటాయి. 240 ఎంఎం డిస్క్ ఫ్రంట్ బ్రేక్, రేర్ డ్రమ్ బ్రేక్ ఉంటాయి.



## మార్కెట్‌లోకి బజాజ్ పల్సర్ ఎన్125

హైదరాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి) : బజాజ్ ఆటో తన బజాజ్ పల్సర్ ఎన్125 మోటారు సైకిల్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రెండు వేరియంట్లు - ఎల్ఈడీ డిస్క్, ఎల్ఈడీ డిస్క్ బీటీ వేరియంట్లలో లభిస్తుంది. ఎల్ఈడీ డిస్క్ వేరియంట్ రూ.94,707 (ఎక్స్ షోరూమ్), ఎల్ఈడీ డిస్క్ బీటీ వేరియంట్ రూ.98,707 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఈ మోటారు సైకిల్ 124.58సీసీ, ఎయిర్ కూల్డ్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ 12 హెచ్పీ విద్యుత్, 11 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ కలిగి ఉంటుంది. ఫ్యుయల్ ట్యాంకు 9.5 లీటర్ల కెపాసిటీతో వస్తుంది. ఫ్రంట్‌లో టెలిస్కోపిక్ ఫోర్క్, రేర్‌లో మోనోషాక్, ఫ్రంట్‌లో 240ఎంఎం డిస్క్ బ్రేక్, 130 ఎంఎం రేర్ డ్రమ్ బ్రేక్ ఉంటాయి వేరియంట్ల వారీగా న్యూ బజాజ్ పల్సర్ ఎన్ 125 మోటారు సైకిల్ ఫీచర్ల గురించి తెలుసుకోండి.

బజాజ్ న్యూ పల్సర్ ఎన్125 బేస్ వేరియంట్ మోటారు సైకిల్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్, డిస్క్ బ్రేకులతో వస్తుంది. ఓడోమీటర్, ట్రిప్ మీటర్, న్యూట్రల్ ఇండికేటర్ మాదిరిగా టెల్ టేల్ సైన్స్, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, సైడ్ స్టాండ్, ఫ్యుయల్ గేజ్, సెల్ఫ్ స్టార్టర్ విత్ ఆప్షనల్ కిక్ స్టార్టర్ ఉంటాయి. ఎబోనీ బ్లాక్, కాక్ టెయిల్ వైన్ రెడ్, పెరల్ మెటాలిక్ వైట్, కరేబియన్ బ్లూ రంగుల్లో లభిస్తాయి.

బజాజ్ పల్సర్ ఎన్125 ఎల్ఈడీ డిస్క్ బీటీ వేరియంట్ మోటారు సైకిల్ బ్లూ టూత్ కనెక్టివిటీ ఉంటుంది. దీనివల్ల కాల్, మెసేజ్ అలర్ట్ పొందొచ్చు. క్లచ్ ప్రెస్ చేసి మోటార్ సైకిల్ స్టార్ట్ చేయడానికి వీలుగా ఇంటిగ్రేటెడ్ స్టార్టర్ జనరేటర్ (ఐఎస్‌జీ) ఉంటుంది. త్రీ డ్యుయల్ టోన్ షేడ్స్ లో లభిస్తుందీ బైక్. ఎబోనీ బ్లాక్ విత్ కాక్ టెయిల్ వైన్ రెడ్, ఎబోనీ బ్లాక్ విత్ పర్పుల్ ఫరీ, ఫ్యూటర్ గ్రే విత్ సిట్రస్ రష్ రంగుల్లో లభిస్తుంది.





## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం..

- మిత్రపక్షాల కోసం కేజ్రీవాల్ ప్రచారం

ముంబై, అక్టోబర్ 26 (జనంసాక్షి) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయించింది. అయితే ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ-ఎస్పీ, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ విషయాన్ని శనివారం తెలిపారు. 'పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మహారాష్ట్ర ఎన్నికల్లో ఎంవీఏ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తారు. ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్రలో పోటీ చేయదు' అని ట్వీట్ చేశారు.

## అమెరికాకు చేరుకున్న నారాలోకేశ్

- పెట్టుబడులే లక్ష్యంగా పర్యటన



న్యూఢిల్లీ, అక్టోబర్ 26 (జనంసాక్షి) : పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో నగరానికి చేరుకున్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఎయిర్‌పోర్టులో ఐటీ సర్వ్, ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు అపూర్వ స్వాగతం పలికారు. ఏపీలో ఎన్డీఏ కూటమి "అఖండ" విజయం సాధించిన తర్వాత తొలిసారిగా అమెరికాలో లోకేష్ పర్యటిస్తున్నారు. అక్టోబర్ 25 నుంచి నవంబర్ 1వ తేదీ వరకు మంత్రి లోకేష్ అమెరికా పర్యటన సాగనుంది. ఈనెల 29న లాస్ వేగాస్ నగరంలో జరుగనున్న ఐటీ సర్వీస్ సినర్జీ 9వ సదస్సుకు మంత్రి హాజరుకానున్నారు. 31న అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో లోకేష్ పాల్గొననున్నారు. శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వై2కె బూమ్ నేపథ్యంలో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో ఐటీ శరవేగంగా అభివృద్ధి చెందిందని, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఏఐ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి సాధించబోతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అనుకూలతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలను మంత్రి వివరించారు. భారత్‌లో రాబోయే పాతికేళ్లలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయని , పరిపాలనలో ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలను అందించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. నాలుగవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేతృత్వంలో యువనాయకత్వం చురుగ్గా పనిచేస్తోందన్నారు. మంత్రివర్గంలో 17 మంది కొత్తవారే ఉన్నారని.. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో మ్యాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ, బయో ఎనర్జీ, ఆక్వా, పెట్రో కెమికల్ రంగాల్లో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి ద్వారా పేదరిక నిర్మూలనకు సీఎం సరికొత్త పీ-4 విధానానికి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తీసువస్తామన్నారు. పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా నైపుణ్యతతో కూడిన మానవవనరులను అందించడానికి, తద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విద్యారంగంలో కూడా సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. నవీన ఆవిష్కరణల కోసం విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు ప్రాధాన్యతనిస్తూ రీసెర్చి సెంట్రిక్‌గా చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి

- ఆస్తులకు వారి పేర్లు పెట్టుకుంటే వారివే అవతాయా?
- మేము ఆనాడు అభ్యంతరం చెప్పలేదు కనుకే పేర్లు వచ్చాయి
- తల్లిని కోర్‌ఉటకు ఈడ్చే కొడుకు ఉంటాడా..
- ఇది ఘర ఘర్‌కీకహానీ ఎలా అవుతుంది
- మీడియా సమావేశంలో షర్మిల కన్నీటి పర్యంతం



విజయవాడ, అక్టోబర్26 (జనంసాక్షి) : వైవీ సుబ్బారెడ్డి.. జగన్ మోచేతి నీళ్లు తాగే వ్యక్తి అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. అన్ని కుటుంబాల్లో ఉంటే వ్యవహారం అంటూ తమఆస్తులపై జగన్ చేసిన వ్యాఖ్యలపై షర్మిల మండిపడ్డారు. తల్లిపై కేసులు పెట్టి కోర్టుకు లాగడం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమోషన్‌కు గురైన షర్మిల కన్నీటి పర్యంత అయ్యారు. విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సుబ్బారెడ్డి వ్యాఖ్యపై స్పందించారు. 'న బిడ్డలు కూడా మీ కళ్ల ముందే పెరిగారు.. వారికి అన్యాయం చేయాలని ఎలా అనిపించింది. అన్ని విషయాలు తెలిసి కూడా బాబాయి ఎందుకిలా మాట్లాడుతున్నారు' అని కన్నీటి పర్యంతమయ్యారు. జగన్ పదవులు ఇస్తే సుబ్బారెడ్డి అనుభవిస్తున్నారు.. ఆయన అలా మాట్లాడకపోతే ఇంకెలా మాట్లాడుతారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు సుబ్బారెడ్డి, ఆయన కుమారుడు ఆర్థికంగా లాభపడ్డారు. సుబ్బారెడ్డే కాదు.. సాయిరెడ్డి కూడా అలాగే మాట్లాడొచ్చు. ఎందుకంటే ఆయన కూడా వాళ్ల టీమ్‌లోనే ఉన్నారు. జగన్ పక్కన వాళ్లు ఉన్నారని తెలిసి కూడా నిన్న రాసిన లేఖలో వాళ్ల పేర్లు ప్రస్తావించాను. నేను చెబుతున్నది నిజమని ప్రమాణం చేయగలను. సుబ్బారెడ్డి చెబుతున్నది కూడా నిజమని ఆయన ప్రమాణం చేయగలరా? నలుగురు మనవళ్లకు ఆస్తిలో సమాన వాటా అని రాజశేఖర్‌రెడ్డి బ్రతికుండగానే చెప్పారు. ఇది నిజం.. నా బిడ్డలమీద ప్రమాణం చేసి చెబుతున్నా. ఇది నిజం కాదని.. సుబ్బారెడ్డి, జగన్ ఇద్దరూ వారి బిడ్డలపై ప్రమాణం చేసి చెప్పగలరా? నాకు రావాల్సిన ఆస్తిలో వాటా ఇవ్వకుండా ఏవో చెబితే ఎలా? నా మేలు కోరతానని వైఎస్‌కు జగన్ మాట ఇచ్చారు. సాక్షిలో, భారతి సిమెంట్స్‌లో వాటాలు మావని జగన్ ఎలా చెబుతారు? కంపెనీలకు భారతి, జగతి అని వాళ్ల పేర్లు పెట్టుకున్నారట. ఆరోజు ఆ పేర్లు పెట్టుకోగలిగారంటే కారణం.. రాజశేఖర్‌రెడ్డి అనుమతిచ్చారు, నేను అడ్డు చెప్పలేదు కాబట్టే. పేర్లు పెట్టుకున్నంత మాత్రాన ఆస్తులు మొత్తం వారివే అనే రూల్ ఏమైనా ఉందా? ఆస్తులు మొత్తం జగన్‌వే కాబట్టి ఆయన జైలుకు వెళ్లారని సుబ్బారెడ్డి చెబుతున్నారు. భారతి పేరు మీద ఆస్తులు ఉంటే ఆమె ఎందుకు జైలుకు వెళ్లలేదు? ఎవరైనా గిఫ్ట్ ఇస్తే ఎంవోయూ రాసుకుంటారా? మీరు ఎంవోయూ రాశారంటేనే ఇవ్వాల్సిన బాధ్యత ఉందని అర్థం. దీనికి సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి. కన్నతల్లిపై కేసు వేసిన వ్యక్తి ఈ లోకంలో ఎవరైనా ఉన్నారా? ఇలాంటి గొడవలు అందరి ఇళ్లలో ఉండేవే అని అని సునాయాసంగా మాట్లాడుతున్నారు. మీకు మానవత్వం లేదా?ఎవరో మాట్లాడితే బాధపడేదాన్ని కాదు.. సుబ్బారెడ్డి బాబాయి మాట్లాడే వరకు చాలా బాధపడ్డా. కళ్లలో నీళ్లు తిరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కోసం నేను, అమ్మ.. ఎంతో కష్టపడ్డాం. ఐదేళ్లుగా ఎంవోయూ నా దగ్గర ఉన్నా ఒక్క మీడియా హౌస్‌కు వెళ్లలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎంవోయూ వాడుకోలేదు.. ఎక్కడా బయటపెట్టలేదు. వైఎస్ కుటుంబం గురించి చెడ్డగా చెప్పుకొంటారనే ఎంవోయూ గురించి ఎప్పుడూ చెప్పలేదు. జగన్ కోసం రెండు ఎన్నికల్లో పాదయాత్ర చేశా. చెల్లి కోసం ఇది చేశానని జగన్ జన్మలో ఒక్కటైనా చెప్పగలరా? జగన్ బెయిల్ రద్దవుతుంది కాబట్టి కోర్టులో కేసు వేశామని చెబుతున్నారు. తనకి లాభం జరుగుతుంది అంటే తల్లిని కోర్టుకు ఈడుస్తారా? సొంత కుమారుడే తల్లిని కోర్టుకు లాగడం దారుణం కాదా? రాజశేఖర్‌రెడ్డి పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోతే.. కేసు నుంచి జగన్ బయటపడటం అసాధ్యమని భావించి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మూడు కోర్టుల చుట్టూ తిరిగి రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఎఫ్ఐఆర్‌లో చేర్పించారు. తనకు లాభం జరుగుతుందనుకుంటే ఎంతటివారినైనా జగన్ అణచివేస్తారు. విజయమ్మను కోర్టుకు లాగడానికి కారణం ఎవరు? మీ నాయకుడు ఎలాంటి వాడో వైకాపా శ్రేణులు ఆలోచించాలి. జగన్ లాంటి వ్యక్తి నాయకుడో.. శాడిస్టో వైకాపా నేతలు అర్థం చేసుకోవాలి. నేనేం తప్పు చేశానో చెప్పాలని వైకాపా నేతలు, కార్యకర్తల్ని అడుగుతున్నా అని షర్మిల అన్నారు.

## ఐడీఎఫ్ దాడుల్లో ఇద్దరు సైనికులు మృతి

- ప్రకటించిన ఇరాన్



గాజా, అక్టోబర్ 26 (జనంసాక్షి) : ఇరాన్‌పై ప్రతికారేచ్చతో రగిలిపోతున్న ఇజ్రాయెల్.. అన్నంత పనీ చేసింది. టెహ్రాన్‌పై బాంబుల వర్షం కురిపించింది. ఇరాన్‌కు చెందిన సైనిక స్థావరాలే లక్ష్యంగా శనివారం తెల్లవారుజామున నుంచి ఇజ్రాయెల్ దళాలు విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇద్దరు సైనికులు మరణించినట్లు ఇరాన్ తాజాగా ప్రకటించింది. కాగా, ఈనెల 1న ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. దాదాపు 200 మిసైల్స్‌ను టెల్‌అవీవ్‌పై ప్రయోగించింది. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ అప్పట్లోనే ప్రతిజ్ఞ చేసింది. తాజాగా ఇరాన్‌పై ఐడీఎఫ్ ఎదురుదాడులతో విరుచుకుపడింది. మరోవైపు తాజా దాడులపై ఇరాన్ స్పందించింది. మూడు సైనిక స్థావరాలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకొని దాడులు చేసినట్లు తెలిపింది. ఈ దాడుల్లో పరిమితి స్థాయిలో మాత్రమే నష్టం వాటిల్లిందని వెల్లడించింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ ప్రకటన చేసింది.

### విమాన రాకపోకలు రద్దు

మరోవైపు ఐడీఎఫ్ ప్రతీకార దాడుల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌కు రాకపోకలు సాగించే అన్ని విమానాలను రద్దు చేసింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, భద్రతా సమస్యల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. తదుపరి నోటీసులు వచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ పౌర విమానయాన సంస్థ ప్రతినిధి జాఫర్ యాజర్లో వెల్లడించారు. అన్ని మార్గాల్లోని విమానాలను రద్దు చేసినట్లు స్పష్టం చేశారు.

### అందుకే ఎదురుదాడులు : ఐడీఎఫ్

ఇజ్రాయెల్‌పై ఇరాన్ తరచూ దాడులకు దిగుతున్నది, ప్రతీకరంగా ఎదురు దాడులు ప్రారంభించామని ఐడీఎఫ్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ప్రస్తుతం ఇరాన్‌లోని సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఖచ్చితమైన దాడులు నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ చేసిన దాడులకు ప్రతిస్పందనగా ఐడీఎఫ్ దాని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచంలోని అన్ని సార్వభౌమ దేశాల మాదిరిగానే ఇజ్రాయెల్‌కు ప్రతిస్పందించే హక్కు, బాధ్యత ఉందన్నారు. మా దేశాన్ని, ప్రజలను రక్షించుకునేందుకు ఏదైనా చేస్తామని స్పష్టం చేశారు.

## బాలికను లైంగికంగా వేధించిన తాంత్రికుడు

- చితకబాదిన జనం

లక్నో, అక్టోబర్ 26 (జనంసాక్షి) : పొలంలో పని చేసుకునే కుటుంబం వద్దకు తాంత్రికుడు వెళ్లాడు. ఆకలిగా ఉందని వారితో చెప్పాడు. తినేందుకు ఏదైనా తెచ్చేందుకు పెద్దలు వెళ్లగా ఒంటరిగా ఉన్న బాలికను తన ఇంటికి తీసుకెళ్లాడు. ఆ బాలిక పట్ల అసభ్య కరంగా ప్రవర్తించి లైంగికంగా వేధించాడు. తన కుటుంబానికి ఆమె చెప్పడంతో వారు ఆగ్రహంతో రగిలిపోయారు. ఆ తాంత్రికుడ్ని చితకబాదారు. ఉత్తరప్రదేశ్‌లోని మోహన్ లాల్‌గంజ్‌లో ఈ సంఘటన జరిగింది. తాంత్రికుడు మేకు లాల్ బాబా కొన్నేళ్లుగా భూతవైద్యం చేస్తున్నాడు. గ్రామం వెలుపల ఒక గుడిసెలో నివసిస్తున్నాడు. ఆ గ్రామంలో కొంత భూమి కూడా అతడికి ఉంది. శుక్రవారం పొలాల్లో పంటలు కోసే కాంట్రాక్టు పని తీసుకున్న దంపతుల వద్దకు ఆ బాబా వెళ్లాడు. తనకు ఆకలిగా ఉందని తినేందుకు ఏదైనా ఇవ్వమని అడిగాడు. దీంతో ఆ దంపతులు 11 ఏళ్ల కుమార్తెను ఇంట్లో వదిలి సమోసాలు తెచ్చేందుకు వెళ్లారు. ఆ తర్వాత బాబా ఆ బాలికను తన గుడిసెలోకి తీసుకెళ్లాడు. ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. మరోవైపు ఇంటికి తిరిగి వచ్చిన తల్లిదండ్రులకు ఈ విషయాన్ని ఆ బాలిక చెప్పింది. ఇది తెలిసి ఆ కుటుంబంతోపాటు గ్రామస్తులు ఆగ్రహంతో రగిలిపోయారు.

## సంక్షిప్తంగా..

### జిల్లాస్థాయి పోటీలకు అలీపూర్ విద్యార్థిని



**రాయికల్ అక్టోబర్ (జనం సాక్షి):** ఇటీవల జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17బాలికల కబడ్డీ పోటీల్లో అల్లీపూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఏం. డి. కామర్ సుల్తానా అత్యంత ప్రతిభ కనబరచి ఈ నెల 27న రాజన్న సిరిసిల్ల జిల్లా కోడూరుపాక లో జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కబడ్డి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్తినిని ఉపాధ్యాయులు గ్రామపెద్దలు అభినందించారు.

### ఆపదలో అండగా..

**రోగులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని, (జనంసాక్షి):** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మల్హర్ రావు మండలం గాదంపల్లి గ్రామానికి చెందిన నల్ల మహేందర్ కు 2.50 లక్షల మంజూరు చేసి ఇప్పించారు. మహేందర్ కిడ్నీ కి సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శనివారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

### టూరిజంను అభివృద్ధి పరిచేందుకు చర్యలు

**అచ్చంపేట శివారులో స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆశిస్ సంగ్వాన్**



**నిజంసాగర్ అక్టోబర్ 26 (జనంసాక్షి)** నిజంసాగర్ మండలంలోని అచ్చంపేట శివారులో టూరిజం స్థలాన్ని శనివారం నాడు జిల్లా కలెక్టర్ ఆశిస్ సంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టూరిజంను అభివృద్ధి చేయడానికి ప్రభత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దానిలో భాగంగానే స్థలాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట టూరిజం శాఖ అధికారులు రాజు,హరి.డీఎల్ పి ఓ, తహసిల్దార్ భిక్షపతి, తదితులున్నారు.

### పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**పెద్ద కొడప్గల్ (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలను శనివారం ఎంఈవో ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అటెండెన్స్, రికార్డులను పరిశీలించారు. తప్పకుండా సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కమల, ఉపాధ్యాయురాలు ఉన్నారు.

### ఘనంగా ముత్యాల పోచమ్మ బోనాలు

**పెద్ద కొడప్గల్ (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామంలో శనివారం ముత్యాల పోచమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించారు. మీ సందర్భంగా గ్రామంలోని ప్రతి గడప నుండి అమ్మవారికి బోనాలు తీసి, శోభయాత్రగా వెళ్లి బోనం సమర్పించారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కలకాలం సంతోషంగా ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధువులు ఉన్నారు.



# ఆలయంలో అంతర్యుద్ధం

**వేములవాడ రాజన్న దేవస్థానంలో సూపరిండెంట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది మధ్య వాగ్వాదం**

- హుండీ లెక్కింపులో ఔట్సోర్సింగ్ సిబ్బంది చేతివాటం
- వివాదాలు మాని ఆలయ పవిత్రతను కాపాడాలంటున్న భక్తులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోవడానికి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు. అయితే ఆలయంలో విధులు నిర్వహించాల్సిన కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆలయంలో ఓ సూపరింటెంట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది మధ్య విధి నిర్వహణలో ఒకరినొకరు వాదులాడుకున్నారు. సంబంధిత ఔట్సోర్సింగ్ సిబ్బందిని విధులు సక్రమంగా నిర్వహించాలని సూపరిండెంట్ తెలపగా ఇద్దరు మధ్య మాట మాట పెరగి వ్యక్తిగత దూషణలకు దిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల పలువురు ఉద్యోగులు తమకు కేటాయించిన విధుల్లో ఉండకుండ, తమ సొంత పనులకు వెళ్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. కింది స్థాయి సిబ్బందిని విధుల్లో ఉంచుతూ అధికారులు సొంత పనులకు సమయం కేటాయిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఆలయంలో ఇలాంటివి జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లడం లేదా, లేక అధికారులు పట్టించుకోవడం లేదా అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.

**హుండీ లెక్కింపులో చేతివాటం...**

గురువారము ఆలయ ఓపెన్ స్లాబ్ లో స్వామి వారి హుండీలలో భక్తులు వేసిన డబ్బుల హుండీ లెక్కింపులను చేపట్టారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అక్కడ ఉన్న అధికారుల కండ్లు కప్పి డబ్బులను కాజేశాడు. ఆ వ్యక్తిని గమనించిన ఎస్పీఎఫ్ సిబ్బంది పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద నుంచి రూ 40 వేలు రికవరీ చేశారు. ఈ విషయాన్ని సైతం ఆలయ అధికారులు బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచారు. విషయం శుక్రవారం ఉదయము బయటకు పోక్కడంతో ఔట్సోర్సింగ్ సిబ్బందిని విడుదల నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు.

**భక్తులలో విశ్వాసాన్ని పెంపొందించాలి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి రోజు వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా భక్తులలో విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ఆలయ ఉద్యోగులు విధులు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

# రామగుండం అభివృద్ధియే ధ్యేయం

- రూ.1.45 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం..
- కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లు అభివృద్ధి చేస్తాం..
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి:** పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి అనేక మార్గాలు ఉన్నా గత పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు గోదావరిఖని పరిస్థితి నెలకొందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ ఫైవ్‌ఇంక్‌లైన్ చౌరస్తా సమీపంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.45 కోట్లతో 'అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్' భవన నిర్మాణ పనులకు మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ,స్థానిక పదకొండవ డివిజన్ కార్పొరేటర్ పెద్దలి తేజస్విని-ప్రకాష్‌తో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మక్కాన్ మాట్లాడుతూ ఏలాంటి అవినీతికి తావులేకుండా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్ని డివిజన్లను అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం కార్పొరేషన్‌ను బొందల గడ్డగా గత పాలకులు చేసి ఉన్నదంతా దండుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్ట ఆనంద పడుతున్న బిఆర్‌యస్ ప్రభుత్వం ఎన్ని అవాకులు చెవాకులు పలికిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐటీ మంత్రి వర్యులు శ్రీధర్‌బాబు ఆలోచన విధానంతో, ఉప-ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సలహాలతో రామగుండం ను అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఇప్పటికే మాట ఇచ్చిన హామీలలో 5 హామీలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రామగుండంను అర్బన్ అథారిటీ అభివృద్ధి ద్వారా అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్ (అడిషనల్ కలెక్టర్) అరుణశ్రీ, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

**పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్..**



**గోదావరిఖని,జనంసాక్షి:** జీవితంలో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలి అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్-డే) సందర్భంగా గోదావరిఖని సబ్-డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో గోదావరిఖని-1టౌన్ మోడల్ పోలీస్ స్టేషన్‌లో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ముఖ్యఅతిధిగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీగారు మాట్లాడుతూ అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు .అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన వారి అందరిని సీపీ అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 200 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సీపీ గారు రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని 2-టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సీఐ ప్రవీణ్‌కుమార్, మంథని సిఐ రాజు, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు త్యాగరాజస్వామి శతగళ ఆరాధన

**బోధన్, అక్టోబర్ 26 (జనంసాక్షి):** సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి శతగళ ఆరాధన ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు ప్రతాప శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ మేరకు ఈ నెల 27వ తేదీ అక్టోబర్ 2024 ఆదివారం నాడు బోధన్ శక్కర్ నగర్ లోని శ్రీరామ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. వారి తల్లిదండ్రులైన స్వర్గీయ ప్రతాప అన్నపూర్ణ మరియు స్వర్గీయ రామకృష్ణయ్యల జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. దాదాపుగా 100 పైచిలుకు సంగీత కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత ఆచార్యులు డాక్టర్ మండా సర్వేశ్వరరావు, డాక్టర్ టి స్వప్న రాణి, శ్రీ రాకేష్ వైద్య, అతిథులుగా శేష తల్ప సాయి కందకుర్తి యాదవ రావు, డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొంటున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంగీత సాహిత్య అభిమానులు అందరూ పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకుల పక్షాన ప్రతాప గౌరీ శంకర శాస్త్రి, ప్రతాప సత్య సాయిబాబా తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సంగీతాచార్యులు డా.టి స్వప్న రాణి , డాక్టర్ కాసర్ల నరేష్ రావు, చంద్రాచార్య భాస్కర్ రాజు, శర్మ పాల్గొన్నారు.



## గురుకుల విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచాలి

- ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ను కేటాయించాలి
- సీనియర్ స్వేరో మొగురం రమేష్



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** గురుకుల విద్యాలయాలు, వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలను 40 శాతం పెంచాలని ఉన్నతాధికారుల కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేయడం హర్షణీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సీనియర్ స్వేరో మొగురం రమేష్ అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా గురుకుల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లను కోరారు. గురుకులాల్లో చదివే విద్యార్థుల ఉత్తీర్ణతలో ప్రిన్సి పల్స్, ఉపాధ్యాయులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగుల జీతాలను సరైన సమయంలో ఇవ్వాలని గురుకులాల్లో వైద్యం కోసం ఒక ఎంబిబిఎస్ వైద్య అధికారిని కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## బీజేపీ నన్ను జైల్లోనే చంపేందుకు కుట్రపన్నింది

22 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఉంది. ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు లేదు. ఉచిత రేవూరి పంపిణీ చేస్తున్నారని బీజేపీ వాళ్లు నన్ను దుర్భాషలాడుతున్నారు. బీజేపీ తప్పుడు కేసులో నన్ను జైలుకు పంపింది. మళ్లీ నన్ను సీఎం చేయండి." అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పై శుక్రవారం దాడికి ప్రయత్నించారు. కేజ్రీవాల్ పాదయాత్ర చేస్తున్న సమయంలో వికాస్‌పురిలో ఈ ఘటన చోటుచేసుకుంది. 'కొందరు బీజేపీ గూండాలు తమపై దాడికి ప్రయత్నించారు' అని ఆప్ చెబుతోంది. 'బీజేపీ గూండాలు కేజ్రీవాల్ దగ్గరికి వచ్చారని, పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని' ఆప్ ఆరోపించింది. ఈ ఘటనను పార్టీ సీరియస్‌గా తీసుకుని పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ ప్రభుత్వ మంత్రి సౌరభ్ భరద్వాజ్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. ఈడీ, సీబీఐ, జైలుతో కేజ్రీవాల్‌ను అణిచివేయాలని ప్రయత్నించగా.. ఫలించలేదని.. దీంతో బీజేపీ ప్రజలు అరవింద్ కేజ్రీవాల్ జీపై దాడికి యత్నించిందని ఆరోపించారు. కేజ్రీవాల్‌కి ఏదైనా జరిగితే దానికి నేరుగా బీజేపీయే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

## సేవాభారతి సేవలు అద్భుతం

**ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**జగిత్యాలఅక్టోబర్26,(జనంసాక్షి)** ఆర్ ఎస్ ఎస్ అనుబంధ సంస్థ సేవాభారతి ద్వారా పేద, గ్రామీణ విద్యార్థులకు, మహిళల అభ్యున్నతి కోసం వాల్మీకి ఆవాసం-సేవా భారతి జగిత్యాల శాఖ అందిస్తున్న సేవలు అమోఘమని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. వాల్మీకి ఆవాసం-సేవా భారతి ధరూర్ క్యాంప్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో మూడవ బ్యాచ్ కు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ముగిసిన సందర్భంగా సంబంధిత సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి, సేవాభారతి రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రీవాసు, ఆవాసం అధ్యక్షుడు జిడిగే పురుషోత్తం, రోటరీ క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్ వొద్ది శ్రీలతారామ్మోహనరావు, నిర్వాహక ప్రతినిధులు సందెల్లి మదన్ మోహన్ రావు, అశోక్ రావు, బెజ్జంకి సంపూర్ణ చారి, మహిపాల్ రెడ్డి, స్రవంతి, కోటగిరి సంధ్యారాణి, స్వప్న,అమల, శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు నక్క కవిత, కవోష్ణ, సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆధునిక పరిస్థితులలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా, స్వయంశక్తితో ఎదగడానికి ముందుకు రావాలన్నారు. స్వశక్తి సంఘాల ద్వారా మహిళలు తమకు తాము ఎదుగుతూ... కుటుంబానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఆర్థికంగా ఎదగడానికి, ఆత్మస్థైర్యం పెంపొందించడానికి మహిళలకు, యువతులకు వివిధరకాల వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవాభారతి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సేవాభారతి ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీవాసు మాట్లాడుతూ... సేవాభారతి ద్వారా దేశ వ్యాప్తంగా మహిళలు, యువత, విద్యార్థులకు అండగా ఉంటూ, వారి వారి జీవితాలను సవ్యమైన దిశలో నడిపించుకోవడానికి అనేక రకాల శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. యూవత పెడదారి పెట్టకుండా చిన్ననాటినుంచే తల్లితండ్రులు పిల్లలకు సంస్కారం నేర్పినపుడే సమాజం, వారి వారి కుటుంబాలు బాగుంటాయన్నారు.

అలాగే, సేవాభారతి ద్వారా నిర్వహించే వృత్తి శిక్షణా కార్యక్రమాలను కేవలం శిక్షణకే పరిమితం చేయకుండా, జీవనోపాధి కోసం ఉపయోగించుకుని, ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సేవాభారతి అందించే సంస్కారన్ని

# కేటీఆర్‌ను విమర్శించే స్థాయా మీది!

**కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డ జిల్లా మాజీ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు**




**తంగళ్ళపల్లి అక్టోబర్26(జనంసాక్షి):** కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలను తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో కేటీఆర్ చేసిన అభివృద్ధికి మించి, మీ ప్రభుత్వం పనులు చేసి విమర్శించాలని హితవు పలికారు. కేటీఆర్ ను విమర్శించే స్థాయి మీది కాదని, ఎవరో మెప్పు పొందాలని అనవసర ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సమన్వయం పాటించాలని రెచ్చగొట్టే మాటలు మాట్లాడితే సహించేది లేదన్నారు. అదిలాబాద్ రైతు బహిరంగ సభలో రైతులందరూ కేటీఆర్ కు బ్రహ్మరథం పట్టడాని కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక అవాక్కులు చేవాక్కులు పేలుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తూ రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కి తీసుకువచ్చారని విమర్శించారు. మళ్లీ ఎమ్మెల్యే కేటీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్, ప్రేమ్ కుమార్ , అమర్ రావు, కొమురయ్య, రాజేశ్వరరావు, నరహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై తప్పుడు కథనాలు

**కవ్వంపల్లిపై మైత్రీ చానెల్‌లోనూ తప్పుడు కథనాలు**

**జయపాల్‌రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు దళిత నేతల ఫిర్యాదు**



**కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి)** :మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా తప్పుడు ఆరోపణలు చేస్తున్న కొత్త జయపాల్ రెడ్డి తోపాటు అవాస్తవ కథనాలను ప్రసారం చేస్తున్న మైత్రీ ఛానెల్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల నాయకులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కోరారు. ఈ మేరకు శనివారం దళిత నాయకులు అలువాల కోటి, సముద్రాల లక్ష్మణ్, రెడ్డిగాని రాజు, కనుకం అశోక్, మచ్చ రాజేశం, చెలిగంటి సంపత్, జేరిపోతుల రాజు, జేడి శ్యామ్, పొన్నాల చిరంజీవి తదితరులు హైదరాబాద్ లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి ఫిర్యాదు చేశారు. ఇటీవల కొంత కాలంగా మానకొండూర్ (ఎస్సీ) నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై పథకం ప్రకారం కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రం నుంచి మైత్రీ ఛానెల్ ను నిర్వహిస్తున్న దాని యజమాని కొత్త జయపాల్ రెడ్డి మానకొండూర్ ఎమ్మెల్యే తో ఉన్న రాజకీయ పరమైన విభేదాలను దృష్టిలో పెట్టుకొని సొంత ఛానెల్ మైత్రీలో తప్పుడు కథనాలను ప్రసారం చేయిస్తున్నారని వారు ఆరోపించారు. మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా బయటి జిల్లాల్లో జరిగిన సంఘటనలు సైతం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి ఆపాదిస్తూ వారి ప్రతిష్టను దెబ్బతీసేలా ఉద్దేశపూర్వకంగా తప్పుడు కథనాలను ప్రసారం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఎవరైనా తప్పుడు పనులు చేస్తే చట్టప్రకారం శిక్షణ అనుభవించాల్సిందేనని, అది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలైనా, ఇతర పార్టీలకు చెందిన వారైనా ఒకటేనని, చట్టం తన పని తాను చేసుకు పోతుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండకూడదన్నారు. అయితే ఇటీవల మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన ఓ కార్యకర్త తప్పుడు పనికి పాల్పడి నట్టుగా ఆరోపణలు రాగా, దాన్ని ఎమ్మెల్యేకు ఆపాదిస్తూ తప్పుడు కథనాలను మైత్రీ చానెల్ లో ప్రసారం చేశారని, అలాగే వరంగల్ జిల్లాలో సీఐ రవికుమార్ అనైతిక చర్యలకు పాల్పడ్డారనే అభియోగంపై అక్కడి పోలీసు కేసు నమోదు చేసి విచారణ జరుపుతుండగా, సదరు సీఐ రవికుమార్ తో మానకొండూర్ ఎమ్మెల్యే కు ఎటువంటి పరిచయం, సంబంధాలు లేనప్పటికీ ఆయన చేసిన తప్పిదాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో ముడిపెట్టి మసిబూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేశారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విధమైన అవాస్తవాలను, విలువలకు కట్టుబడి ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను అవమానించే రీతిలో తప్పుడు ఆరోపణలు, తప్పుడు కథనాలతో వారి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నాలకు అడ్డుకట్ట వేయాలని వారు కోరారు. మానకొండూర్ ఎమ్మెల్యే సత్యనారాయణపై బట్ట కాల్చి మీద వేసే చందంగా వ్యవహరిస్తూ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్న కొత్త జయపాల్ రెడ్డి పైన, తప్పుడు కథనాలు ప్రసారం చేస్తున్న మైత్రీ ఛానెల్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కోరగా, చైర్మన్ బక్కి వెంకటయ్య సానుకూలంగా స్పందించారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకుంటామని చైర్మన్ హామీ ఇచ్చినట్టు దళిత నాయకులు తెలిపారు.

# అప్రమత్తతే అన్నింటికీ తరుణోపాయం

**మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలపై అవగాహన**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (జనంసాక్షి):** ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి మండల మహిళ సమాఖ్యా సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం అంశాల పై సమావేశంలో పాల్గొని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారని ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామాజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారని ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లితండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయని సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు. సైబర్ నేరాల వల్ల మోసపోయానని తెలిస్తే వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయడం లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో కూడా పిర్యాదు చేయవచ్చని వెంటనే పిర్యాదు చేయడం వల్ల పోయిన డబ్బును తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సామాజిక ఆరోగ్యం ఇరుగు పొరుగు వారు ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తే మనం కూడా అలలనే జీవిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి సురేందర్, సి పి ఓ రాజారాం, ఈ డి యస్సీ కార్పొరేషన్ దయానంద్, ఏ పి డి, ఎం పి డి ఓ నాగవర్ధన్, ఏపీఎం మోయిజ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కే రాధ, సంస్థ ప్రతినిదులు ప్రత్యూష,వివిధ గ్రామాల అధ్యక్షులు, సి సిలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం

### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

మూడు మ్యాచుల టెస్టు సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ కోల్పోయింది. పూణే వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో న్యూజిలాండ్ 113 పరుగుల తేడాతో భారత్ పై విజయం సాధించింది. ఈ విజయంలో మూడు మ్యాచుల సిరీస్‌లో కివీస్ ప్రస్తుతం 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. 359 పరుగుల భారీ విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 245 పరుగులకే కుప్పకూలింది. టీమ్‌ఇండియా బ్యాటర్లలో యశస్వి జైస్వాల్ (77) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించాడు. మిగిలిన వారిలో జడేజా (42) ఫర్వాలేదనిపించాడు. రోహిత్ శర్మ(8), విరాట్ కోహ్లీ (17), రిషబ్ పంత్ (0), సర్ఫరాజ్ ఖాన్ (9)లు విఫలం అయ్యారు. కివీస్ బౌలర్లలో మిచెల్ శాంట్నర్ ఆరు వికెట్లు తీశాడు. అజాజ్ పటేల్ రెండు వికెట్లు పడగొట్టాడు. గ్లెన్ ఫిలిప్స్ ఓ వికెట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ మొదట బ్యాటింగ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే కుప్పకూలింది. దీంతో కివీస్ కు 103 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆ తరువాత రెండో ఇన్నింగ్స్‌లో కివీస్ 255 పరుగులు చేసింది. దీంతో భారత్ ముందు 359 పరుగుల లక్ష్యం నిలవగా 245 పరుగులకే భారత్ ఆలౌటైంది. ఇక ఈ మ్యాచ్‌లో ఓటమిపై టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఓటమి తమని నిరాశపరిచిందని చెప్పాడు. తాను బ్యాటర్లు లేదా బౌలర్లను తప్పు పట్టే వ్యక్తిని కాదన్నాడు. సమిష్టి వైఫల్యం కారణంగానే ఓడిపోయినట్లు చెప్పుకొచ్చాడు. "ఈ ఓటమి నిరాశపరిచింది. ఇది మనం ఊహించినది కాదు. న్యూజిలాండ్‌కు క్రెడిట్ ఇవ్వాలి. వారు మా కంటే బాగా ఆడారు. మేము కొన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయ్యాం. గెలవాలంటే 20 వికెట్లు తీయాలి. అదే సమయంలో స్కోరు బోర్డుపై పరుగులు ఉంచడం కూడా ముఖ్యమే. కివీస్‌ను రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ 260 పరుగుల లోపే కట్టడి చేశాం. ముఖ్యంగా తొలి ఇన్నింగ్స్ కివీస్ 200/3 తో ఉన్నప్పుడు భారత బౌలర్లు అద్భుతంగా రాణించారు. 259 పరుగులకే ఆలౌట్ చేశారు. మా ఓటమికి పిచ్ కారణం కాదు. తొలి ఇన్నింగ్స్‌ల్లో మేము ఇంకా కాస్త మెరుగ్గా బ్యాటింగ్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది. బ్యాటర్లను లేదా బౌలర్లను తప్పుపట్టే వ్యక్తిని కాదు. ఇది సమిష్టి వైఫల్యం. ఈ ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుంటాం. వాంఖడే వేదికగా జరగనున్న మూడో టెస్టులో తప్పులను సరిదిద్దుకుని మెరుగైన ప్రదర్శన చేస్తామనే నమ్మకంతో ఉన్నాం." అని రోహిత్ శర్మ అన్నాడు. సిరీస్ క్లీన్‌స్వీప్ కాకుండా ముంబైలో గెలుస్తామని చెప్పాడు.

## ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకోవడం కష్టమేనా?

పూణె టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించి న్యూజిలాండ్ జట్టు చరిత్ర సృష్టించింది. టామ్ లాథమ్ సారథ్యంలోని న్యూజిలాండ్ 69 ఏళ్ల తర్వాత భారత్‌లో టెస్టు క్రికెట్ చరిత్రలో తొలిసారిగా టెస్టు సిరీస్ విజయాన్ని నమోదు చేసింది. ఈ విధంగా, న్యూజిలాండ్‌పై ఓటమితో, 2023-25 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకోవడం కష్టంగా మారింది. న్యూజిలాండ్‌పై భారత జట్టు ఓటమి తర్వాత విజయ శాతం 68.06 నుంచి 62.82కి తగ్గింది. డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరుకోవడానికి ఇప్పుడు టీమ్ ఇండియాకు కేవలం ఆరు మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. న్యూజిలాండ్‌తో స్వదేశంలో టీమిండియా మూడో టెస్టు ఆడాల్సి ఉంది. దీని తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో ఐదు టెస్టు మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్ ఆడాల్సి ఉంది. భారత్ ఇప్పుడు డబ్ల్యూటిసి ఫైనల్‌కు చేరుకోవాలంటే, మిగిలిన ఆరు మ్యాచ్‌లలో కనీసం నాలుగింటిలోనైనా గెలవాలి. ఇది జరగకపోతే టీమ్ ఇండియా ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడాల్సి వస్తుంది. దక్షిణాఫ్రికా కూడా పాకిస్థాన్, శ్రీలంకతో స్వదేశంలో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఈ రెండు సిరీస్‌ల ఫలితాలు కూడా టీమ్ ఇండియాపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి.

# టీమిండియా పరాజయం

## 113 పరుగుల భారీ తేడాతో న్యూజిలాండ్‌పై ఓటమి

- చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్!
- భారత్ గడ్డపై తొలిసారి టెస్ట్ సిరీస్ కైవసం



న్యూజిలాండ్ టెస్ట్ టీమ్ చరిత్ర సృష్టించింది. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే భారత్ గడ్డపై తొలిసారి టెస్ట్ సిరీస్ కైవసం చేసుకుంది. పుణె వేదికగా శనివారం ముగిసిన రెండో టెస్ట్‌లో న్యూజిలాండ్ 113 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. 359 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా 60.2 ఓవర్లలో 245 పరుగులకు ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(65 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 77) హాఫ్ సెంచరీతో రాణించగా.. రవీంద్ర జడేజా(84 బంతుల్లో 2 ఫోర్లతో 42) పర్వాలేదనిపించాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(6/104) ఆరు వికెట్లతో మరోసారి భారత్ పతనాన్ని శాసించాడు. ఆజామ్ పటేల్‌కు రెండు వికెట్లు దక్కగా.. గ్లేన్ ఫిలిప్స్‌కు ఓ వికెట్ దక్కింది. ఈ గెలుపుతో న్యూజిలాండ్ 2-0తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. మరోవైపు భారత్ 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై టెస్ట్ సిరీస్ కోల్పోయింది. 2012లో చివరి సారిగా ధోనీ సారథ్యంలోని టీమిండియా.. సొంతగడ్డపై ఇంగ్లండ్ చేతిలో టెస్ట్ సిరీస్ కోల్పోయింది. ఆ తర్వాత వరుసగా 18 టెస్ట్ సిరీస్‌లు గెలిచిన టీమిండియా.. తాజా సిరీస్‌లో మాత్రం ఖంగుతిన్నది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులు చేసింది. డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(7/59), రవిచంద్రన్ అశ్విన్(3/64) కివీస్ పతనాన్ని శాసించారు. అనంతరం భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో 156 పరుగులకు కుప్పకూలింది. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్(7/53) స్టన్నింగ్ బౌలింగ్‌తో టీమిండియా పతనాన్ని శాసించాడు. గ్లేన్ ఫిలిప్స్ 2 వికెట్లు తీయగా.. టీమ్ సౌథీ ఓ వికెట్ పడగొట్టాడు. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(38), యశస్వి జైస్వాల్(30), శుభ్‌మన్ గిల్(30) టాప్ స్కోరర్లుగా నిలిచారు. 103 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో 255 పరుగులు చేసింది. టీమిండియా బ్యాటర్ల వైఫల్యం ఓటమికి కారణమైంది. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పేలవ బ్యాటింగ్ జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది.



## మహమ్మద్ షమీ జట్టులోకి ఎంట్రీ

పూణే వేదికగా జరుగుతున్న రెండవ టెస్టులోనూ తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. న్యూజిలాండ్ జట్టు బౌలింగ్ ను ఎదుర్కోలేక ఆపసోపాలు పడుతోంది. న్యూజిలాండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ముగిసిన తర్వాత టీమిండియా దక్షిణాఫ్రికాలో టి20 సిరీస్ ఆడుతుంది. అనంతరం నవంబర్లో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ నిమిత్తం ఆస్ట్రేలియా బయలుదేరుతుంది. గత రెండు సీజన్లో ఆస్ట్రేలియాపై టీమిండియా విజయం సాధించింది. ఈ క్రమంలో ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ దక్కించుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. న్యూజిలాండ్ జట్టుపై ఆడుతున్న టీమిండియా.. బౌలింగ్ విభాగంలో ఆశించినత స్థాయిలో ప్రదర్శన చూపించడం లేదు.. పేస్ బౌలర్ బుమ్రా సత్తా చాటడం లేదు.. సిరాజ్ ఆశించినంత స్థాయిలో ఆడక పోవడంతో అతడిని పక్కన పెట్టారు. పేస్ బౌలింగ్ కు సహకరించే ఆస్ట్రేలియా మైదానాలపై భారత బౌలర్లు ఇలాంటి ప్రదర్శన చేస్తే మాత్రం దారుణమైన పరాభవం తప్పదు. ఈ క్రమంలో టీమిండియా బౌలింగ్ విభాగానికి కొత్త శక్తి ఇచ్చేలా.. సీనియర్ బౌలర్ మహమ్మద్ షమీ జట్టులోకి ఎంట్రీ ఇస్తున్నాడు. షమీ మోకాలికి ఇటీవల సర్జరీ చేయించుకున్నాడు. అందువల్లే అతడు టి20 వరల్డ్ కప్, అంతకుముందు జరిగిన ఐపిఎల్ కు దూరమయ్యాడు. వన్డే వరల్డ్ కప్ లో షమీ అద్భుతమైన ప్రదర్శన చూపించాడు. ముఖ్యంగా న్యూజిలాండ్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో అత్యుత్తమంగా బౌలింగ్ వేశాడు. మోకాలి సర్జరీ చేయించుకున్న తర్వాత కోలుకున్న షమీ.. బెంగాల్ జట్టు తరుపున రంజీ క్రికెట్ ఆడనున్నాడు. ఇదే విషయాన్ని బెంగాల్ జట్టు కోచ్ లక్ష్మీ రతన్ శుక్లా పేర్కొన్నాడు. షమీ బెంగాల్ జట్టు తరఫున ఆడతాడు. అయితే కేరళతో జరిగే మ్యాచ్ కు అతడు అందుబాటులో ఉండే అవకాశం లేదు. త్వరలోనే అతడు జట్టుతో కలుస్తాడు. కర్ణాటక, మధ్యప్రదేశ్ జట్లతో జరిగే కీలక మ్యాచ్ లలో అతడు ఆడుతాడు. షమీ అద్భుతమైన బౌలర్. జట్టుకు అతడి సేవలు అత్యంత అవసరం. ఆస్ట్రేలియా సిరీస్ ప్రారంభానికి ముందు అతడు రెండు మ్యాచ్ లు ఆడతానని నాతో చెప్పాడు. అతడు కనుక తన ఫామ్ దొరకబుచ్చుకుంటే ఆస్ట్రేలియాకు నిద్రలేని రాత్రులే" అని లక్ష్మీకాంత్ వ్యాఖ్యానించాడు. మోకాలి సర్జరీ తర్వాత కోలుకున్న షమీ నెట్ ప్రాక్టీస్ చేస్తున్నాడు.. తద్వారా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడేందుకు ఉత్సాహంగా ఉన్నానని పేర్కొన్నాడు. కాగా, బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో గత రెండు సీజన్లలో భారత్ విజేతగా నిలిచింది. ఈసారి కూడా విజయం సాధించి.. హ్యాట్రిక్ దక్కించుకోవాలని భావిస్తోంది. సిరాజ్ అంతంతమాత్రంగా ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో.. అతడి స్థానంలో షమీ కి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోందని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

## సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ ఆడే భారత తుది జట్టు ప్రకటన!


నాలుగు టీ20ల సిరీస్ కోసం టీమిండియా సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. నవంబర్ 8 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ పర్యటనకు వెళ్లనే భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని 16 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను శుక్రవారం వెల్లడించింది. భారత్-ఏ తరఫున ఎమర్జింగ్ ఆసియా కప్ 2024 టోర్నీలో సత్తా చాటిన రమణ్‌దీప్ సింగ్ సౌతాఫ్రికా పర్యటనకు ఎంపికయ్యాడు. అతనితో పాటు కర్ణాటక బౌలర్ విజయ్‌కుమార్ వైశాఖ్ కూడా తొలిసారి టీమిండియా పిలుపును అందుకున్నాడు. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, రింకూ సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తీ, రవి బిష్ణోయ్, అక్షర్ పటేల్ తమ స్థానాలను నిలబెట్టుకున్నాడు. ఆవేశ్ ఖాన్, యశ్ దయాల్ రీఎంట్రీ ఇచ్చారు. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ ఆడిన రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్‌లతో పాటు పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే గాయాలతో ఈ పర్యటనకు దూరమయ్యారు. ఇటీవలే అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టిన మయాంక్ యాదవ్ మూడు మ్యాచ్‌ల వ్యవధిలోనే గాయపడ్డాడు. ఈ జట్టులోని కుర్రాళ్లు సౌతాఫ్రికా పర్యటనలో ఏ మేరకు రాణిస్తారో చూడాలి. సూర్యకుమార్ యాదవ్ మినహా పెద్దగా ఎవరికీ సౌతాఫ్రికా గడ్డపై ఆడిన అనుభవం లేదు. దాంతో తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో ఓపెనర్‌గా సత్తా చాటిన సంజూ శాంసన్‌తో పాటు అభిషేక్ శర్మలు.. సఫారీ గడ్డపై టీమిండియా ఇన్నింగ్స్‌ను ప్రారంభించనున్నారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫస్ట్ డౌన్‌లో ఆడనుండగా.. తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో బ్యాటింగ్ చేయనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, స్పెషలిస్ట్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తీ బరిలోకి దిగనున్నారు. ప్రధాన పేసర్లుగా.. అర్ష్‌దీప్ సింగ్, ఆవేశ్ ఖాన్ బరిలోకి దిగనుండగా.. మూడో పేసర్‌గా యశ్ దయాల్, విజయ్‌కుమార్ వైశాఖ్‌ల మధ్య పోటీ నెలకొంది.

### బైక్ రేసింగ్ కు పాల్పడుతున్న 40 మంది

## యువకులపై కేసు నమోదు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** విచ్చలవిడి తనానికి అలవాటు పడుతూ బాధ్యతలను విస్మరించి బైక్ రేసింగ్ కి పాల్పడడమే కాకుండా స్థానికంగా పబ్లిక్ న్యూసెన్స్కు పాల్పడుతున్న 40 మంది యువకులు, వ్యక్తులపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. రాయదుర్గం సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో 40 మంది యువకులు గచ్చిబౌలి పరిధి టీ-హబ్ నాలెడ్జి సిటీ సమీపంలో మూకుమ్మడిగా బైక్ రేసింగ్ లో పాల్గొని వేగంగా బైకులను నడపడమే కాకుండా తీవ్రమైన రణగొణ ధ్వనులను సృష్టిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా టిహబ్ ప్రాంతాన్ని కాలుష్యమయంగా మారుస్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయదుర్గం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని బైక్ రేసింగ్ పాల్పడుతూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్న 40 మందిపై ఐదు సెక్షన్ల కింద కేసులను నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకున్న బైకులను ఆర్టిఏ కార్యాలయానికి పంపించి చట్ట ప్రకారం చేపట్టాల్సిన చర్యలను తీసుకోవాల్సిందిగా ఆదేశించడం అయినదని వివరించిన రాయదుర్గం పోలీసు అధికారులు బైక్ రేసింగ్ పాల్పడుతున్న పిల్లల తల్లిదండ్రులతోపాటు గచ్చిబౌలి పరిధిలోని ప్రజలందరికీ సూచనలో భాగంగా పబ్లిక్ న్యూసెన్స్, ఓవరాక్షన్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని, అనవసరమైన కేసులలో ఇరుక్కుని జీవితాలను పాడు చేసుకోవద్దని హెచ్చరించారు.



## చదువు ఒకచోట.. పరీక్షలు మరోచోట

### లేని సీబీఎస్ఈ పర్మిషన్ ఉన్నట్లు మోసం

- పదో తరగతి పరీక్షల కోసం అగచాట్లు
- 'సర్వత్రా' ఆధిపత్యం కోసం ఆరాటం
- తవ్విన కొద్దీ బయటకొస్తున్న విషనాగు లీలలు

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి, ( జనం సాక్షి) :

**మన విషనాగు లీలలు రోజుకు ఒకటి బయటకు వస్తున్నాయి. ఆయనది ఆస్కార్ అవార్డు పొంది నటనే కాదు.. మోసంలోను తనను మించిన వారు ఈ జిల్లాలోనే లేరు. ఆ మోసాన్ని సైతం ఎంతో చాకచక్యంగా చేయడంలో నేర్పరి. విష నాగు కాటుకు బలవుతున్న చిన్నారుల భవితవ్యంపై జనం సాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..**

ఖమ్మం జిల్లాలో సీబీఎస్ఈ పర్మిషన్తో నడిచే స్కూళ్ల సంఖ్యను వేళ్ళ మీదనే లెక్కించవచ్చు. సీబీఎస్ఈ పర్మిషన్ రావాలంటే అంత తేలిక కాదు. ఆ బోర్డు వారు విధించే నియమ నిబంధనలు పాటించాలంటే ఖమ్మం నగరం లోపల సాధ్యమయ్యే పని కాదు. నగరం విస్తరించక ముందు నుండి విశాల ప్రాంగణం ఉన్న పాఠశాలలు మాత్రమే సీబీఎస్ఈ పాఠశాలలుగా ఉన్నాయి. అయితే మన విషనాగు మాత్రం లేని సీబీఎస్ఈ పర్మిషన్ ఉన్నట్టు చూపిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాడు. అంతేకాకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నాడు.

**విద్యార్థుల భవిష్యత్తుపై నీలినీడలు**

మన విషనాగు ఖమ్మం నగరంలో ఇరుకు ప్రదేశంలో ఒక బహుళ అంతస్తు భవనంలో పాఠశాలను నడుపుతున్నాడు. దీనికి స్టేట్ బోర్డు నుండి అనుమతులు ఉన్నప్పటికీ సీబీఎస్ఈ అనుమతులు లేవు. సమీప భవిష్యత్తులో సీబీఎస్ఈ బోర్డు అనుమతులు వచ్చే అవకాశం అస్సలు లేదు. అయితే ఈ బ్రాంచ్ లో చదివే విద్యార్థుల ను పలకరిస్తే మాత్రం తాము సీబీఎస్ఈ చదువుతున్నామని భ్రమ పడుతున్నారు. తీరా పదోతరగతి పరీక్షలు వచ్చేనాటికి అప్పటివరకు తాము ఫీజులు కట్టిన స్కూల్ కాకుండా మరో స్కూల్ పేరుతో పరీక్షలు రాయాల్సిన దుస్థితి చూసి ఆశ్చర్యపోవడం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వంతవుతుంది. గడిచిన ఏడాదే కాకుండా ఈ ఏడాది సైతం ఆ బ్రాంచ్ లో చదువుతున్న సీబీఎస్ఈ విద్యార్థుల పరిస్థితి ఏమిటో అర్థం కాని దుస్థితి నెలకొంది. గతంలో మాదిరిగా ఆ విద్యార్థులను ప్రమోట్ చేసేందుకు జిల్లాలోని మిగిలిన విద్యాసంస్థలు ముందుకు రావట్లేదని సమాచారం. ఈ పరిస్థితుల్లో పక్క జిల్లాల నుండి విద్యార్థులను ప్రమోట్ చేసి పరీక్షలు రాయిస్తే వారు ఖమ్మం జిల్లాకు నాన్ లోకల్ అవుతారు. అప్పుడు వారి పరిస్థితి ఏమిటో ఆ యాజమాన్యానికే తెలియాలి. ఇంత జరుగుతు న్నా జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అయితే ఈ విష నాగు నడిపే స్కూల్ లోని ఒక విషయం పై ఇటీవల ఖమ్మం సబ్ డివిజన్ పరిధిలో ఒక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందినట్లు సమాచారం. ఇది నిర్ధారణ కావాల్సింది ఉంది.

## నిఘా నేత్రాల ఏర్పాటుకు లక్ష రూపాయలు వితరణ

### రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి అక్టోబర్26(జనంసాక్షి):**
తలకొండపల్లి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు లేక శాంతి భద్రతల విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఉద్దేశంతో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నిఘా నేత్రాల ఏర్పాటుకై తన అనుచరుల ద్వారా తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్,కు లక్ష రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కండె జగదీశ్వర్, తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,పెరుమళ్ళ ఆంజనేయులు,సింగిల్ విండో డైరెక్టర్లు పోతుగంటి యాదయ్య,కటికల శేఖర్,మాజీ ఎంపీటీసీ జంగయ్య,చలిచీమల మల్లేష్,పోతుగంటి మల్లేష్,పేరుమల శీను,పొన్నగంటి రవికుమార్, విటల్,



పోతుగంటి వెంకటయ్య, దశరథ, నూకం కోటీశ్వర్,కటికల పాండు, కటికల మధు, రొయ్యల యాదయ్య, ఇట మోని సత్తయ్య, వెంకటేష్, బొజ్జం మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**బొంరాస్ పేట,అక్టోబర్ 26( జనంసాక్షి):**
మండల పరిధిలోని రేగడి మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈనెల 22న మృతి చెందారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సిరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.అధైర్య పడొద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి బందోబస్తు నిర్వహించారు.సీఎం వెంట పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్



రెడ్డి,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,కొడంగల్,బొంరాస్ పేట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,నర్సింలు గౌడ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి,కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్ రెడ్డి,పిఎసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, నాయకులు శ్రీరాం రెడ్డి,నాయకులు వెంకట్ రాములు గౌడ్, దేశ్యానాయక్, మల్లేష్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
27 అక్టోబర్ 2024

## జర్నలిస్టుల అక్రిడేషన్లపై కమిటీ చర్చ

**15 లోగా వినతులు సమర్పించాలని సూచన**



**హైదరాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రెడిటేషన మంజూరికి అవసరమైన విధి విధానాలు, మార్గ దర్శకాలు రూపొందించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ, ప్రథమ సమావేశం శనివారం, బూర్గుల రామకృష్ణారావు భవనంలో జరిగింది. మీడియా అకాడమీ చైర్మన్ కె .శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఆంధ్రజ్యోతి ఎడిటర్, కె.శ్రీనివాస్ , సియాసత్ న్యూస్ ఎడిటర్, ఎమ్మెల్సీ, అమిర్ అలీ ఖాన్, హిందూ పొలిటికల్ ఎడిటర్, ఆర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ ఫోటో జర్నలిస్ట్, కె .నరహరి, సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ డి.యస్. జగన్ పాల్గొన్నారు. సమావేశంలో రాష్ట్ర హైకోర్టు తీర్పులు, నూతన మార్గదర్శకాలు, వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న అక్రిడిటేషన్ కమిటీ నిబంధనలను, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతోపాటు ఇతర మీడియాకు అక్రిడిటేషన్ల అంశాలపై ప్రాథమికంగా చర్చించింది. రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలపై జర్నలిస్టు యూనియన్లు/అసోసియేషన్లు, ప్రెస్ క్లబ్బులు, వ్యక్తుల నుండి ప్రత్యేక కమిటీకి రాతపూర్వకమైన సలహాలు, సూచనలను ఆహ్వానించింది. నవంబర్ 15లోగా వాటిని సమాచార పౌర సంబంధాల శాఖ, జాయింట్ డైరెక్టర్‌కు అందజేయాల్సిందిగా కోరింది.

## చేయూత పెన్షన్ దారులను ఏకీకృతం చేస్తా

- మందకృష్ణ మాదిగ హెచ్చరిక



**హైదరాబాద్, అక్టోబర్26 (జనంసాక్షి) :** చేయూత పింఛన్‌దారులందరినీ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఏకీకృతం చేసేందుకు ప్రయత్నం చేస్తోందని ఆ సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు. చేయూత పింఛన్ తీసుకునే వారిని రేవంత్ ప్రభుత్వం నట్టేట ముంచిందని విమర్శించారు. వీరితో కలిసి బలమైన ఉద్యమం చేపడతామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నమ్మిన పింఛన్‌దారులు కాంగ్రెస్‌ను గెలిపించారని చెప్పారు. 10 నెలలు అయినా.. ఎందుకు పెంచి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 'ఏపీలో ఏప్రిల్ నెలలో మేం చంద్రబాబుకు వినతి పత్రం ఇచ్చాం. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని కోరాం. ఆయన జూన్‌లో అధికారంలోకి రాగానే ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలవి ఇచ్చారు. ఏపీలో కండరాల క్షీణత ఉన్నవాళ్లకు రూ.15 వేల పింఛన్లు ఇస్తున్నారు. రేవంత్ కంటే చంద్రబాబు చాలా నయం. తెలంగాణలో వచ్చే నెల మొదటి వారంలో గడిచిన 10 నెలల బకాయిలతో పాటు నవంబర్ పింఛన్ ఇవ్వాలి. లేదంటే ఉద్యమం తప్పదు. నవంబర్ 1 నుంచి 16 వరకు ప్రతిరోజు రెండు జిల్లాల్లో చేయూత పింఛన్ లబ్దిదారులకు చైతన్య సభలు నిర్వహిస్తాం. అప్పటికీ ఇవ్వకుంటే నవంబర్ 26న చలో హైదరాబాద్‌కు పిలుపునిస్తాం 26న వికలాంగుల మహా గర్జన పేరిట వేలాది మందితో ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేపడతాం. కాంగ్రెసేతర అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తాం. రేవంత్ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకుంటాం' అని మందకృష్ణ అన్నారు.

## ఇంటి వద్దకే టీజీఎస్ఆర్టీసీ కార్గో సేవలు

- హైదరాబాద్ లో పైలట్ ప్రాజెక్ట్‌గా పార్శిళ్ల హోం డెలివరీ
- రేపటి నుంచి ప్రారంభం
- త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా హోం డెలివరీ సేవలు: మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** తమ ప్రత్యామ్నాయ ఆదాయాన్ని పెంచుకునేందుకు గాను లాజిస్టిక్స్(కార్గో) సేవలను టీజీఎస్ఆర్టీసీ మరింతగా విస్తరిస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందులో భాగంగానే రాజధాని హైదరాబాద్ లో వేగవంతమైన సేవలను అందించేందుకు హోం డెలివరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం (ఈ నెల 27) నుంచి హైదరాబాద్ లోని 31 ప్రాంతాల నుంచి హోం డెలివరీ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ సెంటర్స్ నుంచి హైదరాబాద్ లో ఎక్కడికైనా హోం డెలివరీ చేయవచ్చని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇంటి నుంచి ఇంటి వరకు సేవలు అందించేలా లాజిస్టిక్స్ విభాగాన్ని టీజీఎస్ఆర్టీసీ అభివృద్ధి చేస్తోందని తెలిపారు. ప్రజలందరూ హోం డెలివరీ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని వినియోగదారులను మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

**పార్శిళ్ల హోం డెలివరీ చార్జీలివే!**

- 0 నుంచి 1 కేజీ పార్శిల్‌కు రూ.50
- 1.01నుంచి 5 కేజీలకు రూ.60
- 5.01 నుంచి 10 కేజీలకు రూ.65
- 10.1 నుంచి 20 కేజీలకు రూ.70
- 20.1 నుంచి 30 కేజీలకు రూ.75
- 30.1 కేజీలు దాటితే.. పైన పేర్కొన్న స్లాబ్‌ల ఆధారంగా ధరలు ఉంటాయి.

## మోడల్ స్కూళ్లలో బదిలీలు చేపట్టాం

- మంత్రి పొన్నం ప్రభాకర్
- కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద విద్యార్థులకు షూస్ అందచేత



**కరీంనగర్, అక్టోబర్26 (జనంసాక్షి) :** తెలంగాణలోని మోడల్ పాఠశాలల్లో 11 ఏళ్ల తర్వాత 19 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 35 వేల మందికి బదిలీలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో కలెక్టర్ పమేల సత్పతితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. అనంతరం గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థుల రోల్ ప్లేను అధికారులతో కలిసి మంత్రి పొన్నం వీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో 23,000 మంది విద్యార్థులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద షూస్ పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 25వేల పాఠశాలల్లో రూ.11 వేల కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. శానిటైజేషన్ సిబ్బంది కోసం నిధులు, ఉచిత విద్యుత్, తాగునీటితోపాటు అన్ని గురుకులాలకు అ÷-దదెలు చెల్లించామన్నారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 14 భాషల్లో మాట్లాడేవారని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా ఇంగ్లీష్, హిందీ ఇతర భాషలు నేర్చుకొని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత శిఖరాలకు అదిరోహించాలంటే విద్యార్థులు కష్టపడాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు పొన్నం. కలెక్టర్ చొరవతో సీఎస్ ఆర్ ఫండ్‌తో షూస్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 1098 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తామన్నారు.

## దండుపాళ్యం బ్యాచ్‌లా బిఆర్ఎస్ సోషల్ మీడియా

- కేటీఆర్, హరీష్ రావులకు మతి భ్రమించింది
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబర్26 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టనని హెచ్చరించారు. తాను కలెక్టర్‌ను తిట్టినట్టు వీడియో క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ట్రోల్ చేసేవాళ్లు దొరికితే బట్టలూడదీసి కొడతానని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులపై జగ్గారెడ్డి విరుచుకు పడ్డారు. వారిద్దరికీ మతిభ్రమించిందని దుయ్యబట్టారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అధికారం లేక కెటిఆర్, హరీశ్ రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. ఇక, మహిళా కలెక్టర్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదని, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ బహిరంగంగానే చెప్పారు. కలెక్టర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై జగ్గారెడ్డి మరోసారి స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత కలెక్టర్‌ను ఉద్దేశించి కాదని.. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లపై వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. వాళ్ళని తిట్టాను.. తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో... ఇప్పుడు కాదు' అంటూ వివరణ ఇచ్చారు. అలాగే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందంటూ విరుచుకుపడ్డారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారన్నారు. అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదని... దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలన్నారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టిలిప్పి కొడతా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై పోరాడితే తప్పులేదని.. కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందన్నారు. సీఎం వ్యాఖ్యలు అననివి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈరోజు వార్నింగ్ ఇస్తున్నా తేడా వస్తే తాట తీస్తా. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లచ్చా. చిట్టి నాయుడు కాదు... రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు కోపం వస్తే ఇలాగే ఉంటుందని అన్నారు.

## ఐఎఎస్ అమేయకుమార్ లీలలు

- ఇడి ముందుకు శంకర్‌హిల్స్ బాధితులు



**హైదరాబాద్, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** సీనియర్ ఐఏస్ అధికారి అమోయ్ కుమార్‌పై ఫిర్యాదు చేసేందుకు బాధితులు ఈడీ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. వట్టి నాగులపల్లిలోని శంకర్ హిల్స్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ఈడీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకొని అక్రమాలకు పాల్పడ్డారని, 200 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ప్లాట్లను ఎకరాల్లోకి మార్చి అడ్డగోలు రిజిస్ట్రేషన్లు చేశారని, రాత్రికి రాత్రే పత్రాలు సృష్టించారని వాపోయారు. 40 ఏళ్లుగా పొజిషన్‌లో ఉన్నా.. పోలీసు బలగాలతో వెళ్లగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు.సర్వే నెంబరు 111 నుంచి 179 వరకు 460 ఎకరాల భూమి ఉంది. శంకర్‌హిల్స్‌లో సుమారు 3,300 మంది ఎ÷-లాట్ ఓనర్స్ ఉన్నారు. నిందితులు దాదాపు రూ.30వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారు. మాకు జరిగిన అన్యాయంపై ఈడీకి ఫిర్యాదు చేశాం. ఐఏఎస్ అమోయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పెద్దల పాత్రపై దర్యాప్తు జరపాలి' అని బాధితులు ఈడీ అధికారులను కోరారు.

## ఒకే పోలీస్ విధానం కోసం తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు

**హైదరాబాద్, అక్టోబర్26 (జనంసాక్షి) :** ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరులో 4వ బెటాలియన్ కానిస్టేబుళు ఆందోళన చేపట్టారు. మామునూరు బెటాలియన్ కమాండెంట్ ఆఫీస్ వద్ద బైఠాయించి నిరసనకు దిగారు. ఆందోళనల నేపథ్యంలో నల్గొండ గ్రామీణ ఎస్ఐ సైదాబాబుకు నిరసన సెగ తగిలింది. ఎస్ఐ గోబ్యాక్ అంటూ 12వ బెటాలియన్ కానిస్టేబుళ్లు నినాదాలు చేశారు. పోలీసుల కుటుంబసభ్యులపై సైదాబాబు దురుసుగా ప్రవర్తించారని నిరసనకు దిగారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు నిరసనకు దిగారు. సాగర్ రోడ్డుపై ధర్నా చేపట్టారు.

## కొడంగల్ నుంచే రేవంత్ పతనం

- కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక
- తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్



**హైదరాబాద్, అక్టోబర్26 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమిషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్లు ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

## శ్రీవారి ఆదాయం రూ. 3.78 కోట్లు

**తిరుపతి, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. కలియుగ ప్రత్యక్షదైవం, ఆపదమొక్కులవాడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 5 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 56,501 మంది భక్తులు దర్శించుకోగా 21,203 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.78 కోట్లు వచ్చిందన్నారు.

## పోలీస్ బెటాలియన్‌కు వెళుతుండగా కంచర్ల అరెస్ట్



**నల్లగొండ, అక్టోబర్26 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ నేత, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. నల్లగొండ పరిధిలోని అన్నెపర్తి 12వ బెటాలియన్‌కు వెళ్తుండగా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా బెటాలియన్ కానిస్టేబుల్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారం బాధితులకు మద్దతు తెలిపేందుకు వెళ్లడానికి కంచర్ల భూపాల్ రెడ్డి బయలుదేరారు. అప్రమత్తమైన పోలీసులు.. బెటాలియన్ వద్దకు వెళ్లకుండా కంచర్ల భూపాల్ రెడ్డిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో కంచర్ల వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కంచర్ల భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు మునుగోడు పీఎస్?కు తరలించారు. కాగా, ఏక్ స్టేట్.. ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు ఆందోళనలకు దిగిన విషయం తెలిసిందే.

## ఊరికెళ్లి వచ్చేలోపు ఇల్లు గుల్ల

**హైదరాబాద్, అక్టోబర్26 (జనంసాక్షి) :** పుట్టినరోజు వేడుకలకు రాజమండ్రికి వెళ్లి వచ్చేలోపు ఇంట్లో చోరీ జరిగింది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న శివరాం ప్రసాద్ ఇంట్లో చోరీ జరిగింది. గుర్తుతెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి సుమారు రూ.15 లక్షలు విలువ చేసే నగలను దొంగలించారు. ఇంట్లో వస్తువులు అన్నీ చిందరవందరగా పడేసి.. ఇల్లు గుల్ల గుల్ల చేశారు. బీరువా లాక్ పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు అపహరించారు. పుట్టినరోజు వేడుకలు కోసం రాజమండ్రికి వెళ్లి తిరిగి వచ్చేలోపు దొంగతనం జరిగిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన వస్తువులు అపహరించినట్లు తెలిపారు. వెంటనే ఆల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనస్థలికీ చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

## కాంగ్రెస్‌లోనే బాంబులు వేసుకుంటున్నారు

- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్

**జనగామ, అక్టోబర్26 (జనంసాక్షి) :** రెండు మూడు రోజుల్లో తెలంగాణలో బాంబులు పేలుతాయన్న మంత్రి పొంగులేటి వ్యాఖ్యలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించారు. బాంబులు పేలేది తమ పార్టీలో కాదని.. కాంగ్రెస్ నేతలే పరస్పరం బాంబులు వేసుకుంటున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఆయనకు మద్దతుగా జగ్గారెడ్డి, ఇతర నాయకులు వేసే బాంబులు చాలవా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతలు ఒకరిపై మరొకరు చేసుకునే వ్యాఖ్యలు చూస్తుంటే.. ఆరు నెలల్లోనే ప్రభుత్వం పడిపోయేలా ఉందన్నారు. కేసీఆర్ హయాంలోనే పాలకుర్తితోపాటు అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందాయని చెప్పారు. జనగామ జిల్లా పాలకుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో వారం క్రితం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న లకావత్ శ్రీను నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీను మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన మహాధర్నాలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలతో కలిసి పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370